# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక




పాఠకులకు

"వృష" ఉగాది మరియు

"శ్రీ రామ నవమి"

శుభాకాంక్షలు



"Vrisha" Ugadi and
Sri Rama Navami
Greetings
to all our readers


Visit TFAS Home Page http://www.tfas.net ❁ April 2001 – May 2001


[redacted]

Non Profit Org.

[redacted]

Address Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/977

తెలుగు జ్యోతి పాఠకులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు. మార్చి 10 వ తేదీన వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో జరిగిన సంగీత మూర్త్రిత్రయ దినోత్సవము అత్యంత వైభవముగా - ఆశించినదానికన్నా ఘనంగా జరిగింది. ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి నిర్వహణ బాధ్యత స్వీకరించిన శ్రీ మతి కౌతా సీమంతిని గారికి తె.క.స. ధన్యవాదములు. ఆ రోజుటి పంపిణీపుస్తకం తయారీలో ఎంతో శ్రమపడిన శ్రీ మతి రత్న-మహేశ్వరప్రసాద్ దంపతులకు, దగ్గర వుండి శబ్దయంత్రాల బాధ్యత వహించిన శ్రీ తాడేపల్లి దాసు, శ్రీ చలికొండ రామకృష్ణ గారలకు, అడిగిన వెంటనే కాదనకుండా వంటలు తయారుచేసిన అన్నపూర్ణలకు, భోజనసదుపాయములలో సహకరించిన స్వచ్ఛందసేవకులకు తెకస హృదయపూర్వక కృతజ్ఞతలనందజేస్తున్నది. దాదాపు 550 మంది వరకు హాజరయిన ఈ కార్యక్రమం క్రొత్త పంథాలో సరిక్రొత్త పోకడలు చూపి ప్రశంసలందుకున్నది.

కారణాంతరములవలన తెకస ఉగాది కార్యక్రమం ఏప్రిల్ 24 వ తేదీకి వాయిదా వేయబడినది. మీకందరికీ అతి చక్కని కార్యక్రమం అందజేయాలని ఎంతో శ్రమించి మేము స్వయంగా తయారుచేసిన ఈ ఉగాది కార్యక్రమానికి మీరందరూ హాజరుకావలసినదిగా మా ప్రత్యేక విన్నపం. మీ సహకార ప్రోత్సాహములు మాకెంతో అవసరం.

ప్రవాసాంధ్రులలో క్రొత్తగా వచ్చిన యువతరం ఎక్కడచూచినా కోకొల్లలుగా కనపడుతున్నారు. కానీ అందరూ రేయింబవళ్ళు శ్రమించి ఉద్యోగనిర్వహణలోనూ, సంసార బాధ్యతలలోనూ మునిగివున్నారు. ఎవరికీ సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనేందుకు వ్యవధిలేదు. ఈ మూడేళ్ళ అనుభవంలో అధ్యక్షురాలిగా నేను గ్రహించిన సత్యమేమిటంటే, ప్రవాసాంధ్రులు అభివృద్ధికై పాతికేళ్ళుగా కష్టపడి అలసిపోయిన ముందుతరం తెలుగువారే ఇప్పటికీ ఈ సంస్థలకు మూలాధారమై నిలవవలసివున్నది. ఉద్యోగం విరమించుకున్న అరవై యేండ్ల యువకులు, పిల్లలు పెద్దవారవగా, తెలుగు సంస్కృతి కార్యకలాపాలమీద మోజుతీరని యాభైయేండ్ల యువతులు ఈ సంస్థలకు, సాంస్కృతిక కార్యక్రమాలకూ ఆలంబవగా నిలిచివున్నారు. ఒక రకంగా యిది మంచిదే. బాధ్యతలు తీరిపోయిన మొదటితరం వారికి కాలక్షేపం కావాలి కదా! యువతరానికి పదవులు, సంస్థలు అందుబాటులో లేకపోవడం కాదు. కార్యనిర్వహణలో సామర్థ్యం వున్నప్పటికీ, తీరిక సమయంలేక యువతరం సంస్థలకు అందుబాటులో లేరు. ఇది నిజం.

నూతన సహస్రాబ్దిలోప్రారంభమై న్యూయార్కు, న్యూజెర్సీలలో విరామం లేకుండా దేశీయ సంగీతమును ప్రసారం చేసి, స్వల్పవ్యవధిలో బహుజనాదరణ పొందిన ఈబిసి రేడియో వారు ఉగాది కానుకగా తెలుగు కార్యక్రమమునుకూడా ప్రసారం చేయవలెనని ఆలోచిస్తున్నట్లుగా వార్తలందినవి. ఈ విషయంలో తెకస పూర్తి సహకారమును ప్రకటించింది.

ఆనవాయితీ ప్రకారం డిసెంబరు నెలలో తానా కార్యవర్గమునకు ఎన్నికలు జరుగలేదు. 2000 వ సంవత్సరంలో తె.క.స. తానా సంఘమునకు పూర్తి సభ్యత్వమును స్వీకరించిన విషయం సభ్యులందరికీ తెలిసినదే. మీకందరికీ ఎన్నికల పత్రాలు ఏప్రిల్-మే నెలలలో అందగలవు. అభ్యర్థులలో విజ్ఞులు, అనుభవజ్ఞులు, సమర్థులెందరో వున్నారు. తెకస సభ్యులందరూ బాలెట్లును శ్రద్ధగా చదివి, ఎంపిక చేసి, కాలదోషం పట్టకుండా తిరుగుటపాలు పంపవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

గుజరాత్ రిలీఫ్ ఫండ్‌కు తెకస రెండువేల డాలర్లు సేకరించగా, మ్యాచింగ్ గిఫ్ట్‌తో బాటు పంపిన మొత్తం నాలుగువేల డాలర్లు.

డిసెంబరునెలలో మన సభ్యురాలు శ్రీ మతి లక్ష్మి మసంద్, తెకసకు 5000 డాలర్లు విరాళమిచ్చారు. దానికి మరో 5000 డాలర్లు ప్రుడెన్షియల్‌వారు జతచేయడమైనది. ఈ దేశంలో పెరిగిన మన యువతరానికి మార్గదర్శకురాలైన లక్ష్మి మన సభ్యులు డా. కేవిరావు-డా. జ్యోతిరావు గార్ల పుత్రిక. తల్లిదండ్రుల సౌహార్ద్రతకు ప్రతీకగా నిలిచిన లక్ష్మి ప్రదీప్ మసంద్ దంపతులకు తెకస హృదయపూర్వకంగా కృతజ్ఞతలందజేయుచున్నది. మళ్లీ కలుస్తాను. .... జనని

తెలుగు కళా సమితి వనవిహార కార్యక్రమం ఆదివారం, ఆగష్టు 12, 2001 న మెర్సర్ కౌంటీ పార్క్‌లో ఉదయం 11 నుండి సాయంత్రం 7 వరకు. తప్పక రండి. అక్కడ పెద్దలకు పిన్నలకు ఆటలపోటీలను నిర్వహించడానికి స్వచ్ఛందసేవకులు కావాలి. ఈ క్రింది ఈమైల్‌కు మీ పేర్లను పంపించండి.

**Please mark your calendar: TFAS Summer Picnic is on Sunday, August 12, 2001 between 11 AM and 7 PM at Mercer County Park. We need volunteers to conduct games for adults and children. Please respond to activities@tfas.net. Thanks in advance for your help.**

## Sankranthi 2001 Accounts

**Date:** January 14, 2001, 2-6 PM
**Venue:** Middlesex County Vocational Technical School
**Snacks:** Served free during intermission
**Attendance:** 250
**Participants:** 52 Children (Dedicated Children's Program)
**Attraction:** Rangoli Competitions
**Trophies:** Sponsored by "DotCom Art Creations"

| | |
|---|---|
| **Income:** | |
| Door Collections: | $1,600.00 |
| Food Donation: | $ 500.00 |
| ***Total*** | ***$2,100.00*** |
| **Expenses:** | |
| School: | $ 600.00 |
| Audio: | $ 300.00 |
| Snacks: | $ 470.00 |
| Flyers: | $ 335.00 |
| Miscellaneous: | $ 300.00 |
| ***Total;*** | ***$2,005.00*** |
| **Net Profit for TFAS:** | **$ 95.00** |

TFAS appreciates and extends heartful THANKS to Dotcom Art Creastions (Trophies) and Pratibha & Ravid Reddy of New Vernon for donating the snacks.

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 16 సంచిక : 10

ఏప్రిల్ 2001 - మే 2001



**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
9/14,StratfordApts.
Oldbridge,NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrahta, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

కాలగతిలో మరో సంవత్సరం ముగిసింది. తన అవిక్రమ పరాక్రమాన్ని చూపించిన విక్రమ, వృషకు అధికారాన్ని అప్పగించి, 60 సంవత్సరాల పాటు విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళిపోయింది.భారతావనిలో భూకంపం బారిన బడి గతించిన వేలాది జీవితాలు, చితికిన లక్షలాది బతుకులు, ఈ సంవత్సరపు మరచి పోలేని బాధాకర సంఘటన.

విజృంభించిన చలిభూతం, హిమపాతం జనజీవితాన్ని ఖైదు చేసింది -అమెరికాలోని ఈశాన్య రాష్ట్రవాసులకు మరోమరచి పోలేని సంవత్సరం ఇది. సజావుగా సాగుతున్న 'జావా' జీవితాలని జావ కార్చింది విక్రమ. హైటెక్కుల ఉద్యోగాలు చిక్కులపాలయ్యాయి. హెచ్చు పెరిగిన H1ల సంఖ్యతో తమ తెలివిని చూపించి, కలిమిని పొందుదామనుకొన్న యెందరో తెలుగు జనుల కలలు కల్లలవుతున్నాయి. అంబరానికి యెగసిపడ్డ 'డాట్‌కామ్'ల అగ్నిపర్వతపు సెగల ధాటికి మసైన జీవితాలెన్నో.త్వరితంగా ధనం సంపాదించాలనే తపన స్టాకుల రూపం దాల్చి సంతాపాన్ని మిగిల్చింది. చాలాకాలంగా అభివృద్ధినే చూస్తున్న మనం కష్టకాలాన్ని యెదుర్కోవడానికి సంసిద్ధం కాక తప్పదు. వ్యాపార దృక్పథం కొంతమాని తమవాళ్ళను ఆదుకోవాల్సిన అవసరం, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న భారతీయులందరికీ ఉంది. ఈ విషమ పరిస్థితులకు తెరదించి, "వృష" ఉషస్సును తెస్తుందని ఆశిద్దాం.

మీ నేస్తం... - ఉప్పల అనంత సుధాకర్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | అధ్యక్షుని తొలిపలుకు | 3 |
| 2 | మామాట | 4 |
| 3 | వృష - వేమూరి వేంకట రామనాథం | 5 |
| 4 | సబ్బు బిళ్ళ - ప్రభాకర్ విస్సావజ్ఝల | 5 |
| 5 | .భార్యామణి - మాచిరాజు కామేశ్వరరావు | 7 |
| 6 | అత్తా కోడలు - మంగళా కందూర్ | 11 |
| 7 | హిందూకాలమానం - ఉప్పల అనంత సుధాకర్ | 13 |
| 8 | సంస్కృతి-కాలగతి లో - సాయిలక్ష్మి | 15 |
| 9 | .ధర్మం-అధర్మం - బేతనపల్లి బోస్ | 19 |
| 10 | దేవవ్రతుని ప్రతిజ్ఞ - గురజాడ సత్యకుమారి | 29 |
| 11 | The Powerful Wizard -Vivek Angara. | 31 |
| 12 | Penn Hills - Bulusu Lakshman. | 31 |
| 13 | రామశాస్త్రి కృతులు- నావరాగ తాళరీతులు - శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి | 35 |
| 14 | చేదుపచ్చడి - జి.వి.ఆర్.కె.శర్మ | 39 |
| 15 | ఎల్లర హృదయము - మంత్రవాది శ్రీ రామమూర్తి | 39 |
| 16 | మెఱుపులు - వేమూరి వేంకట రామనాథం | 43 |
| 17 | శాంబ శివానంద దివ్యకీర్తనలు - అంబరావు రాణి | 45 |


Coverpage: "Sri Rama"
(April 2 - Sri Rama Navami)
Courtesy: www.hindugallery.com


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $175 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# వృష

క. గణనీయ చరణ నిక్వణ
ఘణు ఘణ శ్రావ్య రావి కలితాకృతియై
ప్రణుతించెదు మా దృగ్ప్రాం
గణాన కన్పట్టు వృషకు ఘనమగు జేజే.

క. నలువయు కాలము నొకటిగ
మలచిన మాయా ప్రవాహమందొక యలవై,
యిలపై కొలువై వెలసెదు
విలాసరేఖా ప్రసన్న వృష, రావమ్మా.

క. విషదద్యుతి యుత ఫాల్గుణ
తుషారములు చైత్ర సంధ్యతో మిళితమ్మై
వృష, నీ పాదక్షాళన
మిషతోడనదృశ్యమాయె మెఱుపులిగురుచున్.

క. మనుజుల అంత:కరణము
ధనాశలో మలిన కలుష తప్తంబాయెన్;
వనమెల్లను క్రిమికొల్లను
ననలన్నియు క్రంతపడుచు నలిగిన పగిదిన్.

క. తరమా, ధర్మమె పేరుగ
ధరించి యరుదెంచినావు ధారుణికి, వృషా,
భరత క్షోణిని సంస్కృతి
తిరోగమన [1] జనము భరము తిమిరి నదల్పన్?

క. పడిపడి పదేపదే, యిక
పడుటను నోపికయె లేక బడలిన ఢిల్లీ
యొడినొదుగు ప్రభుతముడిలో [2]
నొడుదుడుకులు లేక నిల్వ నోముము తల్లీ.

క. ప్రతియామని తొలి తీపుల
ధృతిని శృతుల నతికి పలుకులేర్చెడు పికముల్
లతలను కదలించును స్వా
గతముగ నీ సంజలన్ ప్రగల్భించి, వృషా.

క. కవివరులును నవ చైత్రో
త్సవోజ్జ్వలిత గీతులల్ల గడగిరి; అయినన్
నవ వత్సరమున తీవెలు
చివురించునొ లేదొ బీద చీకటి కంపన్!

క. గతియొక నిముసము తప్పని
గతినే యరుదెంచు నీ యుగాదికి సుస్వా
గత మిచ్చుటె మావం, తే
గతులొదవునొ వివిధ జనుల కది నీవంతే!

క. కలవు, వృషా, సంబంధ
మ్ములు శాబ్దిక రీతి వర్షమునకును నీకున్;
పొలముల పొత్తి కడుపులన్
పలింపజేయు గదమ్మ బంగరు పంటల్.

క. విక్రమ చనియెను కినిసి యొ
అక్రమమగు రాజ్యపాల కార్థికములతో; [3]
వక్రించనొ గ్రహములు భూ
చక్రమె కంపించె వేల జనులు గతించన్. [4]

క. ఇక నీ నడకను మా లా
కిక నంద్యాకందరుతులకే నిష్పత్తిన్
పెకలింతువొ, డస్సిన మా
సుకములకును వెతలకెట్టిసొగయికయొ వృషా!

–వేమూరి వేంకట రామనాధం
**Piscataway, NJ**

విషద - తెల్లని. కొల్ల- దోపుడు.
తిమిరి - స్పర్శతెలియని.
ధృతి - సంతోషము. ఏర్చు-ఏర్పఱచు.
ప్రగల్భించి - గర్వించి.
శాబ్దికరీతి - వ్యుత్పత్తి, అర్థము వరుసను.

[1] భారత అధ్యక్షుని స్వాతంత్ర్యదిన ఉపన్యాసము చూడుడు.
[2] 26 పక్షములు చేరిన యన్.డి.ఏ.ప్రభుత్వము.
[3] టెహల్కా అక్రమములు.
[4] గుజరాత్ భూకంపము.

# సబ్బుబిళ్ళ

మురికి పట్టెడు వానికి మెరుగు పెట్టి
శుద్ధి చేయక జీవన సిద్ధి లేదు
అనుచు నవ్యత గోరుచు నాధునికుడు
నాకు యునికి నొసగె నెంతొ నయముగాను

నన్ను సృష్టించినట్టి మానవుల కన్న
భిన్నమై మెలగుదు నవిచ్ఛిన్నముగను
ధర్మనిరతిని తప్పక, తపన లేక
'చేత' మాత్రమె ఎరుగుదు చేసిచూప

నడయాడిననుగాని నగ్నదేహాలపై
చపలత్వ మేనాడు జందలేదు
పురుషులు, స్త్రీలని, బుడుత వృద్ధులనెడి
భేద మెంచుచు నేను ఖేద పడను
మనుజదేహము గాని, మలిన వస్త్రము గాని
శుద్ధి చేయగజూతు శ్రద్ధతోడ
పని జేసి మెప్పుకై ప్రాకులాట పడక
కాలంబువోలెనే కరగుచుందు

మర్మమన్నది లేదు నా కర్మలందు
తర్కవాదాలు లేవు నా తత్వమందు
సమ్మె జేయను; పనిజేసి సొమ్మసిలను
ఉబ్బుటెరుగని నా పేరు సబ్బుబిళ్ళ

పేరులెన్నొ గలవు పెద్ద వేల్పులవోలె
నామమేదియైన నీమ మొకటె
మెచ్చుకొన్న గాని, మెచ్చకున్నను గాని
పనిని మాని నేను పతనమవను

కార్యతత్పరతతొ కాంక్షల విడనాడి
'గీత' లోన చెప్పు కీలకమును
కామదృష్టి వీడి కావించుచూ నేను
కర్మజేతునయ్య! మర్మమింతె!

కాని,
చిత్తశుద్ధి తోడ చేసెడి సేవకు
మనుజులిచ్చు విలువ మదిని దలుప
అచ్చెరువగు నాకు, అగుపించు నీ ప్రశ్న
మనిషి, మనిషివోలె; మసలడెల?

వెలయాలిగానెంచి వెలగట్టి యజమాని
అంగడి వీధిలో నమ్ముచుండు
బానిసగా నన్ను భావించి మనమున
కొనగల జనులెల్ల కొనుచునుండ
కొనలేనివారలు కృంగుచు మదిలోన
నిష్ఠురముగ జూచి నిందసేయ
కష్టనిష్ఠురముల కలత నొందక నేను
చేయజూచెడునది సేవ యొకటె

పారతంత్రమె యైనను పతన మవక
ధనిక పేదల భేదంబు దలుప బోను
అమ్మబడుదును, నను నేను యమ్ముకొనను
లోకువెవరయ్య?! నా కన్న లోకమందు?

– ప్రభాకర్ విస్సావఝ్ఝల

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

# భార్యామణి

మాచిరాజుకామేశ్వరరావు, విజయవాడ

దిండు క్రింద బీరువా తాళాలతో పాటు ఓ గులాబీ రంగు కాగితం కూడా కనిపించింది శేఖర్‌కి! ఆ కాగితం మడతలు విప్పాడు.

"ఏవండోయ్, శ్రీవారూ? అప్పుడే దిళ్ళు, దుప్పట్లు సవరిస్తున్నారు! నేను పక్కన లేకపోతే నిద్ర పట్టడం లేదా? నన్ను తలుచుకోకుండా కళ్ళు మూసుకొని బుద్ధిగా పడుకోండి! తెల్లారితే ఆఫీస్‌లో ఊపిరి సలపని పని! నిద్ర చెడగొట్టుకుని, ఆరోగ్యం పాడుచేసుకుంటే నా మీద ఒట్టే! నాలుగు రోజుల్లో నా ఒళ్ళో తలపెట్టుకుని, హాయిగా పడుకుందురుగానీ! అప్పటిదాకా ఓపిక పట్టండి, ప్లీజ్!

"మణి"

శేఖర్ పెదవులమీద చిరునవ్వు! బీరువా తలుపు తెరవగానే, పై అరలో దొంతరలుగా వున్న చీరల మీద మరో గులాబిరంగు కాగితం!

ఏమిటి నా చీరలు చూస్తున్నారు దొరగారు? నన్ను చూసినట్లు వుంటుందనా? డబ్బు కోసం వెతుక్కోవడం లేదు కదా! మనపెళ్ళినాటి నెమలికంతం రంగు పట్టుచీర మడతల్లో నా "బ్లాక్ మనీ" తాలూకు ఎనిమిది వందలు వున్నాయి! మరీ అవసరం అనిపిస్తేనే ఖర్చు పెట్టుకోండి! మీ పుట్టిన రోజుకి డ్రెస్ కొనాలని నెలకి కొంచెం కొంచెం దాస్తున్న డబ్బు అది! మరో ఆరు రోజుల్లో మీ పుట్టిన రోజు! ఓ రోజు ముందుగానే మీ ఒళ్ళో వుంటాను మహారాజా!

మీ మహారాణి
"మణి"

శేఖర్ మధ్య గదిలోకి వచ్చాడు. గది చీకటిగా ఉంది! లైట్ స్విచ్ కోసం తడిమాడు. ట్యూబ్‌లైట్ వెలుగుదామా, వద్దా అన్నట్లుగా కాస్సేపు సంశయించి మరీ వెలిగింది! తలుపు పక్కనే ఫ్రిజ్! దాహంగా అనిపించి ఫ్రిజ్‌డోర్ తీశాడు.! నీళ్ళసీసాలు ఉండాల్సిన చోట మరో గులాబీ రంగు కాగితం!

"మళ్ళీ నీళ్ళ కోసం ఫ్రిజ్ తీశారా మహాశయా? ఫ్రిజ్ నీళ్ళు తాగితే మీకు త్రోట్ ఇన్‌ఫెక్షన్ వస్తుందని మర్చిపోయారా? మిరియాల కషాయం కాచివ్వడానికి నేను కూడా లేను! మీకోసం కొత్త కూజా కొని, నిండా నీళ్ళు పోసి వంటింటి గట్టుమీద వుంచాను. ఆ కూజాలో నీళ్ళే తాగుతూండండి! నేను లేని ఈ నాలుగు రోజులూ ఆరోగ్యం జాగ్రత్త హీరోగారూ!

మీ హీరోయిన్
"మణి"

శేఖర్ వంటింట్లోకి వెళ్ళి, కూజాలో నీళ్ళు గ్లాసులోకి ఒంపుకు తాగాడు. పక్కనే టేబుల్ మీద అన్నీ నీట్‌గా సర్ది ఉన్నాయి! పసుపురంగు హాట్‌ప్యాక్ మూత తీశాడు - చపాతీలు - గోరు వెచ్చగా! ఆ పక్కనే ఉన్న చిన్న హాట్‌ప్యాక్ మూత తీశాడు - బంగాళదుంప కూర! పక్కనే బోర్లించి ఉన్న పళ్ళెం క్రింద మరో గులాబి రంగు కాగితం.

"సాయంత్రం రైలెక్కే ముందు చేసిన చపాతీలు - చల్లారి పోయాయా? ఈ రోజుకు సర్దుకోండి! రేపటి నుంచి స్వయం పాకం మొదలు పెట్టక తప్పదు అయ్యగారికి! బియ్యం ఏరి, కిచెన్ ర్యాక్ పక్కనే స్టీలు డబ్బాలో వేసి ఉంచాను! కంది పప్పు కనిపించేలా సీసాలో పోసి ఉంచాను! రెండు రోజులకు సరిపడా కూరలు తరిగి ఫ్రిజ్‌లో ఉంచాను. కందిపొడి, నువ్వుల పొడి, కూరకారం, సాంబార్‌పొడి చిన్న సీసాల్లో వరుసగా ర్యాక్‌లో సర్ది ఉంచాను చూసుకోండి! బద్ధకించక ఇంత ఉడకేసుకోండి! మీకు హోటల్ కూడు పడదు! మీ చెల్లెలికి పురుడు రావడంతో మీ అమ్మకి సహాయంగా నాలుగు రోజులు ఉండి రమ్మని మీరే కదా పంపిస్తున్నారు! మరి వండు కోవడానికి చిరాకు పడితే ఎలా స్వామి? నేను అక్కడ ఉన్న మీరెలా ఉన్నారో అని నా మనసంతా ఇక్కడే ఉంటుంది! ఆరోగ్యం జాగ్రత్త నాథా!

మీ దేవి - "మణి"

నాలుగు చపాతీలు తిని, మజ్జిగ తాగేశాడు శేఖర్. వాష్ బేసిన్ దగ్గర మరో గులాబీ రంగు కాగితం! అడుగడుగునా అటువంటి గులాబీ రంగు కాగితాలు మరెన్నో కనిపించాయి శేఖర్‌కి

* * *

రంగరాజు హుషారుగా ఈలవేసుకుంటూ, గేటు తీసుకొని లోపలికి వచ్చి స్కూటర్ పార్క్ చేశాడు. వీధి అరుగు మీద పేపర్ చదువు కుంటున్నాడు ఇంటాయన రంగనాథం! ఆయన రంగరాజుని చూస్తూనే "మీ స్నేహితుడు రామం అనుకోకుండా ముందే బయలు దేరి వాళ్ళ బాస్‌తో పాటు కారులో వచ్చేశాడట! నువ్వు పనిమనిషి కోసం తాళాలు ఇచ్చి వెళ్ళడం మంచిదయింది! రాత్రి పదకొండింటికి అతను వచ్చాడు తాళాలు ఇచ్చాను!" అన్నాడు చదివేసిన పేపర్ మడతపెడుతూ.

రంగరాజు ఆశ్చర్యంగా తలుపు తీసుకొని ఇంట్లోకి వెళ్ళాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది! ముందు గదిలో టీపాయ్ మీద దొంతరలుగా పెట్టిన గులాబీ రంగు కాగితాలు -అన్నీ శ్రీమతి తనకి వ్రాసినవే! అడుగున తెల్లకాగితం మీద పెద్ద ఉత్తరం!

"మీ శ్రీమతి మీకోసం వ్రాసిన ఉత్తరాలన్నీ చదివినందుకు సారీ! అయినా మీలాంటి మనిషికి సారీ చెబుతున్నందుకు నా మీద నాకే అసహ్యంగా ఉంది! రాత్రి "మధురిమ" బార్‌లో మీ పక్క టేబుల్ మీద నేను ఉన్నాను.

"మాశ్రీమతిని రైలెక్కించిన శుభసందర్భంలో ఛీర్స్" అంటూ మీ స్నేహితుడితో పాటు తాగడం ఆరంభించారు మీరు. మీ శ్రీమతిని ఓ రాక్షసిగా ఊహించుకున్నాను నేను.

మాటల్లో మీ స్నేహితుడు "రమ్యతో ఈ రాత్రి రంజుగా గడపొచ్చుగా!" అనడం నాకు వినిపించింది.

"ఫెంటాస్టిక్ ఐడియా!" అరిచినట్లుగా అన్నారు మీరు.

"అయితే రాత్రికి ఇంటికి వెళ్ళకపోతే ఇంటాయన ఏమీ అడగక పోయినా, ఇంటావిడ ప్రాణాలు తోడేస్తుంది! ఆవిడకి అన్నీ ఆరాలే! ఆవులిస్తే పేగులు లెక్కపెట్టేరకం!" మీలో మీరే గొణుక్కున్నారు.

"ఎవరో కోన్‌కిస్కా గాళ్ళ కోసం ఇటువంటి గోల్డెన్ ఛాన్స్ మిస్ చేస్తావా?" అన్నారు మీఫ్రెండ్

మీరు కొంచేసెపు ఆలోచనలో పడి "మా ఫ్రెండ్ రామం తెల్లారగట్ల ట్రైన్‌లో దిగుతున్నాడని, స్టేషన్‌కి దగ్గరలో ఉన్న స్నేహితుడి రూంలో పడుకొని తెల్లారగట్లే రామంని తీసుకొని ఇంటికి వస్తానని మా ఇంటాయనకి ఫోన్ చేసి చెబుతాను!" మీకు మీరే ఐడియా చెప్పుకున్నారు.

"మరి ఆ రామం ఎవరో తెల్లవారి రాడు కదా!" మీ ఫ్రెండ్ అనుమానం.

"'ఏ కారణం చేత రాలేదో'" అనేస్తాను సరిపోతోంది! మీరు.

మీరు ఫోన్ చేయడానికి లేవబోతూ, "ఖర్మకాలి మా ఇంటావిడ ఫోన్ ఎత్తితే నా మాటల్లో తేడా ఇట్టే కనిపెట్టేస్తుంది! నువ్వే 7666667 నంబర్‌కి ఫోన్ చేసి, నేను చెప్పమన్నట్లుగా ఇదంతా చెప్పు!" అంటూ మళ్ళీ కుర్చీలో కూలబడిపోయారు మీరు.

అతను ఫోన్ చేసి రాగానే, బిల్లు చెల్లించి హుషారుగా వెళ్ళిపోయారు మీరు! నేను లేవబోతుండగా మళ్ళీ తిరిగి వచ్చారు మీరు - స్కూటర్ తాళాల కోసం! అవి టేబుల్ మీదే ఉన్నాయి!

"స్కూటర్ కీస్ కాబట్టి పోగొట్టుకున్నట్లు తెలుసుకొని వెంటనే వెనక్కి రాగలిగాం! అవే ఇంటి తాళాలు అయివుంటే- వెంటనే తెలిసేది కాదు- మనకి దొరికేవి కావు!" అన్నాడు మీ ఫ్రెండ్

"ఇంటి తాళాలు మా ఇంటి వాళ్ళ ఇంట్లోనే ఉన్నాయి- పోయే ప్రమాదం లేదు!" నవ్వేశారు మీరు.

మీరు వెళ్ళిపోయాక నాకో ఆలోచన వచ్చింది!

బార్‌ల దగ్గర అర్ధరాత్రి, అపరాత్రి తాగి ఒళ్ళు మరిచి పడి వున్న వాళ్ళ దగ్గర జేబులు తడమడం, వాళ్ళని ఇంటికి చేర్చే నెపం మీద చేతి ఉంగరాలు, మెడలో చెయిన్‌లు ఉపాయంగా దక్కించుకోవడం ఇటువంటి పనులు చేస్తూ బతుకు వెళ్ళదీస్తున్న నిరుద్యోగ పోస్ట్‌గ్రాట్యుయేట్ యువకుడిని నేను! మీరు ఎలాగు రాత్రంతా ఇంటికి రారు! తాళాలు ఇంటి వాళ్ళింట్లో ఉన్నాయి. రిస్క్ అనేది లేకుండా మీ ఇల్లు దోచుకోగల మహత్తర అవకాశం! మీ ఫోన్ నంబర్ అతి సులభంగా గుర్తు పెట్టుకోగలిగేదిలా ఉండడం నాకు వరం అయింది! డైరెక్టరీ చూసి ఆ ఫోన్ నంబర్ తాలూకు ఎడ్రస్ నోట్ చేసుకున్నాను. మీ ఇంటాయనకి నన్ను నేను రామంగా పరిచయం చేసుకొని, కార్‌లో ముందే వచ్చేశానని చెప్పి, ఇంటి తాళాలు తీసుకున్నాను! మిక్సీ, స్టీల్ కుక్కర్, పోర్టబుల్ టి.వి., గ్యాస్ సిలిండర్, టూ-ఇన్-వన్, కొద్దిగా డబ్బు ఆటోలో సరి పోయేమటుక్కు నాతో తీసుకు వెళుతున్నాను.

వెళ్ళేముందు మీకో సలహా!

ఇటువంటి వస్తువులు ఎన్ని పోయినా ఫర్వాలేదు- మళ్ళీ కొనుక్కోవచ్చు! కానీ మీ "భార్యామణి"కి మీమీద ఉండే ఆ అమూల్యమైన ప్రేమని, నమ్మకాన్ని పోగొట్టుకోకండి! అటువంటి వెలలేని "మణి" ని మీరు జీవితంలో మళ్ళీ సంపాదించుకోలేరు! నేను బతకాడానికి దారిలేక ఇటువంటి నీచమైన పని చేస్తున్నాను! కానీ రత్నంలాంటి భార్యని పెట్టుకొని మీరు చేస్తున్న "దొంగపని" ఎంత హేయమైందో, మీ నిజస్వరూపం తెలిస్తే ఆ ప్రేమమూర్తి హృదయం ఎన్ని ముక్కలవుతుందో ఓ సారి ఆత్మపరిశీలన చేసుకోండి!

ఉంటా శేఖర్ .

ఉత్తరం పూర్తి చేసిన రంగరాజు కళ్ళలో పశ్చాత్తాపపు తడి! *


NIRMALA AKKAPEDDI, MD

Board Certified Internist

**855 ROUTE 10 EAST, Suite#102**
**Randolph, NJ 07869**
**(973) 927-7800**

Evening & Weekend
Appointments Available

*Most HMOs are Accepted*

On Staff at
**Morristown Memorial Hospital**



**For all your beauty needs:**

Facials, Waxing, Threading, Haircuts
Treatment include Galvanic
(for dry skin, spots)
High frequency (for dandruff, pimples),
Brushing
(for deep cleansing, spots, oily skin)

**Call Shamla at (732) 238-1914**

**Very reasonable prices**

*Located in East Brunswick*

# TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళా సమితి

## UGADI CELEBRATIONS & SPRING FESTIVAL

## 'వృష' ఉగాది వేడుకలు

**On Saturday, April 21st 2001 at 5 PM**

At **East Brunswick High School**, 380 Cranbury Road, East Brunswick, NJ

**Entry Donation :** Member $10, Non-member $12, Senior Citizens & Children (5-18Yrs) $6
(Children 4 and below free)

**DINNER at 5 PM : CULTURAL PROGRAM at 6.30 PM sharp.**

**Program**

| | |
|---|---|
| **Semi-classical & Folk Dances** | Students of Sudha Devulapalli |
| **Kuchipudi & Folk Dances** | Bharathi Kalasapudi & Students of Sadhana Paranji |
| **Mohiniattam - Nrutya Jugalbandhi** | Students of Beena Menon |
| **Siva Parvatiyam** | Students of Lakshmi Anand |
| **Light Music with Orchestra** | Anita Krishna (Vocal), Prashanth Kocherlakota (Tabla), KVR Chary (Keyboard) |
| **Drama - "CHEFS WANTED" (Full length comedy drama - A must see)** | *ing - Nirmala Kocherlakota, Lakshmi Vanguri, Vani Aida, Prema Aditham, Janani Krishna, Parvati Ponnuluri, Suseela Dantuluri, Rajagopal Murukutla, ShanthiKumar Chilumula, Appajosyula Satyanarayana (Coordinator) |

**For more information call**

| | | | |
|---|---|---|---|
| Dr. Janani Krishna | (732) 957-0404 | Mr. Neppalli Prasada Rao | (732) 251-8326 |
| Mr. Patri Raghava | (732) 316-9380 | Mr. Thoga Viswam | (732) 396-4860 |
| Dr. Satyaveni rao | (973) 335-7671 | Dr. Seethala Ramakrishna | (609) 936-9195 |
| Mrs. Avatapalli Seetha | (609) 275-2802 | Mrs. Kasinadhuni Radha | (973) 366-2177 |
| Mr. Chilumula ShanthiKumar | (732) 389-3008 | Mr. Mallela Ramana Murthy | (732) 274-9356 |

**Directions:**

a) GS Parkway Northbound-- take NJ Turnpike South and follow (b)
b) From NJ Turnpike take exit 9 to Route 18 South and follow (e)
c) GS Parkway Southbound -- take exit 130 to Route 1 South to Rt 18 South & follow (e)
d) From 287 North or South -- take Route 1 South to Rt 18 South & follow (e)
e) On Route 18 South travel approximately 2 miles after the Turnpike exit & make Right onto Cranbury road (535)
f) (Route 9 & 516 & 520) From Route 18 North take a jughandle Left onto Rues lane before the Shell gas; on Rueslane take the first Right onto Summerhill Rd; at the end of Summerhill Rd bear Left to get on Route 535N - Cranbury road;
g) On Cranbury road make a Left at the First traffic light & enter the school.

Door Gifts & Door Raffles

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# అత్తా – కోడలు

– మంగళా కందూర్, **Fon-du-Lac, WI**

సాయంత్రం నాలుగు గంటలు. వేసవికాలం అవటంవల్ల బాగ వేడిగా వుంది. ఇంటిలో ఫ్యాను ఎంత స్పీడ్ పెట్టుకొన్నా తృప్తికాక లలితమ్మ పెరట్లోకి వచ్చి, బాదం చెట్టు నీడన వున్న రాతి కట్టపై కూచొని, విసనకర్రతో విసురుకొంటూ, పుస్తకమేదో చదువుకొంటోంది. కోడలు కల్యాణి చంకన ఒక బిందె, చేతిలో ఒక బిందెతో నీళ్ళు మోస్తూ చెట్లకు వేస్తోంది.

"అదేంటమ్మాయ్. అంతగా కష్టపడి రెండు బిందెలు ఒక్కమారు తేకపోతేనేం. ఒక్కొక్కటిగ తెస్తే సులువుగా వుంటుంది కద?"

"ఒయ్ ఎంత ప్రేమో! అంత దయవుంటే సహాయం చేయవచ్చుగ?"

"నాకేం పట్టిందట! హాయిగా కోడలితో చేయించుకొనే వయసులో నేనెందుకు చేయాలట?"

"అయితే అంత జాలి కురిపించనవసరం లేదులే."

"వెనకటికెవత్తో ఇలానే నెత్తిమీద ఏదో వుంది తుడుచుకో అంటే, నీవే తీయకూడదా అని అలావుంది నీ ప్రవర్తన."

"వుంటే వుండనీయ్ నాకేం బాధ లేదు."

"నీకు లేకపోతే నాకెందుకోట బాధ. అయినా తెలీక అడుగుతాను, పనిమనిషికి చెప్పి వేయించవచ్చుకద నీళ్ళు."

"ఆ... అది ఒక బిందె నీళ్ళు ఆరు చెట్లకు సరిచేస్తుంది. దానితో దగ్గరుండి వేయించటం కన్నా నేను వేసుకోవడం ఈజీ. అయినా మనం నీళ్ళు వేసి పెంచిన చెట్టు పూలు పూస్తుంటే ఆ తృప్తి వేరు."

"అంటే అత్తరికం అంటారు గాని, ఇంత ఎండలో వేస్తారా ఎవరైనా నీళ్ళు? ఎండ తగ్గాక నింపాదిగా వేస్తే ఏం పోతుందట?"

"నీకెందుకీ విషయాలు? నా తిప్పలేవో నేను పడతాను కద."

"చక్కగ పెంచిన మొక్కలు పాడవుతాయని బెంగ."

"అబ్బో! ప్రేమ! వీటిని కాపాడే బాధ్యత నాది సరేనా?"

"కాస్త చూసుకొని వెయ్యవే పిల్లా, జల్లు నామీద పడ్తోంది."

"నీవే కాస్త ముడుచుకు కూచో అత్తా. బిడ్డ కష్టపడ్తుందన్న బాధే లేదు. ఏదో మేనత్త కదా, పిల్లను బాగ చూసుకొంటుదని అమ్మ, నాన్న బావతో నా పెళ్ళి జరిపించారు. ఇక్కడ చూస్తే భాగోతం ఇది. అత్తరికం ఎక్కువైంది."

"మరేం? కట్నం ఇవ్వక్కర్లేదని మీ అమ్మా, నాన్నల ఆలోచన. మా వాడికేం? కో... అంటే కోటిమంది క్యూలో నుంచుంటారు. మేనకోడలు కదా అని నన్ను ప్రేమగా చూసుకొంటావని గాని."

"కొయ్ కొయ్. బావ నన్ను తప్ప ఎవరినీ చేసుకొనన్నాడని చెప్పావు కద!"

"ఏదో బుద్ధి తక్కువై, నీవు ప్రేమగ నా తల దువ్వేటప్పుడు చెప్పి వుంటాలే."

"వున్న మాట అలాగే బయట పడ్తుంటుంది. చూశావా అత్తమ్మా ఈ గులాబి మొక్కలకు ఎన్ని పువ్వులు పూశాయో. బెండ, వంగ, టొమేటోలు ఎలా విరగబడి కాస్తున్నాయో! పాదుల నిండా సొరకాయలు, గుమ్మడి కాయలూనూ! పొట్లకాయలు ఎంత పొడుగ్గా వున్నాయో! అసలు వంకర లేకుండా నేరుగ నిండుగా వున్నాయి నీలాగ. నేను రాకముందు పెరడు ఇలా నిండుగా వుండేదా? చక్కగా ఎరువు వేసి, పద్ధతి ప్రకారం పెంచడం వల్ల సీజన్ కాకపోయినా చక్కగా కాస్తున్నాయి. నీ హయాంలో ఇలా వచ్చేవా?"

"మరే, నీలాంటిదే తన కోడి, కుంపటి లేకపోతే తెల్లవారదనుకొందట!"

"ఆవిడ సంగతేమిటో గాని, ఈ ఇంట్లో మాత్రం నేను లేనిది జరగదు."

"ఔనమ్మా తల్లీ! నీవు లేనప్పుడు మేము తిండి తిన లేదు. చెట్లు పెంచ లేదు. రోజూ ఉపవాసం వుండేవారం, అంతేనా అల్లరి పిల్లా."

"ఏమోమరి!"

"చాల్లే కొంటె పిల్లా. పెరట్లో పండిన పూలు, కాయగూరలు మాకే కాక ఇరుగు పొరుగుకు కూడా పంచేదాన్ని. సీజన్‌లో కాయగూరలు బయట కొనేవారంకాము. మా పెరట్లో మల్లెపూలతో ఎంతమంది నా చేత్తో పూలజడలు వేయించుకొన్నారని. నీవు కూడ వేసవి సెలవలకు వచ్చినప్పుడు ఎన్నిమార్లు వేయించుకోలేదు పూలజడ, మొగలిపూలజడ. తలనిండా సంపెంగలు పెట్టుకోలేదా ఏమిటి?"

"ఉడుక్కోకు అత్తా. నీతో మాట్లాడుతుంటే నాకు కుదరదమ్మా. ఇంట్లో బోలెడు పని వుంది. నాకేం నీకు లాగ పని చేయటానికి కోడలు వుందా?"

"ఔను కదా! మరచేపోయా. వెళ్ళు వెళ్ళు పదిమంది పిల్లలు వున్నారుగా ఇంట్లో!"

"వస్తారులే అమ్మా ఈ ఇంట్లో పిల్లలు. పెళ్ళయి ఇంకా సంవత్సరమేగా అయింది. అయినా బావ అమ్మ అమ్మ అంటూ నీకొంగు పట్టుకు వ్రేలాడుతుంటా ఎలా పుడ్తారు పిల్లలు."

"ఛీ... పో... పాడుపిల్లా ఎలా మాట్లాడాలో తెలీదు ఇరవై ఏళ్ళు వచ్చినా."

"ఏమిటీ అత్తా కోడలు కలిస్తే కాలింగ్ బెల్ కూడా వినిపించ లేదా?"

"వచ్చాడమ్మా. తల్చుకోవడం పాపం. Think of the Devil. The Devil is here. నాకు తెలుసు కద బావా, నీవు నేరుగ పెరట్లోకి వచ్చి అమ్మ కొంగు పట్టుకుంటావని."

"ఇంకా బావ ఏమిటే! ఏమండి అనలేవా?"

"ఇరవై ఏళ్ళుగా బావ అనడం అలవాటయి, ఇప్పుడు వద్దంటే ఎలా కుదుర్తుంది? ముందు బావ తర్వాతనే భర్త."

"మొదలెట్టారా తల్లులూ మీరిద్దరూ."

"మొదలెట్టి చాలా సేపయిందిలే, పద లోనికెళ్దాం."

"రోజు లాగ ఇక్కడే త్రాగుతాడు లేవే కాఫీ."

"ఇవాళ కుదర్దత్తా. నాకు పిచ్చి పట్టి ఎండవేళ వేశానంటావా చెట్లకు నీరు? ఇవాళ మాకు సినిమా ప్రోగ్రాం వుందిలే. లోపల తయారవుతూ త్రాగుతాడు కాఫీ. నీకు తెస్తానుండు."

"మా అత్తమ్మ చాలా మంచిది."

"ఏమిటే మస్కా కొడుతున్నావు. సినిమాకి వెళ్ళాలనా?"

"నాకేం ఖర్మ. నీవేం వద్దంటావా? అంటే మాత్రం ఆగుతామా? వున్న మాట అన్నా అంతే!"

వెళ్ళి ఒద్దికగా కాఫీ పట్టుకొచ్చి ఇచ్చింది. పదినిముషాలయ్యాక తిరిగి వచ్చి కాళీ కాఫీ కప్పు పట్టుకెళ్ళింది కల్యాణి.

ఇద్దరూ తయారయి వచ్చారు. చూస్తుంటే రెండు కళ్ళు చాలవనిపించింది లలితమ్మకు. ఈడు జోడుగ made for each other లాగ వున్నారు. తన దిష్టే తగులుతుందేమో అని భయం వేసి మొఖం త్రిప్పుకొంది.

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA





GOLF VACATIONS

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**

**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

**Email: info@worldclasstravel.net**

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఆధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ హెగ్డే గారిని సంప్రదించండి.

"మేము వెళ్ళడం ఇష్ట లేదేమిటమ్మా తల్లీ, మొహం త్రిప్పుకొన్నావు? అయినా మేము మానములే."

"ఛీ... పో... పిచ్చిపిల్లా."

"పిచ్చిపిల్ల కాబట్టే ఇద్దరూ నన్ను ఆడిస్తున్నారు. సరేలే అత్తా వంట అంతా టేబుల్ మీద సర్దాను. ఎక్కడ ఏడ్చుకు పోతావో అని, నీకు ఇష్టమైన అన్ని కూరలూ చేశాను. మా కోసం కాసుకోక సుభ్రంగా తినేయ్."

"మా దగ్గర డూప్లికేట్ తాళం చెవి వుంది. భోజనం చేసి పడుకోమ్మా, మాకోసం చూడకు."

"అయ్యో రామ! ఆవిడెక్కడ పడకొంటారు 'జెమిని' టి.వి., 'ఈ' టి.వి. చూసిగాని పడుకోరు. ఒక్క రోజు కూడ సినిమా మిస్ అవరు. ఇవయ్యాక 'జి'టి.వి., 'స్టార్'టి.వి.లు చూసి ఏ అర్ధరాత్రికో నిద్ర పోలేరు. ప్రొద్దుట నింపాదిగా ఏడుగంటలకు లేస్తారు తేరగా దొరికిందిగా కోడలు."

"అన్నీ చూసుకొంటుందన్న ధీమా!"

"వెళ్ళండర్రా, మరీ ఆలస్యమైతే సినిమా మొదలెట్టేస్తారేమో."

"అబ్బాఆశ! సినిమా మొదలెడ్తే తిరిగి ఇంటికొస్తామని అనుకొంటున్నావేమో! అవేమీ లేదు. హోటల్కెళ్ళి శుభ్రంగా భోజనం చేసి సెకెండ్షోకు వెళ్ళి వస్తాం తెలుసా?"

"వస్తే రాండి. రాకపోతే పోండి. నాకేం భయం లేదు. నా తిప్పలేవో నేను పడ్తాను."

"అబ్బో తిప్పలట ఈవిడకు. శుభ్రంగ తిని, టి.వి. చూస్తూ పడుకోవడం తిప్పలటమ్మా. ఎవరైనా వింటే నవ్విపోతారు."

చిరునవ్వులో వీరి మాటలు ఆనందంగ వింటున్న వినయ్ "పద కల్యాణి" అని లాక్కు పోయాడు భార్యను మురిపెంగ. వాళ్ళు వెళ్ళిన వైపు తృప్తిగా చూస్తూ "భఘవంతుడా నాకీ ఆనందం కలకాలం నిలుపు" చేతులు జోడించింది లలితమ్మ.

పుస్తకం, కళ్ళద్దాలు తీసుకొని లోనికెళ్ళింది. ఇల్లంతా తీర్చి దిద్దబడి, ఎక్కడి సామాన్లు అక్కడ పెట్టబడి, నేల అంతా అద్దంలాగ వుంది పిసరంత దుమ్ము లేదు ఎక్కడా. తన గదిలో బెడ్ చక్కగ సర్ది, దోమతెర దించబడి వుంది. ప్రక్క స్టూలు మీద తను పడుకొనేముందు వేసుకొనే మాత్రలు, గ్లాసులో నీరు మూత పెట్టబడి వుంది. అగరవత్తులు వెలిగించి వుంచింది సువాసన రావటానికి.

నోటి పెళుసే గాని, చాల బుద్ధిమంతురాలు కోడలు. దానికి ఆ నోరే లేకపోతే ఇంట్లో సందడే లేదు. మేనకోడలు కాబట్టి తనను వదలి పుట్టింటికి కూడా వెళ్ళదు. కావాలంటే వాళ్ళే వచ్చి చూస్తారులే అంటుంది పిచ్చి పిల్ల.

ప్రొద్దుట లేచినప్పటినుండి తనకు, అబ్బాయికు కావలసినవన్నీ కనిపెట్టి ఏ కొరతా లేకుండా చూసుకుంటోంది. వంట వార్పూ, చెట్లు చేమలు, బజారు పని, పనిమనుష్యుల మంచి చెడు, అన్నీ తనే బాధ్యతగ నెత్తినేసుకొంది. డబ్బు పెత్తనం మాత్రమే తనది. ఈ బరువు నాకెందుకంటే వినదు. తప్పదు ఈ బాధ్యత, బరువు మీరు మోయ వలసిందే. లేకపోతే నేను మీకు మర్యాద ఇవ్వాలి కద అంటూ మురిపిస్తుంది.

కాళ్ళు చేతులు కడుక్కొని దేవుడి ముందు దీపాలు వుంచి స్వామి ఈ సంసారాన్ని ఎల్లప్పుడూ ఇలాగే చల్లగా చూడు. నీకు మా కృతజ్ఞతలు అంటూ దేవుడి పాదాలను చేతులతో స్పృసిస్తూ కళ్ళ కద్దుకొని, తృప్తితో నిండిన మనసుతో రామ కృష్ణా అనుకొంటూ లేచి, డ్రాయింగ్ రూమ్ కొచ్చి టి.వి. ఆన్ చేసి 'ఈ' టి.వి.ను చూడసాగింది లలితమ్మ.........

★★★★

*(చదివేటప్పుడు కాస్త మొరటుగ వుందనిపించినా, మనవైపు మధ్యతరగతి మేనత్త, మేనకోడళ్ళలో గల ఆప్యాయతానురాగాలను తెలపాలనే నా ఉద్దేశ్యం.)*


Dr. Shreedevi Thulasidas, BDS, DDS

**Family & Cosmetic Dentistry of Ryders Lane**
**100 Ryders Lane, Milltown, NJ 08850**
**(732) 296-1010**

- periodontal Cleaning & Preventive maintenance
- Root canal Treatment
- Oral Surgery and Extraction
- Tooth Colored Fillings
- Complete & Partial Dentures
- Cosmetic Dentistry - Veneers, Bleaching etc.
- Crown and Bridge
- Implants
- State of the Art Sterilization
- Evening & Saturday Hours
- We work closely with your Insurance
- All Major Insurances Welcome

**New Patient and Children Welcome**


## హిందూ కాలమానం

| | | |
|---|---|---|
| 18 నిముషాలు | - | 1 కాష్ఠ |
| 30 కాష్ఠలు | - | 1 కల |
| 30 కలలు | - | 1 ముహూర్తం |
| 30 ముహూర్తాలు | - | 1 రోజు |
| 30 రోజులు | - | 1 నెల |
| 12 నెలలు | - | 1 సంవత్సరం |
| 43,20,000 సంవత్సరాలు | - | 1 మహాయుగం |
| 71 మహాయుగాలు | - | 1 మనువు(30,67,20,000 సంవత్సరాలు) |
| 14 మనువులు | - | 1 సృష్టి (432,00,00,000 సంవత్సరాలు) |
| 1000 మహాయుగాలు | - | 1 బ్రహ్మ పగలు లేదా రాత్రి |
| 2000 మహాయుగాలు | - | 1 బ్రహ్మ కల్పం |

ఒక మహాయుగంలో 4 యుగాలు ఉంటాయి, అవి:

| | | |
|---|---|---|
| 4,32,000 సంవత్సరాలు | - | కలియుగం |
| 8,64,000 సంవత్సరాలు | - | ద్వాపరయుగం |
| 12,96,000 సంవత్సరాలు | - | త్రేతాయుగం |
| 17,28,000 సంవత్సరాలు | - | కృతయుగం |

ఈ వృష ఉగాది :

7వ మనువు, 28వ మహాయుగం, కలియుగంలోని 5102 వ సంవత్సరం అంటే ఇది 197,29,49,101 వ సంవత్సరం

ఈ సృష్టి అంతానికి ఇంకా 324,70,50,899 సంవత్సరాలు ఉన్నాయి!

- సేకరణ: ఉప్పల అనంత సుధాకర్

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*

**(732) 390-0211**

&

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# సంస్కృతి - కాలగతి లో (Part-3)

(చివరి భాగం)

-"సాయిలక్ష్మి", Hamilton,OH

ఈ కులవ్యవస్థ మనిషి స్వభావానికే గానీ సాంఘికంగా కాదని తెలుసుకొంది. పుట్టుకతో వచ్చిన స్వభావరీత్యా తోటివారికి నీతిని చాటుతూ, వారి పురోభివృద్ధికి మార్గదర్శకంగా తోడ్పడేవారు బ్రాహ్మణులు. అన్యాయాన్ని సహించలేక ఎదుర్కొని న్యాయరక్షణ కల్పించేవారు క్షత్రియులు. వ్యాపారదక్షతను కలిగి తానొవ్వక, ఇంకొకరిని నొప్పించపక ఎవరికి కావలసింది వారికి ఇచ్చేవారు వైశ్యులు. కాయకష్టం చేసి తను తిని మిగిలినది ఇతరులకు ఇచ్చేవాడే శూద్రుడు. ఇటువంటి ఆలోచన ఉన్న మనిషికి మనుష్యులందరూ సమానమే. ఒకరు ఎక్కువ, ఇంకొకరు తక్కువ అని లేకుండా అందరిని అర్థం చేసుకొని సంఘ పురోభివృద్ధికి పాటుపడేవాడే మానవతావాది. హైందవ సంస్కృతి అంతా సత్యాన్వేషణే. ఈ అన్వేషణలోనే ఎన్నో జీవిత సత్యాలు తెలుసుకొంటాము. అప్పుడే ఆధ్యాత్మికానికి వెడతాము. "అని చెప్పింది రానెమ్మ తన మనుమరాలు సంపదతో.

అయితే అమ్మమ్మా! నేను ఓబులేశ్ ని పెళ్ళి చేసుకోవటంలో తప్పు లేదంటావా" అని భయంగా అడిగింది. "తప్పు, ఒప్పు అన్నది లేనేలేదు. వ్యక్తిగా నీకు అతను నచ్చాడు. పరస్పర అభిప్రాయాలు ఒకటేగా ఉండటము వలన నీకు నచ్చాడు. పరస్పరము గౌరవించుకుంటూ, ప్రేమాభిమానాలు, కష్టసుఖాలు పంచుకునేదే పెళ్ళి. కాని జీవిత గమనంలో ఒడుదుడుకుల ఫలితం మాత్రం ఎవరికి తెలియదు. తెలియదు కనుక ఎవరికి వారే కర్తవ్య లోపం లేకుండా రెండో వ్యక్తి పురోభివృద్ధికి తోడ్పడాలి. దీనికే ఎంతో త్యాగం, శ్రద్ధే కాకుండా ఆత్మసమర్పణ కావాలి. ఇరువురిలో ఇటువంట ఆలోచన ఉంటే నిత్యానందం దొరుకుతుంది. లేకపోతే దానికి కాలమే జవాబు." అన్నది రానెమ్మ.

ఆ రోజు రాత్రి సంపద "అమ్మమ్మ జీవిత చరిత్ర" వ్రాయటము మొదలు పెట్టింది. అమ్మమ్మ సహకారంతో అది తొందరలో పూర్తి చేయ దలచుకొంది.

సంపద జీవితము : సంపద పెళ్ళి ఘనంగా చేశారు. వెంకటరత్నంకు కానరాకుండా పెళ్ళి ఖర్చు చాలా అయింది. మరి మంత్రి గారి చుట్టమాయె. ఓబులేస్ హనీమూన్‌కు పెళ్ళాంతో పాటు స్నేహితుల నందరిని వేసుకెళ్ళాడు. అదంతా విడ్డూరంగానే అనిపించింది అందరికి. మళ్ళీ అంతా మంత్రి గారి వ్యవహారం అనుకున్నారు. సంపద హనీమూన్ బాగానే గడిపింది.

నెమ్మదిగా ఓబులేశ్ గురించి తెలిసి వచ్చింది. ఓబులేశ్ పేరు ఓబులయ్య అని. క్రిస్టియన్ ఫాదరుల సహకారంతో బడికి వెళ్ళినపుడు వాళ్ళ ఓబులయ్య పేరుకు "ఏసు" అని చేర్చి ఓబులేసుగా నమోదు చేసుకొన్నారు. తరువాత ఓబులేశ్ అని పెట్టుకొన్నాడు. వాళ్ళ నాన్న తోళ్ళు అమ్ముకొన్నాడని అంటారు కానీ చెప్పుల అంగడి ఉంది. కిర్రుచెప్పులకు ప్రసిద్ధి. దూరపు చుట్టం మంత్రి అవగానే ఆ అంగడి కాస్తా దుకాణం అయింది. ఇప్పుడు అది ఓ పేరున్న పెద్ద షాపు అయింది. సంపదకు అతని పుట్టుపూర్వోత్తరాలు అనవసరం అనుకున్నది ఎందుకంటే అతని ఉపన్యాసాలు మిఠాయి పొట్లాలుగ అనిపించాయి. ఇప్పుడు ఆ ఉపన్యాస మిఠాయిలన్ని రాత్రి విన్యాసాల వేడికి కరిగి పోతున్నాయి. సంపద ఏమన్నా అంటే ఓబులేశ్ కోపం నశాళానికి అంటి కిర్రుచెప్పుల దెబ్బలు తప్పవు. అతని విలాసాలను ఎవరూ అదుపులో పెట్టలేక పోయారు.

అటువంటి సమయంలోనే "ఆనంద" పుట్టింది. (1954) సంపద ఒక రకమైన వైరాగ్యముతో మనిషి మనసు ఎప్పుడూ ఆనందానికే పరుగెడు తుందని తన కూతురుకు "ఆనంద" అని పెట్టింది. ఓబులేశ్‌కు నచ్చింది ఆ పేరు. కానీ పుట్టిన కొద్ది నెలలకే మంత్రిగారి పదవి పోవడముతో ఆయన మీద, ఆయన చుట్టాల మీద ఏవో ఎంక్వయిరీలు మొదలయ్యాయి. దానితో వెంకటరత్నం ఓబులేశ్‌ని సంపద, ఆనందలతో పాటు బొంబాయి తోలేశాడు. నీ కేసులు మాఫీ చెయ్యటానికి నాకు డబ్బు కావాలి కనుక నువ్వు ఏదైనా ఉద్యోగం చేసి పొట్టపోసుకో అని చెప్పి ఒక సిఫారసు ఉత్తరం మాత్రమే ఇచ్చాడు ఓబులేశ్‌కి. ఆ సిఫారసుతో ఉద్యోగం సంపాదించినెమ్మదిగా నిలదొక్కుకొన్నాడు.కాని విన్యాసాలు నెమ్మదిగా ఎక్కువవుతున్నాయి. బొంబాయిలో అన్ని రకాల స్నేహితులు దొరుకుతారు కదా! ఓబులేశ్ నెమ్మదిగా స్మగుల్డ్ గూడ్స్ వ్యాపారం చెయ్యటం మొదలుపెట్టాడు. బొంబాయి విక్టోరియా టెర్మినస్ నుండి కొలాబ దాకా ఫ్లాట్‌ఫారమ్‌లన్ని స్మగుల్డ్ గూడ్స్ ఉంటాయి. అప్పుడప్పుడు రెయిడ్స్ జరుగుతాయి. పోలీసులు కూడా ఇప్పుడు ఓబులేశ్ బాగా తెలుసు. రెయిడ్స్ మిషతో ఆనందని బోర్డింగు స్కూలులో వేశారు. ఓబులేశ్ ఇంకా పెద్దవాడయ్యాడు చెయ్యని తప్పులేదు. సంపద దేహాన్ని కిర్రుచెప్పులకి, ఓబులేశ్ కి అప్పచెప్పి మనసును మాత్రం ఆనంద బాగోగులకి అప్పచెప్పింది. అయినా "అమ్మమ్మ జీవిత చరిత్ర" కు తన జీవిత కథ జోడించి వ్రాసింది. కాల గతిలో అమ్మమ్మ రానెమ్మ అదే సంస్కృతి, గంగరాజు, దశ మరణించారు. వెంకటరత్నం మాత్రం కొడుకుల దగ్గరే ముసలి తనం జరుపుకొంటున్నాడు. సంపద బొంబాయి వెళ్ళాక "ఆడకూతురు ఆ..డ కూతురే అనుకొని "ఏమాత్రం అల్లుడితో గానీ, కూతురితో గానీ వ్యవహారం పెట్టుకోలేదు.

తమ జీవితాలన్ని కాలంతో మారుతున్నా ఎక్కడ తప్పు జరిగింది? ఒక నిర్దుష్టమైన జీవిత నడవడి సంప్రదాయము లేక పోవటము వలనా? కులభ్రష్టత వలనా? వ్యక్తి స్వాతంత్రము వలనా? అన్న ప్రశ్నలు ఉదయించినా వాటికి జవాబులు సంపద ఆలోచించలేకపోయింది. అమ్మమ్మ రానెమ్మ చెప్పినట్లు ఓబులేశ్ పురోభివృద్ధికి ఆత్మ సమర్పణగా చేద్దామన్నా అతని చేష్టలు చూస్తూంటే ఆత్మవంచనగా అనిపిస్తోంది. అది మనోవ్యాధికి దారితీసింది.

ఆ తరువాత ఆనంద తన జీవిత కథను జోడిస్తూ వచ్చింది.

ఒకరోజు కాలెజి సెలవులలో వచ్చిన ఆనందను దగ్గర కూర్చొపెట్టుకొని సంపద "అమ్మమ్మ జీవిత చరిత్ర " పుస్తకం ఇచ్చి "ఇందులో అమ్మమ్మ జీవిత చరిత్రే కాక అమూల్యమైన జీవిత సత్యాలు ఉన్నాయి. నా జీవితం కూడా ఇందులో ఇరికించాను తల్లీ. సత్వ, రజో, తమో గుణాలతో ఉన్న మనుష్య స్వభావాన్ని సాత్వికంగా మార్చు కోవాలంటే పూర్వజన్మ సంస్కారం ఉండాలేమో అని అనిపిస్తోందమ్మా. పూర్వ జన్మ ఉందో లేదో నాకు తెలియదు కాబట్ట ఈ జన్మ లోనే మనకు సంస్కారం ఉండితీరాలి అన్న నిర్ణయానికి వచ్చానమ్మా! ఈ సంస్కారం నేర్చుకోవలసిందే అని అనిపించింది. మన స్క్రిప్చర్స్ నుండి కానీ, అందులో నిష్ణాతులైన పెద్దవారి దగ్గరనుండి కానీ నేర్చుకో వాలమ్మా. నేర్చుకొన్నవి నెమ్మదిగా ఆచరించి సాధన చేస్తే సంస్కారము అలవడడమే కాదు అదొక సాంప్రదాయంగా మారుతుందమ్మా." అని అంది. ఆనంద నెమ్మదిగా, "ఇవన్ని ఎందుకు

చెబుతున్నావమ్మా! కొంతకాలం ఓపిక పట్టమ్మా. నాకు ఉద్యోగం రాగానే నాన్నకు తెలియని చోటుకు నిన్ను తీసుకు వెడతానమ్మా. నేను నిన్ను చూసుకుంటాను అమ్మా!"అని ఏడుస్తూ అంది ఆనంద. "మంచి మాటన్నావు తల్లీ. కలకాలం సుఖంగా జీవించు. నేనున్న లేక పోయినా నువ్వు దూరంగా వెళ్ళిపో తల్లీ. సంస్కారము, సంప్రదాయము నిలబెట్టు తల్లీ " అని చెప్పిన కొద్దిరోజులకే సంపద ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. తల్లి చనిపోయాక తండ్రిని చూడటానికి మనస్కరించలేదు ఆనందకు. బోర్డింగు స్కూలులో పెరగటంవలన తల్లిదండ్రుల మీద అంత ఆపేక్ష అనిపించదు. అమ్మ అంటే జాలి, సానుభూతి. తండ్రి బారి నుండి రక్షించాలనే తపన.

ఆనంద చిన్నప్పుడూ ఒక తెలుగు టీచరు సహాయం తీసుకొనేది ఏదేనా నిర్ణయాలు తీసుకోటానికి. తరువాత స్వయం నిర్ణయాలు చేయటం మొదలు పెట్టింది. అందువలన చిన్నప్పట్నుంచి తల్లిదండ్రల మీద ఆధారపడికూడా లేదు. డబ్బుకు లోటు లేదు కనుక ఆనంద ఏంచేసినా బాగానే జరిగింది. ఇప్పుడు ఆనంద తల్లి ఇచ్చిన పుస్తకం చదివి కొద్దిగా ఆచరించటమూ మొదలు పెట్టింది. ఆమెను అందులో నీతులు కంటే అమ్మమ్మ వాళ్ళ జీవిత కథలు కన్నీరు కార్పించాయి. ఓబులేశ్ పోలీసు కాల్పులలో మరణించాడు. ఆనంద ఒంటరి అయింది.

ఆనంద ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా అదే ఆఫీసులో పనిజేస్తున్న "వె. శ్రీరామ్"తో పరిచయమైంది. స్నేహంగా మారింది. సహజంగా సాధు స్వభావుడు. ఎక్కువగా ఎవరితో కలిసేవాడు కాదు, తను తనపనే. ఆనంద ఎప్పుడూ ఏంచెప్పినా "వె శ్రీరామ్" అంటూ కవ్విస్తూండేది. అయినా అతను నవ్వుతూ జవాబిచ్చేవాడు. ఇద్దరూ సాయంత్రాలు కలుస్తూ ఉండేవారు. ఎన్నోవిషయాలు చర్చించే వారే కానీ ఒకరి గురించి అంటే పుట్టుపూర్వోత్తరాలు గురించి అనవసరం అనుకునే వారు. "అలాగయితే గాంధి, నెహ్రూ మొదలయిన వారి బయోగ్రఫీలు ఎందుకు చదవాలి? వెశ్రీరామ్?" అని ఆనంద అడిగింది. "వారి జీవితం లోంచి మిగతా వారు ఏదేనా నేర్చుకోవచ్చు అనుకున్నప్పుడే బయోగ్రఫీ లేక ఆటోబయోగ్రఫీ రాస్తారు. అవి చిర కాలం ఉంటాయి కూడా. కానీ నువ్వు, నేను అహంకారాలతో నేను ఫలానా వంశంలో, ఆ కులంలో పుట్టాము, మాతాత మీసాలకు సంపెంగనూనె రాశారు అని చెప్పుకొందాం అంటావా?" అని కొంచెం కోపంగానే అన్నాడు. అతనికి సంఘంలో కొన్ని వ్యవహారాల మీద నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. "అప్పుడు ఆనంద తన "అమ్మమ్మ జీవిత చరిత్ర" గురించి చెప్పలేదు. అదింకా ఆమెకి వంట బట్టలేదు. అలాగే ఒకసారి , వెశ్రీరామ్ , దేముడ్ని ఎందుకు పూజిస్తారు? దేముడు ఉన్నాడా ?" అని అంది. "మన అనుభవాల ద్వారా మనలని ఏదో అతీత శక్తి నడిపిస్తోందని చాలమందికి తెలుసు. ఆ అతీతశక్తి నే దేముడని, లేకపోతే శక్తి అని పేరు పెట్టారు. మన ఆలోచనే, స్వభావమే మనం దేన్ని అనుసరించాలో తెలుపుతుంది. మన తల్లిదండ్రులు, పరిసరాలు, వేదాలు, ఉపనిషత్తులు ,ఇతిహాసాలు, పురాణాలు ఏం చెప్పినా చివరికి ప్రతి మనిషి తను ఏ దేముడ్ని లేక శక్తిని అనుసరించాలో అతనే నిర్ణయించుకుంటాడు. నిజంగా అవి చెప్పినవి "నిన్ను, నీవు తెలుసుకో. నీలో శక్తిని తెలుసుకో " అనే గదా. కనుక దేముడున్నాడో లేదో నువ్వే నిర్ణయించుకో" అని గంభీరంగా చెప్పాడు. తరువాత వారు శంకరమఠం వారి యజ్ఞయాగాదులు, రామక్రిష్ణ, చిన్మయా మిషను వారి ఆధ్యాత్మిక సభలు, కోవూరి హేతువాదాలు, జిడ్డుక్రిష్ణమూర్తి థియోఫిలాసాఫికల్ సొసైటి సభలు అన్నింటికి వెడుతుండేవారు. అవే కాక నృత్య గాన సభలకు తెలుగే కాక పేపరు రివ్యూలు చదివి మిగతా భాషల కల్చరల్ యాక్టివిటీలు అర్థం చేసుకోటానికి ట్రై చేస్తూ చాలమటుకు వెళ్ళేవారు. బాంబే కాస్మోపాలిటన్ సిటీ కనుక ఎప్పుడూ ఏ ఇబ్బంది కలుగ లేదు. "ఇవన్ని చూస్తే కల్చరల్ కన్ఫ్యూషన్ కలగదా? "అని అడిగింది. తల మీద నెమ్మదిగా తట్టుతూ , "నీకు బుర్ర ఉందిగా. దాన్ని ఉపయోగించు " అని అన్నాడు వె.శ్రీరామ్. ఎన్నో పుస్తకాలు చదవమని ఇచ్చేవాడు. తెలియకపోతే అర్థం చెప్పేవాడు.

ఆనందకి వె.శ్రీరామ్ అతీత శక్తి లాగానే ఉన్నాడు. కనుక పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొంది. అతను దాని గురించి ఆలోచిస్తున్నట్లు కూడా అనిపించటంలేదు. ఆనంద తనే అడుగుదామనుకొంది కానీ స్త్రీ సహజమైన సిగ్గు వలన, అడిగితే కాదంటే ఈ మాత్రం స్నేహం దెబ్బతింటుందేమోనన్న భయంతో అడగలేదు. అది కాలమే తీర్చింది. అతనికి అమెరికాలో పైచదువులకు సీటు వచ్చింది. అప్పుడు ఆనందని తనని పెళ్ళి చేసుకోమనే కోరాడు. "వె. శ్రీరామ్? అని అడగొద్దు?" అని అన్నాడు. ఆనంద తన పేరును సార్థకం చేసినంత ఆనంద పడి పోయింది. రిజిష్టరు మారేజి చేసుకొని ఇద్దరూ అమెరికా వెళ్ళిపో యారు.

అమెరికా దేశానికి అలవాటు పడటానికి, చదువు పూర్తి అవటానికి టైము పట్టింది. ఆనంద కూడా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ స్కూల్లో చదువుకు జాయినయింది. అమెరికా కల్చరు చూసేటప్పటికి మన కల్చరు బాగా అర్థం అవుతోంది. ప్రతి నిముషం ఇండియాలోని తప్పులు చెప్పుకొంటూ, అమెరికాని మెచ్చుకుంటున్నా తన ఉనికి పోగొట్టు కొన్నట్లు, తన సంస్కృతి నిలపాలన్నది అంతరాంతరాలలో తపన ప్రారంభమైంది. కానీ అమెరికా జీవితం వడ్డించిన నిండు విస్తరి లాంటిది. అందులో కావలసినంతే తింటే ప్రాణం హాయిగా ఉంటుంది. కానీ ఉన్నదంతా తిని, దానిని అరిగించుకోటానికి అష్టకష్టాలు పడే శ్రమ జీవులెందరో. అప్పుడే అటూ ఇటు కాక ఏ సంస్కృతికి కాక మధ్యస్తంగా ఉండిపోయి తిరిగి నిలపాలన్న ధ్యేయంతో ఉన్నారు చాలామంది. ఇవన్ని చూసి శ్రీరామ్ చాలా అసంతృప్తి గా జీవితం సాగించడం మొదలుపెట్టాడు. ఈ లోపల "నవ్య" పుట్టింది(1975). నవ్య పుట్టుక, ఆనంద చదువుతో అతను ఉద్యోగం చెయ్యటం తప్ప లేదు. ఉద్యోగం అతనిని చాలా సంతృప్తి పరచింది. ఆనందకు ఆ దేశం చాలా నచ్చింది. నవ్యకు సంకుచితత్వం లేకుండా చాలా ఫ్రీ భావాలతో పెంచొచ్చు అనుకుంది ఆనంద. కానీ రాను రాను వై శ్రీరామ్ ఆనందలో "వై" గా మిగిలిపోయాడు.

ఆనంద వెశ్రీరామ్‌లో గుర్తించింది ఏ మాత్రము సర్దుబాటుతనం లేకపోవడం. అన్ని తను ఏమనుకుంటే అలాగే జరగాలి. తను అనుకున్నట్లే అందరూ ఉండాలి. అలా లేకపోతే వారు నచ్చరు. తను అనుకున్నదానికి ఏమాత్రం తేడా వచ్చినా చిరాకు పడిపోతాడు. బిగుసుకొని పోతాడు. ఆనంద అతను అనుకున్నట్లు చేస్తే మళ్ళి మామూలుగా ఉంటాడు. ఆనంద ఎన్నో సార్లు అనుకుంది. ఈ గుణాన్ని పెళ్ళి కాక మునుపు ఎందుకు గుర్తించలేదని. అతనే తనకి అతీత శక్తి అనీ, దేవమనీ అనుకొని అతనికి నీడలా ఉందే కానీ ఏనాడు తన ఇష్టాయిష్టాలు చెప్పలేదు. ఇప్పుడిప్పుడే తనే ఎందుకు సర్దుబాటు చేసుకోవాలి అని అనిపిస్తోంది. ఎదురు తిరుగుతోంది. అతని ఇష్టాయిష్టాలకు ఆటబొమ్మ అవకూడదు అనిపించింది. తను అతనితో సమానంగానే ఉంది. అతని ఎక్కువ తన తక్కువ ఏమిట? ఎప్పుడైనా తనకు కావలసినట్లు చేయమని చెప్తే ఏదో విధంగా తనని కన్విన్స్ చేసి ఆ పని చెయ్యడు. ముఖ్యంగా తను గుడికి రమ్మంటే దేముడు ఎక్కడ లేడు? గుడికే వెళ్ళాలా? అని అంటాడు. తనే వెళ్ళడం నేర్చుకుంది. అక్కడ పూజారుల దగ్గర పూజలు అన్నీ నేర్చుకుంది. గుడిలో

పూజలకు తన పూర్తి సహకారం అందజేసేది. ఇప్పుడు ఆనంద లేకపోతే ఏ పూజ జరగదేమో అని అనుకుంటారు జనం. వె.శ్రీరామ్ మాత్రం రెలిజియస్, ఫిలాసఫీ పుస్తకాలు చదవటం, యోగ, మేడిటేషన్ చెయ్యటం చేస్తున్నాడు. ఇద్దరికి కొద్దిగా ఎడమొఖం, పెడమొఖం గానే ఉంది. అలాంటప్పుడే అనుకోని అవాంతరం వచ్చి పడింది. వె.శ్రీరామ్ ఉద్యోగం పోయింది. చాలా ట్రై చేశాడు ఇంకో ఉద్యోగం కోసమే. కాని దొరకలేదు. "ఇండియా వెళ్ళిపోదాము మన ముగ్గురము." అని ఆనందతో అన్నాడు. నవ్య "ఇండియా రాను" అంది. నవ్య ఇండియా రాదంటున్నదన్న మిషతో ఆనంద వె.శ్రీరామ్‌తో రానన్నది. అతను ఇండియా వెళ్ళి పోతుంటే, "నువ్వు చాలా ఇగోఇస్ట్‌వు. ఆడదాని సంపాదన తినటానికి నీకు నామోషీ" అని తూలనాడింది. అతను వెళ్ళి పోయాడు.

అష్టకష్టాలు పడకుండా నవ్యని పెంచింది.నవ్యకు ఇండియన్ డాన్స్ నేర్పించటం మొదలుపెట్టింది. నవ్యకు డాన్స్ చెయ్యటం అంటే చాలా ఇష్టం కాని భరత నాట్యం అనమంటే మాత్రం అనేదికాదు. నవ్య అమెరికా పిల్లలాగానే తండ్రి లేకపోయినా పరవాలేదనుకుంది. పన్నెండు సంవత్సరాలు రాగానే తల్లి చెప్పినట్లు కూడా వినడం మానేసింది. అమెరికా స్కూలు ప్రభావం ఆ పిల్ల మీద పడడం మొదలు పెట్టింది. తను తన గుడి, పుస్తకాలతో కాలక్షేపం చేస్తూ నవ్య చెప్పినట్లు చెయ్యడం. నవ్యకు కూడా సర్దుబాటుతనం లేదనుకుంది. తన జీవితం ఏమిటి? అటు వె.శ్రీరామ్‌లో సర్దుబాటుతనంతో సర్దుకోలేక పోయింది. ఇప్పుడు కూతురితో ఏం చేస్తుంది? వె.శ్రీరామ్ గురించి ఎంత తప్పిదం చేసిందో ఆనంద తెలుసుకుంది. అతనికి తన అభిప్రాయాల మీద అంత ఆత్మ విశ్వాసమున్న మనిషి. కర్మ అనుభవించాలసి వచ్చినపుడు అన్ని ఆలోచనలూ అపహాస్యం చేసేవిగా ఉంటాయి కాబోలు. తను అతనిని అర్థం చేసుకునే లోపలే అతడు ఏదో ఆశ్రమం లో చేరి అక్కడే సేవ జేస్తున్నాడని తెలిసింది. కాని ఆశ్రమం పేరు తెలియదు.

అటువంటప్పుడే నవ్యని ఎవరో "ఏబిసిడి-అమెరికా బార్న్ కన్ ఫ్యూస్డ్ దేశీ" అన్నారని ఏడిచినప్పుడు జరిగిన సంభాషణ చాలా దూరం తీసికెళ్ళింది. నవ్య భరతనాట్యంలోను, అమెరికన్ పాప్ మ్యూసిక్‌కు డాన్స్ బాగా చెయ్యటం మొదలుపెట్టింది. వీటిలో పేరు తెచ్చుకొన్నపుడు అనుకోకుండా చదువు మీద శ్రద్ధ కలిగింది. డాన్స్ కోసము తెలుగు నేర్చుకుంటున్నపుడు ఇండియన్ కల్చరు మీద ఇంటరెస్ట్ వచ్చింది. ఒకరోజు ఏదో తెలుగు సభకు వెళ్ళి వచ్చి చాలా చిరాకు పడి పోయింది. "తెలుగు సభలో తెలుగు మాట్లాడలేదని, ఏ పండుగ గురించి చేశారో ఆ పండుగ అంటే ఎవరికి తెలియదని, తెలుగు సంప్రదాయం నిలపటానికి చేస్తున్నాము అన్నారే కాని అదెక్కడా నిలపటానికి ప్రయత్నం చెయ్యలేదని, భోజనాలలో తెలుగు వంటకము అన్నము తప్పితే మిగతా వంటకాలు వేరే రాష్ట్రాలవే, అమెరికన్ డాన్స్‌లు, తెలుగు పాప్ మ్యూజిక్ పాడారని ఇంకా అలాంటివి ఇంగ్లీషు భాషలో, అదే అమెరికను యాసలో మాట్లాడింది." అచ్చు వాళ్ళ నాన్న లాగానే మాట్లాడింది. చిరాకు పడింది. తనకి చాలా కోపం వచ్చింది కాని తమాయించుకొని , "చాలా బాగా అబ్‌సర్వ్ చేశావు కాని చేజారి పోతున్న కూతుర్లకు, కొడుకులకు కల్చరు నేర్పించాలన్న పెద్దల తపనే ఇంగ్లీషులో మాట్లాడటము. నీ బోటి నలుగురు కూతుర్లు, కొడుకులు వచ్చారే కాని అందరూ వచ్చారా? మీరంతా ఏమైనా అమెరికన్లా? ఇంటి దగ్గర తెలుగు భోజనం అక్కరలేదు. పంజాబి చోలేలు, పలావులు, గులాబ్‌జాములు కావాలి అన్నం,పప్పు అసహ్యం. తెలుగు కూర కారం. గరమ్ మసాలల కూరలు కావాలి. లేకపోతే ఉండనే ఉంది మెక్ డొనాల్డ్. అందుకనే ఆ సభల్లో ఆ భోజనాలు. తెలుగు మాట్లాడండిరా! తెలుగు నేర్పుతాము రండి అని ఎంతమంది తల్లి దండ్రులు నెత్తి నోరు కొట్టుకున్నారో తెలుసా. అమెరికను స్కూలు కెళ్ళటం ఆలశ్యం - తెలుగు మాట్లాడటము నామోషిగా భావిస్తున్నారే. నువ్వు మాత్రం ఇందాకట్నుంచీ ఇంగ్లీషు మాట్లాడేవే. నాతో నైనా తెలుగు మాట్లాడొచ్చుగా." అని ఆవేశంగా పలికింది నవ్యతో.

ఇంకా "కల్చరు, సాంప్రదాయం అన్నావే క్షుణ్ణంగా ఏ భాషైనా వస్తే ఆ కల్చరు గురించి చదవడానికి, అర్థం చేసుకోడానికి పనికి వస్తుంది. భాష లోని ఎక్స్‌ప్రెషన్స్ ఆ కల్చరు బట్టి ఉంటాయి కాని ఇంగ్లీషు భాష బట్టి కాదు. ఏ సంస్కృతి నైనా ఇంగ్లీషులో అనువదించటానికి తగిన మాటలుండవు. ఉన్నా అర్థం వేరే రావచ్చు. కనుక తెలుగు క్షుణ్ణంగా వస్తే తెలుగు సంస్కృతి గురించి తెలుసు కోవచ్చు." అని అంది. నవ్య అమ్మ రియాక్షన్‌కు బిత్తరపోయింది. ఎమ్మదిగా "సారీ " చెప్పి వెళ్ళిపోయింది. కాని నవ్య లో చాలా మార్పు వచ్చింది.

హిందూ సంస్కృతి గురించి చాలా తెలుసుకుంది. ఇండియా గురించి తెలుసుకొని "ఇండియా విలేజ్ డెవెలప్‌మెంట్‌కు పాటు పడాదా మనుకొంది. ఆనంద ఇచ్చిన " అమ్మమ్మ జీవిత చరిత్ర" ను చదివి ఆనంద కథను కూడా రాయమని కోరింది తల్లిని. కంప్యూటర్ ఇంజనీరింగు క్లాసుమేట్ సంతోష్‌ను కూడా "అమ్మమ్మ జీవిత చరిత్ర" చదివాక ఏకాభిప్రాయానికి వచ్చి వివాహం చేసుకునే ముందు ఇద్దరూ ఇలా చెప్పారు ఆనందతో.

"అమ్మా! "అమ్మమ్మ జీవిత చరిత్ర" చదివాము. మీరు వ్రాసినది తెలుసుకున్నాము.తాతగారు పండిత రాయల వల్లభసోమయాజులు గారు నిర్దిష్టమైన నడవడి, కట్టుబాటు ఉన్న పూర్ణ వ్యక్తి. సాంప్రదాయాలతో ఉన్న మానవతా వాది. అమ్మమ్మ సంస్కృతి అథంశుభం ఎరగని పిల్ల. సాత్వికురాలు. అయినా "పతి జీవితమే తన జీవితం" అన్నఆశయానికి కట్టుబడి ఉంది. గంగరాజు కూడా సంస్కృతిని అదే రానెమ్మను చివరవరకు ఆదరించాడు కాని కులతత్వానికి నిదర్శనమయ్యాడు. వెంకటరత్నం కులతత్వాన్ని నిలుపుకుంటూ సంఘాన్ని ఉపయోగించు కొన్నాడు. దశ ఆడంబరానికి రజో గుణానికి చిహ్నమైతే, అదే గుణంతో సంపద వ్యక్తి స్వాతంత్రానికి బలి అయింది. ఆమె భర్త ఓబులేశ్ తమో గుణానికి చిహ్నమెయ్యాడు. ఆనంద అంటే నువ్వు "స్త్రీ స్వేఛ్ఛ" కు పరాకాష్ట వైతే నీ భర్త, మా నాన్నగారు వె.శ్రీరామ్ సంస్కారవంతుడు. పూర్ణ వ్యక్తిత్వాన్ని వెదుక్కుంటూ వెళ్ళాడేమో!

అప్పుడు సంతోష్, "వీరందరూ కాలగతితో పాటు ఆలోచన చేశారు. ఎన్నో సాంప్రదాయాలు, మూఢాచారాలు, కాలాన్ని బట్టి మారాయి. కానీ ఎన్ని తరాలు మారినా మనిషి మూల స్వభావము మారనే మారదని తెలుస్తోంది. అటువంటి వారు ఈ అమెరికాలోనే కాదు అన్నిచోట్ల ఉన్నారు. ఎక్కడున్నా, ఏదేశంలో ఉన్నా, ఏ సంస్కృతి పాటించినా ఆ స్వభావము అలాగే ఉంది. మనిషి రంగు, స్థలము లేక అతని దేశము, ఆ దేశ సంస్కృతి, భాష, సాంప్రదాయము, ఆచార వ్యవహారాలు, కుల తత్వాలు, అనేక రకముల సంఘాలు మానవుడిని వేరుగా చూపించిన మూలస్వభావము మాత్రము మారదు. అది సంపూర్ణముగా అర్థం చేసుకున్న వ్యక్తి ఎక్కడున్నా సుఖంగా ఉంటాడు. సర్వమానవ సమానత్వానికి దారి తీస్తుంది. కానీ అది రావటానికి చాలా శ్రమ పడాలి. తన గురించి తను తెలుసుకుంటూ, తన గుణాలనుండి బయటపడి ఇతరుల గుణాలను అర్థం జేసుకొని వారి

మిగతా 20వ పేజీలో ....



శ్రీ మద్భాగవతము

**Telugu Puranam**

A total of 30 hours of recording
on 10 video Cassettes
discourse by

**Brahmasri**
**Malladi Chandrasekhara Sastry**

*Contact for full particulars:*

**Sri Sarada Vedagyana Prasadam**
P.O. Box No. 604 McLEAN, VA 22101, USA
WEB:www.vedant.org
Email: info@vedant.org
Phone: (800) 209-1690 Fax: (703) 578-0603

0201-0102 PAID AD

# ధర్మం - అధర్మం - 13

- బేతనపల్లి బోస్, Fairlwan, NJ

రీటా, రీటా అన్న పిలుపు, ధన్ ధన్ మని తలుపు మీద చప్పుడు నూతిలోనుండి వినిపిస్తున్నట్లుగా వుంది రీటాకు. మెల్లగా కళ్ళు తెరచింది. జవాబు చెబుదామనుకుంటే గొంతు పూడుకొని వుంది. కదిలేదానికి వొళ్ళంతా పచ్చిపుండు. దేకుతూ, గోడను ఆసరాగా తీసుకొని తలుపు తీసింది. రాబర్టు నిలబడివున్నాడు. నవ్వబోయిన రీటా పెదవులమీదకు చిరునవ్వు రాకముందే బేలన్సు తప్పి తూలింది. ఎగిరి, ఒడుపుగా బేస్‌బాల్ బంతిని పట్టుకొన్నట్లు పడబోతున్న రీటాను పట్టుకొన్నాడు రాబర్టు. పండును పట్టుకున్నంత సున్నితంగా, మెల్లగా రీటాను బెడ్ వరకూ నడిపించి, తలగడలు సర్ది పడుకోబెట్టాడు. కదలవద్దు అన్నట్లు చూసి, గబగబా కాఫీ పెట్టాడు మైక్రోవేవ్‌లో. గోరువెచ్చని నీటిని బేసిన్‌లో పట్టుకవచ్చి మెత్తగా ముఖం తుడిచాడు. నేర్పువున్న నర్సులా నైటింగేల్‌లా అయిపోయాడు క్షణాల్లో.

సున్నితంగా ఎత్తి కూర్చోబెట్టి కాఫీ తాగించాడు. కాఫీ తాగిన తరువాత రీటాకు కొంచెం శక్తి వచ్చింది. పేలవంగావున్న రీటా ముఖంలోకి చూస్తూ ''ఏమైంది, ఏమన్నా ప్రమాదమా? ఏమలావున్నావు?'' అని గబగబా ఆప్యాయంగా అడిగాడు.

ఆ ప్రశ్నతో కలా, నిజమా అనుకొనేలా జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చి చల్లగాలికి తగిలిన కారుమేఘమే అయింది రీటా.

'' అదేమిటలా, కుదుటబడు. వర్షం వచ్చినప్పుడే నేల బురదగా కన్పిస్తుంది. ఆ క్షణంలోనే ఆకాశంలో ఇంద్రధనుస్సు కన్పిస్తుంది. కష్టం వచ్చినప్పుడు కన్నీళ్ళు వస్తాయి. కష్టాన్ని జయించే ధైర్యం, ఆలోచనలు వరంగా వస్తాయి'' అన్నాడు రాబర్టు అనునయంగా.

కళ్ళు తుడుచుకొని మౌనంగా శామ్ గురించి ఆలోచిస్తోంది. ఒక నిముషంలో మొగుడు, మరో నిముషంలో యముడు. పుట్టినరోజుకి పూజలు, చేయని తప్పుకు శాపాలు. చేతికి వున్న ఉంగరం చూసుకుంది. క్రిష్టియన్సు పెళ్ళికి ఉంగరం తొడుగుతారు. ఉంగరం శాశ్వతానికి చిహ్నం అట. ఆలుమగల బంధం తుది మొదలు లేనిది. అనంతమైనది. అనుమానాలకు అంతం లేనిదా? ఆరోపణలకు అంతం లేనిదా? దెబ్బలకు అంతం లేనిదా? మంచి శాశ్వత చిహ్నమే! ఆడపిల్ల మనసు, శరీరం రెండూ మగవాడి అధీనంలోనుండి అరవీసం, అటూ ఇటూ కదిలినా మెదిలినా పర్యవసానం ఇలాగే వుంటుందా!

కళ్ళుమూసుకొని ఆలోచిస్తున్న రీటా వైపే చూస్తున్నాడు రాబర్టు. మూసుకొనివున్నా, రెప్పల క్రింద కనుపాపల కదలికల వల్ల రీటా ఆలోచిస్తున్నట్లుగా, స్పృహలోనే వున్నట్లు గ్రహించి నిట్టూర్చాడు.

జరిగింది విన్న తరువాత ''రీటా, నీకెలా జరగడం నాకెంతో విచారం కలిగిస్తోంది. పనికిరాని మనుష్యులతో జీవించడం మన గ్రహచారం. తలరాత అని సరిపెట్టుకోవడం మన ఆచారం. ఇలాంటి ఘోరాలు మనుష్యుల ప్రవృత్తిలో వున్న తేడాలవల్లే జరుగుతుంది.'' అన్నాడు కాస్త ఉద్రేకంతో, కాస్త కోపంగా.

''అంటే?''

''దేవుడు మనుష్యులను సృష్టించి జాతి, మత, లింగభేధం, ఉన్నవాడు, లేనివాడు అన్న వ్యత్యాసం లేకుండా, వృత్తి ప్రవృత్తి అన్న రెండు అంశాలు పెట్టాడు ప్రతి ఒక్కరిలో. వృత్తి ఉదరపోషణార్థం ప్రతి ఒక్కరూ, కష్టపడి, దీక్షతో నేర్చుకోవలసి వుంటుంది. ప్రవృత్తి సంపాదనకు పోగా మిగిలిన సమయంలో ఇష్టం వచ్చినట్లుగా వాడుకొనేదిగా వుంటుంది. వృత్తి పగలు లాంటిది. ప్రవృత్తి రాత్రిలాంటిది. పగటికి రాజు దేవుడు. రాత్రికి రాజు దయ్యం. మా ఇద్దరం మీ అందరిలోనూ కన్పించకుండా వుంటాము అని మాయమైపోయాడు.

అప్పటినుడి మనుష్యులు బ్రతుకుతెరువుకోసం రకరకాల వృత్తులు నేర్చుకుంటూనేవున్నారు. బ్రతుకుతున్నారు. ప్రవృత్తికి రాజు దెయ్యం గనుక, దానిని జయించేదానికి ఉపాయంగా - పనికి పోను మిగతా కాలంలో లలితకళలు వేర్చుకోవడం, కొందరు ఆటలాడుకోవడం, కొందరు స్నేహితుల్ని పెట్టుకొని పార్టీలు చేసుకోవడం, కొందరు టీవీలు చూడడం - ఇలా రకరకాల వ్యాపకాలను అలవాటు చేసుకొని, దయ్యాన్ని జయించాలని చూస్తుంటారు. కొందరు మాత్రం దయ్యానికి దొరికిపోతారు. దయ్యాలది హింసాప్రవృత్తి గనుక, ఎప్పుడు వీలవుతే అప్పుడు పిడిగుద్దులద్వారా, కత్తులద్వారా, తుపాకీలద్వారా, శారీరకంగా హింసించ లేనప్పుడు కత్తుల్లాంటి మాటలద్వారా ఇలా ఇతరులని హింసిస్తూవుంటారు. దురదృష్టవశాత్తు శారీరకంగా బలంలేని అబలల పైనే ఇటువంటి అత్యాచారాలు జరుగుతూవుంటాయి. రామాయణంద్వారా ఆడదానిని అగ్నిలో పెట్టి శీలపరీక్ష చేయాలని, రాజుల చరిత్రల ద్వారా వాళ్ళ రాణులను ఇనుపకట్టడాలలో వేశారని, బ్రిటిష్‌వాళ్లు మగవాడి బొటనవ్రేలు ప్రమాణంలో తాళంకప్ప చేసి ఆడవాళ్ళ శీలాలకు తాళం వేశారని, ఇప్పటికీ సతి పేరుతో బలవంతపు సహగమనం జరగడం, అరేబియా దేశాల్లో శీలం తప్పిన ఆడవాళ్ళను కుటుంబసభ్యులే క్రూరంగా చంపడం - ఇవ్వీ చూస్తుంటే త్రేతాయుగం నుండి కలియుగం వరకూ ఆడవాళ్ళమీద అత్యాచారాలు యథావిధిగా జరిగిపోతూనేవున్నాయి కానీ పద్ధతులు మాత్రం మారాయి.

దీని పర్యవసానమే అమెరికాలో రెండువేల రెండువందల డొమెస్టిక్ వయొలెన్సు షెల్టర్స్ ఏర్పడ్డాయియ ప్రతి పదిహేను సెకండ్లకు ఒక ఘోరం జరుగుతోంది. 1999లో అమెరికా ప్రభుత్వం ఇరవైమూడు మిలియన్ల డాలర్లు ఇందుకని ఖర్చుపెట్టింది.

ఎన్నో కుటుంబాల్లో జరిగినట్లు ఇప్పుడు మీ కుటుంబంలో జరిగింది. ఏమిటి చెయ్యడం అనేదే ప్రస్తు ప్రశ్న'' అంటూ రాబర్టు రీటా ముఖంలోకి చూస్తూ ఉండిపోయాడు.

'' ఏం చెయ్యాలో తోచడం లేదు. ఏదో చెయ్యాలనే ఉంది. నువ్వే చెప్పు సలహా.'' అంది కాస్త ఆవేశంగా రీటా.

''సలహాలు వీధిలోని గుంతల్లాంటివి. ఎటుచూసినా అవే కనిపిస్తాయి. ప్రతివాడూ సలహా చెప్పేవాడే. అయినా అడుగుతున్నావు కాబట్టి చెబుతున్నాను. తుది నిర్ణయం మాత్రం నీదే. వీరేశలింగం పంతులుగారి కాలంలో, ముసుగు వేసుకుని ఒకమ్మాయి వీధిలోకి వచ్చిందంటే, దానర్థం ఆ అమ్మాయి సంఘదురాచారానికి ఎదురు

తిరిగిందనే. నీ ఆలోచనను హర్షిస్తున్నాను అన్నట్లు చెప్పకుండానే గమ్యం చేర్చేవాడట ఆ జట్కా అబ్బాయి. డబ్బులతోగాని, మాటలతో గాని, ప్రవృత్తిలేకుండానే పని అయిపోయేదట. కాలం మారింది. ఆ పంతులుగారు కూడా ఇప్పుడు లేరు. మరి, నేను ఆ జట్కా అబ్బాయిని కూడా కాను. కానీ కావలెనంటే ఎన్నో షెల్టర్లు ఉన్నాయి. వాటి వివరాలు కనుక్కోగలను.

వరాలియ్యని దేవుడిపాదాలు వదలిపెట్టం - తన్నే మొగుడికి అడ్డం చెప్పం, చచ్చిపోతున్న తెలుగుని రక్షించండి అని తలబాదుకోవడం మానం - చెప్పకుండానే పెళ్ళిళ్ళు చేసుకొనే పిల్లలదగ్గర  పెద్దలమీద గౌరవం గౌరవం అంటూ గొంతుచించుకోవడం మానం, గుళ్ళకు, పూజలకు రాను గాక రాను అని మొరాయిస్తున్న పిల్లల్ని సంస్కృతి సంప్రదాయం అంటూ మందలించడం మానం. వస్తువుకైనా, మనిషికైనా, భాషకైనా అవసరాన్ని బట్టే విలువా, గౌరవం.

రీటా, నీవు ఇప్పుడు అడగవలసిన రెండు ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. ఈ ప్రశ్నలు చిన్నవి, అయితే మహా శక్తిసంపన్నమైనవి. ఆర్థికంగా బాగవాలంటే మంచి ప్రభుత్వం ఉండాలి. జీవితంగా సుఖంగా ఉండాలి అంటే మంచి జీవిత భాగస్వామి వుండాలి. అమెరికాలో అధ్యక్షుని ఎన్నికలు ప్రతి నాలుగు సంవత్సాలకు వస్తుంది. అప్పుడు నిల్చున్నాయన, గత నాలుగు సంవత్సరాలకంటే మీ జీవితం బాగుంది అనుకుంటే నాకు ఓటు వెయ్యక్కర్లేదు. ఇప్పుడు మీ జీవితం బాగోలేదు అనుకుంటే మాత్రం మీ ఓటు నాకు వేయండి అంటాడు. అలాగే సంసారాలు చేసేవాళ్ళుకూడా ఈ భర్తగారితో నాకు బాగోలేదూ అనుకొంటే విడాకులు ఇచ్చేస్తారు. బాగుంది అనుకుంటే ప్రశ్నే లేదు."

రీటా తీవ్రమైన ఆలోచనలలో పడ్డది....

(సశేషం, ముగింపు వచ్చే సంచికలో)

17వ పేజీ తరువాయి ....

వృద్ధికి దోహద పడే వారే మానవతా వాదులు. దీనికి ఇతరులను అర్థం చేసుకోటానికి వారి స్వభావమే కాక వారున్న పరిస్థితులు, సాంప్రదాయం, సంస్కృతి తెలిసి ఉండాలి. అప్పుడు కొంత "సర్వ సమాన తత్వం" వస్తుంది. కానీ అది సంపూర్ణంగా రావాలి అంటే అన్ని సంస్కృతులు తెలిసి ఉండాలి. అది చాలా కష్టం కనుక దానికి ఆధ్యాత్మికతత్వం, దెవబలం లేక అతీతశక్తి బలం ఉండాలేమో. సర్వమానవ సమానత్వం అన్న సంకల్పము లేక భావము ఉంటే ఎప్పుడో అప్పుడు అది కూడా కలుగుతుందని నా ఉద్దేశం." అని అన్నాడు.

ఇది విన్న ఆనంద ఆలోచించి , " మీరు "అమ్మమ్మ జీవిత చరిత్ర ను" నా కన్నా బాగా అర్థం చేసికోన్నారు. మీ అవగాహన, ఆలోచన చాలా పటిష్టంగా ఉన్నాయి" అని నవ్యను, సంతోష్‌ను మెచ్చుకొంది. అప్పుడు నవ్య, " మేమిద్దరం వివాహం చేసికొని ఇండియా వెళ్ళి కొంతమందికి అయినా సహాయం చెయ్యాలని ఉంది. అక్కడ మన సంస్కృతి క్షుణ్ణంగా తెలుసుకొని సహాయం చేద్దామనుకుంటున్నా మమ్మా. నీ ఆశీర్వాదాలు కావాలి" అని అడిగింది. "తప్పకుండా మీ కలలు నిజమవుతాయమ్మా" అంది ఆనంద.

ఇద్దరు పిల్లలు- సంస్కృతి, మహిధర పుట్టాకే నవ్యకు ఇండియా వెళ్ళే అవకాశం వచ్చింది. అప్పడే " భగవంతుని ఆశిస్సులతో "నవ్య కాంక్ష తీరాలి " అని వ్రాసి అమ్మ "ఆనంద" అని సంతకం చేసింది. "అమ్మమ్మ జీవిత చరిత్ర " కాపీ చేసి నవ్య ఇండియా వెడుతుంటే ఇచ్చింది. పుస్తకం చదివిన ఆనంద, "నవ్య అమెరికా మబ్బుల్లో ఉన్న తెలుగు  చందమామ. సంస్కృతిని ఎత్తుకొని వెళ్ళింది." అనుకొని నిద్రలోకి జారింది. ***

## NEW TFAS MEMBERS (For Year 2000)

### LIFE MEMBERS

1. Challa Anand, Rama
2. Durbhakula Seshaphani, Vyjayanti
3. Chekuri Sai, Jhansi
4. Manikonda Prasad, Srividya
5. Chennapragada Ravisankar, Rajita
6. Nandiwada Vivekanand, Kalpana
7. Nandiwada Rajagopal, Vishali
8. Vasireddy SrinivasaRao,Rajyalaxmi
9. Kureti Shiv, Rajani
10. Sanakkayala Bhaskar, Nirmala
11. Lanka Srinivas, Himabindu
12. Tangirala Syam, Rajarajeswari
13. Dhara Krishna
14. Kodukula Krishna, Sarala
15. Dabbara Chakrapani, Anita
16. Pratapa Prasad, Suguna
17. Bhoosa Malliah, Renuka
18. Bogavarapu Lavakusha, Navin
19. Yeldandi Gnanender, Aruna
20. Narra Venkat, Radha
21. Reddy Padma
22. Manikonda Prasad, Srividya
23. Immedisetti Swamy, Uma
24. VasiReddy Srikanth, Swathy
25. Pingali Subbarao, Padmini
26. Uppala Anantha Sudhaker,Shailaja
27. Rachuri Ram
28. Vaddi Durga Prasad, Rajitha
29. Narisetty Chalapathy, Sujatha
30. Kommuri Siva, Bala
31. Kuchimanchi Surya, Jayasri
32. Gadey Viswanadham, Usharani
33. Turaga Anand, Sudha
34. Karanam Raja, Nirmala

### ANNUAL MEMBERS

1. Vijapurapu AnanthaRao, Sudha
2. Akella Satya
3. Sadda Venugopal, Suneetha
4. Sreenivasa Reddy.
5. Chiruvolli Vijay, Padmaja
6. Veraepalli Sai, Chandana
7. Uppaluri Bob, Madhavi
8. Yalmanchi Ramesh, Geetha
9. Boggaram Raveendra, Renuka
10. Peddada NarasimhaRao,Padmaja
11. Paruchuri AppaRao, Vijaya
12. Kanumalla Ramana, Santi
13. Ganti Dinkar, Kiranmai
14. Kovvali Gopala, Aruna
15. Sudigala Ramesh, Rekha
16. Velury Simham, Sunitha
17. Collur Uday, Surekha
18. Pingali Gopal, Aruna
19. Gupta KVBSN
20. Nanduri Madhusarathi, Aparna
21. Pabba Venunath
22. Aditham Ravi, Prema
23. Ivaturi Rao, Indira
24. Meka Ramakrishna, Padma
25. Rachapudi Ramesh, Visala
26. Mylavarapu Subramanyam



# Rekindle your business strategies, reunite with your old friends & make new ones at 13th TANA Conference – Business Seminars, Alumni reunions and Social & Women's forum

The 13th TANA Conference organizers are ardently working to provide a platform to successful entrepreneurs to address the participants and present their business strategies, which could initiate a productive ongoing business relationship, during the TANA conference from June 29 to July 1, 2001.

**Of the many attractions which you can attend and participate are:**

## Building the Bridge between Business Bases – India & USA



- ✓ *The Indian Business conference, while recognizing the accomplishments of successful entrepreneurs, aims to benefit the participants with:*
- ✓ *Knowledge of potential new ventures;*
- ✓ *Guidance from successful entrepreneurs & corporate leaders;*
- ✓ *Meet venture capitalists;*
- ✓ *Meet investment Bankers;*
- ✓ *Understanding Business strategies.*



## Meet your old friends and make new ones at the Alumni reunion

- ✓ *Catch up with your old friends and enjoy a cocktail.*
- ✓ *Meet your friends from universities like Andhra University, JNTU, Nagarjuna University, Venkateswara University, Osmania University, University of Health Sciences etc.*

## Harmonize your physical, emotional and social selves at the Social & Women forum with:

- ✓ *Women & Health: a medical seminar for emotional and spiritual well-being seminar from invited speakers from both India and America.*
- ✓ *Women & Fashion: a fashion show, displaying the recent advances and trends in clothing.*
- ✓ *Women & Finance: Invoking and inspiring the entrepreneur in you with a touch of how to effectively manage your personal finance by the experts in the area of Finance and successful entrepreneurs.*
- ✓ *Women & Career: seminar emphasizes professional development, the career opportunities and the impact of networking in this ever-changing world.*
- ✓ *Women & Family: seminar focusing on the Home decoration and maintenance front, with an open discussion of family communication issues such as women and community, volunteerism with a touch of bringing spirituality into the house.*
- ✓ *Mano Yoga by Sri Somanatha Maharshi*

**Patronize by advertising in the souvenir: Rates for a full page ($1,500 – Color and $1,000 – B&W), Half Page ($600 B&W), Quarter page ($400 – B&W), Back Cover ($4,000 color only), Inside covers ($3,000 each color only)**

For further information and updates, please check our website at www.tana2001.net or contact by e-mail: jana_allada@hotmail.com or Saradhik@aol.com or Rguttha@Samitra.com or RaviPattisam@cs.com
Rekindle, reunite and rejuvenate professionally and emotionally at the 13th TANA conference.

JANAKI RAO
FOR TANA JOINT-TREASURER 2001-2003
**Phone: 631 754 0125**
**E-mail: janakirao@hotmail.com**

Dear Friends:

It has been a great honor and pleasure for me to be an active participant of **TANA** and **Telugu Literary Cultural Association (TLCA) NY, NJ and CT.** for more than two decades

Community service and a special dedication to Telugu community have been my main interest and goal. The following positions held by me will show my ambition and aspirations to serve TANA.

**Vice President, TANA NE Region, 1999-Present**
**Chairperson, TANA Finance Committee, 1995-1996**
**TANA Foundation Trustee, 1993-1997**

**TANA World Telugu Convention, 1993-NY**
**Chairperson: Reception, Registration and Hospitality Committees.**
**Steering Committee member, Finance and Business Committee member**.

**Successfully served three terms (1998-2000) as President of TLCA**
**Vice President of TLCA (1997-1998)**
**Board of Trustee of TLCA (1990-1993)**
**Executive Committee Member of TLCA (1979-1980**

**Fund Raising Activities**:
Solicited and contributed funds for various causes.
Raised corporate sponsorships to conduct cultural activities for local and national organizations.
Successfully organized the following fund raising events:

**Upcoming TANA 2001 Convention**
**Nargis Dutt Cancer Foundation**
**Nandi Foundation**
**Congressman Joseph Crowley**

**Other Indian Community Activities:**

Board of Director: Nargis Dutt Foundation (1996-Present)
Life Member: Long Island India Association, NY

**Objectives:**

To unite and bring Telugus under one umbrella to be a proud and healthy Organization
To give incentive to Youth to participate and carry the torch.
To assist the Treasurer and make TANA financially sound and secure.

**My Motto for the new Millenium: "What I can do for TANA not what TANA can do for me"**

I request you to support and give me an opportunity to utilize my know-how and experience in banking and finance to make **TANA** a healthy organization.

DISCLAIMER NOTE: By publishing this paid advertisement, the editorial committee of TELUGU JYOTHI and the Board of trustees and members of THE TELUGU FINE ARTS SOCIETY neither supports nor recommends the contents of the advertisement. It is up to the individual reader to make his/her own judgement.

0401 PAID AD

# The 13th North America Telugu Conference

**June 29, 30, July 1, 2001**

Pennsylvania Convention Center, Philadelphia, P.A. USA
Mailing Address: Tana 2001,P.O.Box # 144, Chalfont, PA 18914-144
E-Mail: info@tana2001.net Fax #: 215-362-3806 Web page: www.tana2001.net

| | |
|---|---|
| PRESIDENT, TANA | |
| **Gangadhar Nadella** | (248) 333 - 0644 |
| CONFERENCE CONVENORS | |
| **Janardana Rao Allada** | (215) 362 - 3806 |
| | (215) 362 - 9182 |
| **Vijaysaradhi Kosaraju** | (215) 661 - 0595 |
| CONFERENCE COORDINATOR | |
| **Vijaya Rajkumar Guttha** | (610) 584 - 8108 |
| COMMITTEE CHAIR and CO-CHAIR PERSONS | |
| Accounting | |
| **Damodara Rao Gedala** | (856) 782 - 9881 |
| **Madanmohan Rao Inaganti** | (215) 393 - 8924 |
| Alumni / Re-union | |
| **Tribhuvankumar Pendurthi** | (610) 861 - 0062 |
| Arts & Crafts | |
| **Ajay Inaganti** | (610) 336 - 4826 |
| Audio & Visual | |
| **Kuppuswamy Rajkumar** | (610 776 - 7128 |
| Awards & Banquet | |
| **Radha Devi Allada** | (215) 362 - 9182 |
| **Kousalya Vaddempudi** | (215) 619 - 2884 |
| Business Meetings | |
| **Vaikunta Murty Gulivindala** | (718) 956 - 5973 |
| Commercial Exhibits | |
| **Ratna Kosaraju** | (215) 661 - 0595 |
| C.M.E. | |
| **Ramesh Parchuri** | (215) 699 - 8428 |
| Communications | |
| **Prativadi B Narayan** | (303) 466 - 7406 |
| Cultural & Decorations | |
| **Janardana RaoAllada** | (215) 362 - 3806 |
| **Damodara Rao Gedala** | (856) 782 - 9881 |
| **Saroja Sagaram** | (215) 699 - 6367 |
| **Krishnam Raju Vegesna** | (215) 361 - 0849 |
| Electronic Marketing | |
| **Srikanth Appalaraju** | (215) 428 - 1501 |
| **Prasad Potluri** | (412) 299 - 6397 |
| Finance | |
| **Vijaya Rajkumar Guttha** | (610) 584 - 8108 |
| **Vijayasaradhi Kosaraju** | (215) 661 - 0595 |
| Food | |
| **Ravi Veeravalli** | (215) 996 - 0789 |
| **Suneetha Vegesna** | (216) 361 - 8049 |
| Hospitality | |
| **Sudhakar Pavuluri** | (215) 699 - 0625 |
| **Janaki Rao** | (631) 754 - 0125 |
| Literary | |
| **Satyanarayana Appajosyula** | (908 688 - 4773 |
| Networking | |
| **Babu (Bob) Uppaluri** | (215) 946 - 4847 |
| Public Relations | |
| **Ravi Pattisam** | (610) 837 - 1026 |
| **Sridhar Kodela** | (972) 943 - 8483 |
| Registration | |
| **Durga Prasad Chalikonda** | (610) 867 - 8236 |
| **Apparao Vaddempudi** | (215) 619 - 2884 |
| Religion & Vedic Matters | |
| **Mrs.Prasada Rao Bhamidipaty** | (610) 678 - 7653 |
| **Ramana Kanumalla** | (610) 277 - 8955 |
| Social & Women Forum | |
| **Renuka Adiraju** | (215) 542 - 8596 |
| **Prabhavati Pippalla** | (301) 963 - 0295 |
| Security | |
| **Ram MohanV.Pasupuleti** | (215) 702 - 9678 |
| Souvenir | |
| **Kidambi Raghunath** | (732) 463 - 1220 |
| Transportation | |
| **Murali Krishna Pamidimukkala** | (201) 262 - 1658 |
| Venue | |
| **Raj Saraswati** | (610) 317 - 9450 |
| Youth, Young Adult Coordinator | |
| **Srinivas Kosaraju** | (215) 661 - 0595 |

DEAR TELUGU BROTHERS AND SISTERS:

Welcome to the 13th TANA Conference in the City of History and Tradition, Philadelphia (June 29-July 1, 2001) at the Pennsylvania Convention Center.

Here are some of the highlights, and there will be many more attractions.



**Honored guests from India confirmed to date**

*Chief Guest – Sri Ramoji Rao,*

*Guest of Honor – Sri Daggupati Ramanaidu,*

*Guest Speaker – Hon. Sri Krishnam Raju,*
*Minister of External Affairs.*

**Cultural Activities**
- *Melody and rhythms of Telugu music from the **well-known movie** and other singers*
- *Fun, laughter and excitement with a **Telugu Entertainment Combo package** with cine artists such as AVS, Hero Saikumar, Heroine Sanghavi, Heroine Maheshwari, Tanikella Bharani, Umamahesh, Mallikarjuna Rao, Sivaji Raj, Gundu Hanumantharao, Smt Srilakshmi and Smt Jhansi*
- *Current favorites among **Telugu Screen heroes and heroines - Hero Jagapathi Babu, Heroine Soundarya** will grace the occasion.*
- *Film music concert by famous cine playback singer **Smt. Chitra** supported by Padmasree orchestra*
- *Annamacharya Padakokila Srimati **Shobha Raju's** Musical Concert*
- *Unique art form of 'Ashtavadhanam" in all its glory by Sri **Garikipati Narasimha Rao***
- *Mesmerizing Kuchipudi dance ballet by NatyaKalaRatna **Pasumarthy Venkateswara Sarma** and troupe*
- *Well-coordinated Inaugural Program including Vedic chants, **folk and classical dances depicting Telugu festivals**, songs, and a banner parade from all the participating Telugu Associations from North America*

**Food Arrangements**
- *Mouth-watering menu of authentic **Andhra Pradesh delicacies***
- *Special setup to eliminate lines and provide a **relaxing environment***
- *Unique entertainment during meals*

**Special Activities that embellish our Indo-American Life**
- *Religious, Literary Programs, Arts & Crafts*
- *Continuing Medical Education (CME)*
- *Social and Women's forum*
- *Business Seminars*
- *Alumni meetings & reunions*
- *Youth Programs - Miss & Mr. TANA Pageants*

**Tourist Attractions of Philadelphia**
- *Birth place of the U.S. Constitution, Independence hall, Penn's Landing, Liberty Bell*
- *Franklin Science Museum, Betsy Ross, Longwood Gardens,*
- *River Cruise*

Get ready for the best TANA Conference ever. Remember the dates **June 29- July 1, 2001**. And **Philadelphia** is the place to be in for the exciting 13th TANA conference. Come with your family and friends to experience our cordiality and warm reception. ***Let us have the privilege of serving you.***

With best regards,

Janardana Rao Allada
TANA Conference Convenor

Vijaya Saradhi Kosaraju
TANA Conference Convenor

Vijay Rajkumar Guttha
TANA Conference Coordinator






## Enjoy Telugu Cultural and Youth Activities at 13th TANA Conference




The 13th TANA Conference organizers are working hard to arrange a **dynamite and memorable entertainment program** during the TANA conference from June 29 to July 1, 2001.

**Here are some of the highlights, and there will be many more attractions.**



### Inauguration

- ✓ *Special Invitation Song with active participation of children from all over the USA*
- ✓ *Vedic chanting and Lighting of the Lamp.*
- ✓ *Inaugural dance featuring folk and classical dances depicting Telugu festivals with the lyrics of Sri Sirivennela Sitarama Sastry.*
- ✓ *Banner parade representing various Telugu Associations of North America.*



### Music

- ✓ *Live Orchestra from India throughout the conference*
- ✓ *Prime time Musical Concert with melody and rhythms of Telugu music from the well-known singers*
- ✓ *Annamacharya Padakokila Srimati Shobha Raju's Musical Concert*
- ✓ *Special Closing songs by Srimati Vedavati Prabhakar and Sri G. V. Prabhakar*



### Enthralling Entertainment Package



- ✓ *Prime time Telugu Entertainment Combo with humorous skits, plays, jokes, dances and performances by the Telugu Film artists including AVS, Hero Saikumar, Heroine Sanghavi, Heroine Maheshwari, Mimicry Artist Umamahesh, Tanikella Bharani, Mallikarjuna Rao, Sivaji Raj, Gundu Hanumantharao, Smt Srilakshmi and Smt Jhansi.*
- ✓ *Graceful presence of current favorite Telugu screen heroes and heroines such as* ***Hero Jagapati Babu, Heroine Soundarya.***
- ✓ *Film music concert by famous cine playback singer* ***Smt.Chitra*** *supported by Padmasree orchestra*
- ✓ *Scintillating Kuchipudi dance ballet by NatyaKalaRatna Pasumarthy Venkateswara Sarma & troupe.*
- ✓ *Poems from the famous Pouranic and Folk song-dramas (e.g., Sri Krishna Rayabaram, Gayopaakhyanam and Chintamani)*



### Youth Programs



- ✓ *Scintillating Fashion Parade*
- ✓ *Miss and Mr. TANA Pageants*
- ✓ *Cruise the Delaware*
- ✓ *Take it the Max at Franklin Institute*



### Cultural Competitions



- ✓ *Participants from all over the USA*
- ✓ *Many categories such as Comedy Skits, Humorous Speeches, Dances, Songs, Devulapalli songs etc.*

For further information and updates, please check our website at www.tana2001.net or contact by e-mail: jana_allada@hotmail.com or Saradhik@aol.com or Rguttha@Samitra.com or RaviPattisam@cs.com We look forward to providing you with unforgettable entertainment.

**Come and enjoy our hospitality ... See you all in Philadelphia!**









# Come and enjoy our hospitality and have yourself a treat at 13th TANA Conference



The 13th TANA Conference organizers assure you for a comfortable stay during the TANA conference from June 29 to July 1, 2001.

**Here are some of the highlights,**



## Enjoy your stay at Philadelphia

- ✓ *The hospitality committee has so far reserved about 1300 rooms in the nearby hotels*
- ✓ *The Hospitality Committee assures the best Comforts during your stay to make it a memorable experience.*



## Transportation

- ✓ *Transportation between hotels and Convention Center is being provided.*
- ✓ *Additional busses are arranged during peak hours.*



## Have a treat by visiting the commercial exhibits area.

- ✓ *Reasonable rental rates depending on the size of the booth and type of services being sold/exhibited at the booth.*
- ✓ *Eye catching apparel with latest designs from the industry.*
- ✓ *Contemporary and modern jewelry designs.*
- ✓ *Get your latest videos and audio tapes at the commercial exhibits to enhance your library collection.*





## Meet the courtesy and services extended by our Public Relations

- ✓ *The committee expects about 10,000 people to attend amidst dignitaries from India and US*
- ✓ *Interested media personnel to cover the conference are requested to contact the committee.*
- ✓ *Details of the conferences were presented to members at local and other telugu association functions.*
- ✓ *The committee also distributed and posted information at various temples, business places.*
- ✓ *Reach the telugu community through electronic emails, display of slides at movie theatres, through regional telugu radio and TV stations.*
- ✓ *Sight Seeing at the place that Loves you back:*
- ✓ **IN PHILADELPHIA**



*Liberty Bell*
*Independence Hall*
*The Franklin Institute*
*Science Museum*
*Philadelphia Museum of Art*
*Reading Terminal*
*Longwood Gardens*
*Betsy Ross House*
*Penns Landing*
*Fairmont Park*



**AROUND PHILADELPHIA**

Statue of Liberty (New York)
World Trade Center (New York)
Empire State Building (New York)
White House (Washington DC)
Broadway (New York)
National Monuments (Washington DC)
National Aerospace Museum (Washington DC)
National Aquarium (Baltimore)
Atlantic City
Capital (Washington DC)
Central Park (New York)
Radio City Music Hall (New York)
Manhattan (New York)



## Be a part of Continuing Medical Education meeting.

- ✓ *Participants may receive CME credits*
- ✓ *Obtain latest and up-to-date information in the medical fields.*

For further information and updates, please check our website at www.tana2001.net or contact by e-mail: jana_allada@hotmail.com or SaradhiK@aol.com or Rguttha@Samitra.com We look forward to providing you with unforgettable entertainment at the 13th TANA conference.

**Have a memorable conference ... See you at the conference in Philadelphia!**







# Sri Gurubhyo Namaha

## Enjoy Spiritual encapsulation, Literary enrichment and Social enhancement at 13th TANA Conference - Religious, Literary and Awards Banquet Sessions

The 13th TANA Conference organizers are ardently working to arrange an inspiring, relevant and thought-provoking spiritual & literary activities, seminars and discussions during the TANA conference from June 29 to July 1, 2001.

**Of the many attractions which you can attend and participate are:**








### Spiritual encapsulation at the Religious Forum

- ✓ *Interactive youth sessions by Swami Dheerananda*
- ✓ *Lalitha Sahasranama Puja lead by Karunamayi Bhagavati Sri Sri Sri Vijayeswari*
- ✓ *Spiritual discourses and Interactive sessions with devotees by His holiness Viswa Yogi Viswamji Maharaj, from Guntur AP*
- ✓ *Youth forums and discussions of interest to youth in particular.*



### Social enhancement at Awards & Banquet

- ✓ *Recognition of your loved ones and friends for their outstanding contributions and accomplishments, excellence in their respective fields such as, but not limited to, Telugu Literature, Community Services, Science, Medicine, Engineering/Computer Science, Entrepreneurship, Political Leadership and performing arts.*
- ✓ *Spend the evening listening to the songs of yester years and of today with music provided by the Padmasree orchestra.*
- ✓ *Enjoy the mouth watering delicacies from Andhra Pradesh.*
- ✓ *Rejuvenate a fun filled evening amidst reunions and recognitions.*





### Literary enrichment at Literary Seminars.

- ✓ *"sveeya sAhitya vEdika" – a platform for the writers, poets and literary enthusiasts living in North America to present their own pieces of works.*
- ✓ *"Aa gatAniki swAgatam" – a presentation to highlight the works of the literary laurels from yester years - Aadi kavi Nannayya, Tikkanna and Yerrana to tht Kandukuri Veeresalingam, their style & presentation of writings in their respective fields.*
- ✓ *"Dwigunitavadhanam" by Sri Garikapati Narasimha Rao*
- ✓ *Literary discussions and forums such as:*
  - ➢ *"Geya vEdika" – impact of telugu literature in light and movie songs.*
  - ➢ *"Aadhunika kadhavEdika" – evolution of Telugu short stories during the last decade.*
  - ➢ *"Aadhunika kavita vEdika" – from poems to prose in telugu poetry*

For further information and updates, please check our website at www.tana2001.net or contact by e-mail: jana_Allada@hotmail.com or saradhik@aol.com or Rguttha@Samitra.com or RaviPattisam@cs.com
Join us for a memorable, fun filled and thought provoking events at the 13th TANA conference.

**Come, recollect and enrich your cultural heritage … Philadelphia, the place that loves you back!**



**Chandi Productions**

*Proudly Presents*




**The Master of the Bamboo Flute,**
**The Living Legend ...**

# G. S. Sachdev

**Tabla Accompaniment by**

## K. Prashant

## In a celebratory concert

## On the occasion of the release of a unique CD...

# "Thinking Tabla"

## By the Renowned Tabla Virtuoso



# K. Paramjyoti

## With a Tabla Duet- K. Paramjyoti & K. Prashant

*You are cordially invited to this admission free concert*

## Saturday, May 5, 2001 at 4:30 p.m.

**At Middlesex County Vocational Technical High School**
**112, Rues Lane, East Brunswick, N.J. 08816**

**Directions:**

1. GSP North or South, take exit to NJ Tpk South and follow 3 2. From 287 South take exit to Rt.1 South and follow 6
3. From NJ Tpk, take exit 9 to Rt. 18 South, make right on to Rues lane (Olive Garden) 4. The Technical High School is behind Macy's.
5. From 18 North, make a left onto Rues Lane through jug handle before Shell Gas station 6. From Rt. 1 N or S get onto Rt. 18 South and follow 3.

THIS EVENT IS CO-SPONSORED BY THE TELUGU FINE ARTS SOCEITY

**For more info: Ph: (732) 302-1063 or email to: thinking tabla@hotmail.com**

# Ravi Pattisam
## For TANA SECRETARY 2001-2003

Dear Telugu friends:

Namaskaram,

I am currently a resident of Allentown, Pennsylvania and an active member of Telugu Association of Greater Delaware Valley, PA. I have lived in Cleveland Ohio for almost a decade before moving here. Actively involved in TANA as Chairman for Public Relations Committee of TANA. It is with immense pleasure I would like to announce my candidacy to the office of Secretary for TANA for the year 2001-2003.

**Proudly served the following positions:**

- **President**, Telugu Association of Greater Cleveland, Ohio (1990-91),
- **Executive Member**, Federation of Indian Community Associations of NE Ohio, FICA (1992-93),
- **President**, Federation of Indian Community Associations of NE Ohio, FICA (1993-94),
- **Strategist - Asian Pacific Rim** at the Round Table Conference, Cleveland, Ohio (1993-94),
- **Vice-President** (1996-97) & **President**, 4A-Lucent, Allentown Chapter at Lucent Technologies Inc. (1997-98),
- **Vice-President**, 4A-Lucent, National level at Lucent Technologies Inc. (1998-2000),
- **Chairman**, Allentown Diversity Team, Lucent Technologies Inc. (1998-2000),
- **Chairman**, Public Relations Committee of TANA (1999-2001),
- **Chairperson**, Public Relations committee, $13^{th}$ North America Telugu Conference (2001).
- **As a fundraiser** solicited and contributed funds for various causes including the costs for a 3-year-old girl's heart surgery. Continuously supported the cultural, entertainment and charitable programs organized by local organizations like TAGDV, TLCA, TFAS and TANA.
- **Raised corporate sponsorships** to local Telugu association (TAGDV) to maintain and bring awareness of our culture and heritage from major corporations like Lucent Technologies.

**My vision and objectives for TANA:**

- **Enhance the current TANA activities by encouraging our youth and younger generation to get involved.**
- **Develop programs, to address specific issues pertaining to our youth and our young professionals.**
- **Bring awareness about the people of Indian origin to other ethnic communities through community service programs, local and national level participation, and scholarship aid; promote Indian history, culture and heritage awareness, etc.**
- **Work with other team members of TANA to achieve the goals and inspirations of preserving our culture and heritage for future generations.**
- **Create an environment to better coordinate TANA services with local and regional Telugu associations.**

Given an opportunity I can successfully work with team spirit and motivation to make TANA an association where members feel proud to be part. I request you to support my candidacy. Feel free to give me a call at 610-837-1026 or email me at RaviPattisam@cs.com

"The moment you commit and quit holding back, all sorts of unforeseen incidents, meetings and material assistance will rise up to help you. The simple act of commitment is a powerful magnet for help." Napoleon Hill

**DISCLAIMER NOTE: By publishing this paid advertisement, the editorial committee of TELUGU JYOTHI and the Board of trustees and members of THE TELUGU FINE ARTS SOCIETY neither supports nor recommends the contents of the advertisement. It is up to the individual reader to make his/her own judgement.**

# దేవవ్రతుని ప్రతిజ్ఞ

-- గురజాడ సత్యకుమారి Freemont, CA

"విశ్వం విష్ణుః వషట్కారో భూత భవ్యభవత్ప్రభుః భూతకృత్ భూత భృద్భావో భూతాత్మా భూతభావనః పూతాత్మా పరమాత్మాచ ముక్తానాం పరమాగతిః" ఆయాసంతో, ఆనందంతో ఆలోచనతో ఒక్క క్షణం ఆగాడు దేవవ్రతుడు. గంగాశంతనుల పుత్రుడు. భీషణము (భీష్మము) అయిన ప్రతిజ్ఞ చేశాడు కనుక భీష్ముడుగా ప్రఖ్యాతిచెందాడు. అతనిని దేవవ్రతుడుగా అందరూ మరచిపోయారు. అసలు ప్రతిజ్ఞ చేసినది భీష్ముడు కాదు, దేవవ్రతుడు. ప్రతిజ్ఞానామమే నిజనామమైంది. ఈ భీష్మప్రతిజ్ఞ కారణంగా అతను జీవితంలో ఎన్నో కోల్పోయాడు. ఎంతటి బాధలకు, వ్యధలకు, అవమానాలకు, అపనిందలకు గురిఅయినాడో తెలియజేస్తుంది అతని ఆత్మ విమర్శ. భీష్మ ప్రతిజ్ఞ కారణంగానే పవిత్ర జీవితంతో, జీవితమే ఒక తపస్సుగా, సాధనగా గడిపి పరమాత్ముని స్తుతిస్తూ అతని ఎదుటే ప్రాణాలు వదలి శాపవిముక్తుడైనాడు. మానవ జీవితం లభించినందుకు దానిని పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకున్నాడు. అంపశయ్య మీద పడక పంచాగ్నుల మధ్య తపస్సులాగా శ్రీ మహావిష్ణువును స్తుతిస్తున్నాడు, జీవన్ముక్తుడు.

"ముక్తానాం పరమాగతిః" ముక్తులకు ఆ పరమాత్ముడు. ముక్తియనగా మోక్షం. దానికయ్యే తపస్సు చేస్తారు ఋషులు. తపిస్తారు జ్ఞానులు. ఆ మోక్షానికి కూడా పైవాడు పరమాత్మ. ఆ పరమాత్మయే శ్రీకృష్ణుడుగా తన చివరి క్షణాలలో ఎదుట వచ్చి నిలిచాడు. అర్జునుని ద్వారా అంపశయ్యనమర్చాడు. ఈ సంసారమే ఒక అంపశయ్యగా భావించి విసర్జించి జీవన్ముక్తుడిగా రోజులు గడిపిన తనకు .....

'ఆగు దేవవ్రతా ! నీవు జీవన్ముక్తుడివేనా ? ఒక్కసారి సింహావలోకనం చేసుకో. ముక్తి, బంధవిముక్తి నీకు ఎప్పుడైనా లభించిందా ? నీవు స్వతంత్రుడివేనా ?' ప్రశ్నించింది భీష్మునిలోని వివేచనా శక్తి.

"నేను స్వతంత్రుడ్నెందుకు కాదు? నాకే బాదరబందీలు, సంసారలంపటాలు రాజ్యాధికార కాంక్షలు ఏవీ లేవే" అన్నాడు భీష్ముడు.

"ఏవీ లేవు అని నిన్ను నీవు మభ్య పెట్టుకుంటున్నావు. కొందఱికి కొన్నే వుంటాయి. ఏవీ లేవు అనుకున్న నీకు అన్నీ లంపటాలే. అష్టవసువులలో ఒకడివైన నీవు వశిష్ఠుని నందినీ ధేనువును పట్టుకొచ్చిన అహంకారం (బలదర్పం) కారణంగా మహర్షి శాపానికిగురై మానవజన్మయనే లంపటంలో చిక్కుకున్నావు. నీకు సహాయం చేసిన కారణంగా మిగిలిన ఏడుగురికి కూడా శాపం సంక్రమించింది. తల్లి అనుగ్రహంచేత జన్మించిన వెంటనే గంగలో విడువబడి శాపవిముక్తులైనారు.

"నేను కూడా మా అన్నలాగా నన్ను కూడా గంగపాలు చేయమని కన్నతల్లి గంగను కోరాను."

"అయినా నీ కోరిక నెరవేరలేదు. కన్న తండ్రి ప్రేమ నీకు మళ్ళీ నీకు బంధన మయింది. రాజకుటుంబంలో జీవించక తప్పలేదు." అంది విమర్శనాశక్తి.

"తండ్రి ప్రేమ నన్ను రాజకుమారుడ్నిగా వుంచినా, తల్లి క్రమశిక్షణ నన్ను పరశురామగురువర్యుల శిష్యరికంలో మహావీరునిగా తీర్చిదిద్దబడేట్లుగా చేసింది. నా రాచపుట్టుకకు మెరుగులు దిద్దింది.

"గాంగేయా! ముమ్మారులు అవనియంతా చుట్టి నిక్షాత్రం చేసిన బ్రాహ్మీ మూర్తిలోని శౌర్యం, పట్టుదల కూడా నీకు శిష్యరికపు వారసత్వంగా వచ్చాయి. అవే నీచేత భీష్మ ప్రతిజ్ఞ చేయించాయి. నీ మెడకు మొట్టమొదటి వుచ్చు బిగించాయి. ఆనాడు నీవు నీ తండ్రి కోరిక తీరుస్తున్నాననే గర్వంతో చేసిన ప్రతిజ్ఞ ఈనాడు ఇంతటి మహాయుద్ధానికి, మారణ హోమానికి నాంది పలికింది' కోపం బాధమిళిత స్వరంతో అంది విమర్శనాశక్తి.

శంతనుడు, సత్యవతిని కోరినపుడు, తన పుత్రికకు కలిగే సంతనమే రాజులు కావాలని షర్తు పెట్టాడు దాసరాజు. పెద్దకొడుకు దేవవ్రతుడుండగా సత్యవతి సంతానానికి రాజ్యాధికారం ఇవ్వడానికి శంతనుడు అంగీకరించలేకపోయాడు. అలాగని సత్యవతిని దూరం చేసుకోలేకపోయాడు. మధన పడ్తున్న శంతనుడ్ని తన ప్రతిజ్ఞ సంతోష పెట్టినట్లుగా భావించాడు దేవవ్రతుడు. తండ్రి సంతోషం తనయుని దుఃఖానికి కారణమైంది. అది దుఃఖంగా అంగీకరించలేదు దేవవ్రతుని మనస్సు.

"తల్లి ప్రేమకు దూరమైన నన్ను జనకుని యెడల నాకుగల గౌరవం చేత ఆ విధంగా ప్రతిజ్ఞ చేయించింది. నన్ను ఆ జీవనం బ్రహ్మచారిగా వుండి, ఎవరి యెడలా పక్షపాతవైఖరి చూపకుండా వుండే అవకాశమిచ్చింది." తన ప్రతిజ్ఞను సమర్థించుకున్నాడు.

"బ్రహ్మచారిగా ఉండటానికి నిశ్చయించిన నీవు కాశీ రాజకుమార్తెలు అంబ, అంబికా, అంబాలికలను స్వయంవర మంటపం నుండి గెలిచి తీసుకొని వచ్చి మహాపరాధం చేశావు గుర్తుందా ?" ఎత్తి పొడిచింది విమర్శనాశక్తి.

"అది నా పరాక్రమానికి పరీక్ష" సమర్థించుకున్నాడు భీష్ముడు.

"క్షత్రియ పరాక్రమం, స్వయంవరంలో రాజకుమార్తెలచేత వరింపబడి వివాహమాడటంలో వుంది కాని, వారిని తమ్ములకు కట్టబెట్టడంలో లేదు. నీ తమ్ములు చిత్రాంగద, విచిత్రవీర్యులు కూడా పరాక్రమవంతులేకదా! వారినే స్వయంవరానికెందుకు పంపలేదు. అంతేకాక అంబ నీకారణంగా మహారాణి స్థానాన్ని కోల్పోయింది. ఆమె శాల్యుడ్ని ప్రేమించింది. నీవు తీసుకొచ్చిన కారణంగా శాల్యుడామెను నిరాకరించాడు. ఆమెను భయభ్రాంతను చేసిన మహాపాపమే నీ అంపశయ్యలోని ములుకులై గుచ్చుకుంటున్నాయి."

"అంబకు తను కోరిన వారిని వివాహం చేసుకునే స్వాతంత్ర్యం ఇచ్చి స్త్రీ గౌరవానికి విలువ ఇచ్చాను." సమర్థన ద్యోతకమైంది. భీష్ముని సమాధానంలో.

"అంబిక, అంబాలికలకు దేవర న్యాయంగా సంతానం కలిగే అవకాశం ఇమ్మని నీతల్లి సత్యవతి, కోరినపుడు తిరస్కరించావే అప్పుడు ఆ గౌరవం గుర్తుకురాలేదా? గత్యంతరం లేని సత్యవతి తనకు, పరాశరునికి కల్గిన వ్యాసుని అంబిక అంబాలికలకు సంతాన ప్రాప్తి కలుగజేయమని కోరింది. వ్యాసుని ఋషివేషం చూసి భయపడిన వారికి ధృతరాష్ట్రుడు. పాండురాజు జన్మించారు. ఒకరు పుట్టుగుడ్డి, మరియొకరికి పాండువర్ణం. ఈ అనారోగ్య సంతానానికి నీవే బాధ్యుడవు. ఆ బాధ్యతారాహిత్యమే నిన్నీనాడు ఏకాకిని చేశాయి." గతం గుర్తుచేసింది వివేకం.

"వారి అసమర్థతకు నేను అండగా నిలిచి అన్ని వేళలా హస్తినాపుర మహా సామ్రాజ్యాన్ని కంటికిరెప్పలా కాపాడుతూ వచ్చాను"

"తండ్రి బాధ్యత, ప్రేమ యెరుగని నీవు రాజ్యాన్ని రక్షిస్తున్నానని తలపోశావేకాని కౌరవ, పాండవ రాజకుమారులలో రగులుతున్న జ్ఞాతి ద్వేషాన్ని పోగొట్టలేకపోయావు."

"ఏ జ్ఞాతులైనా రాజ్యకాంక్ష పొనంతవరకు తగూలాడటం సహజమే కదా"

"ఆ రాజ్య కాంక్షయే నీలో ఒక మూల మిణుకు మిణుకుమంటూ హస్తినాపుర రాజ్యాన్ని వదలనీయకుండా చేసింది. శారీరక సుఖం, పితామహ పదవీ వ్యామోహం, పాండవులతో ఇంద్రప్రస్థం పోనివ్వకుండా చేసింది. అవునా" ఎత్తి పొడుపు.

"పాండవులు మహావీరులు. పర్వతాలను కూడా సమతలం చేయగలవారు. అరణ్యాలను పట్టణాలుగా మార్చగల శక్తిమంతులు. ధర్మమూర్తులు .... .... .... "ఆగాగు. ధర్మకంకణబద్ధుడనని నీవు, వారిని జూదమాడుట తగదని బుద్ధి చెప్పలేకపోయావేమి? ఆ వీరులను యుద్ధంలో ఓడించడం కష్టమని భావన చేశావా?"

"కౌరవులు, పాండవులు ఇద్దరూ నాకు రెండు కండ్లు, వారిలో ఎవరు కష్టపడినా నేను సహించలేను."

"రెండు కండ్లలో ఒక కన్ను లాక్షాగృహంలో దహనమైనపుడు, దాసి పుత్రుడు విదురుని మాత్రమైనా నీవు దురాలోచన చేయలేకపోయావా? ఇదేనా నీ మంత్రాంగం?

"విదురుడు దాసిపుత్రుడే కాదు మంత్రి కూడాను. మంత్రాంగమతని ఉద్యోగధర్మం."

"మంత్రాంగం విదురుని ఉద్యోగధర్మం కావచ్చు. నిండు సభలో ఇంటి కోడలు ద్రౌపది వలువలు విప్పి అవమానించినపుడు విదురుడు మానవత్వంతో ఎదురించాడు. అప్పుడు నీలో మానవత్వం, మనుమరాలిపై ప్రేమాభిమానం మృగ్యమైనాయా?"

"భార్యను జూదంలో పణంగా పెట్టడం, ఆమెను రక్షించుకోలేకపోవడం భర్తల అసమర్థత. అందులోనా పాపం ఏమీలేదు." సమర్థించుకున్నాడు పితామహుడు.

"ధృతరాష్ట్రుడు గుడ్డివాడు. దుర్యోధనుడు వాచాలుడు. ద్రోణ కృపులు గురువులు. రాజ్యభారమంతా నీ భుజస్కంధాలపై వుంది. రాజ్యోద్యోగులు నీ కనుసన్నలలో మెలిగారు. ఆ అధికారదర్పం వదులుకోవడం నీకు ఇష్టంలేదు. పాండవులు నీ ఎదురుగా ఉంటే వారి శౌర్యపరాక్రమాల ముందు నీ అధికారం సాగదు. అందువలన మాయా జూదం జరుగుతున్నా చూడనట్లు నటించావు.

"ఇది చాలా అన్యాయం నాలోలేని రాజ్యవ్యామోహాన్ని నాకు అంటగట్టాలని చూస్తున్నావు. "రాజ్యవ్యామోహం లేనివాడివి ఉత్తర గోగ్రహణ సమయంలో కౌరవులతో అమాయకుడైన విరాటరాజుపై యుద్ధానికి ఎందుకు వెళ్ళావు? విరాటునికి కుడి భుజంలాటి వాడు, దక్షుడు, బావమరది, సింహబలుడు కీచకుని మరణవార్త నీలో ఏవో ఆశలు రేపింది కాబోలు.

"కాదు కాదు! పాండవులు 14 సంవత్సరాల వనవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం నిర్విఘ్నంగా ముగించారని కౌరవులకు నిరూపించడానికి మాత్రమే వెళ్ళాను" అన్నాడు భీష్ముడు.

"అర్జునుని సమ్మోహనాస్త్రానికి నీవు నిద్రనటించావు కదా! వచ్చినది అర్జునుడవునో కాదో తెలుసుకోవడానికా? లేక సూతకర్ణునిచేతిలో పాండవులు మరణిస్తారేమోనని భయమా ? ఆఘట్టంలో ఒక అర్జునుని చేతిలో కౌరవ మహాసైన్యం పరాజయం పొంది వెనుకకు మళ్లారు. నీవు ఏమీ చేయలేకపోయావు. యుద్ధానికి రాయబారాలు జరుగుతున్నప్పుడు శ్రీకృష్ణుడు విశ్వరూపం చూపించగా ఆ మహాతేజస్సును చూస్తూ భక్తితో కళ్ళు మూసుకొని నీ ధర్మాన్నే మరచినట్లున్నావు. యుద్ధ సన్నాహాలు జరుగుతున్నపుడు ఎవరి పక్షంలోను చేరి యుద్ధం చేయడానికి ఇష్టపడని విదురుడు బలరాముడు (బలరాముడు దుర్యోధన పక్షపాతి అయినపప్పటికీ) యాత్రల నెపంతో వెళ్ళిపోయారు. నీవు కూడా వెళ్ళలేకపోయావా?"

"యుద్ధం క్షాత్రధర్మం. యుద్ధం చేయడానికి భయపడి వెళ్ళిపోవడం పౌరుషహీనం." క్షాత్రపౌరుషం బుసలు కొట్టింది భీష్మునిలో.

"నీ క్షాత్రధర్మం నిలబెట్టుకోవడానికి పదిరోజుల యుద్ధంలో ఎందరు, అతిరథులను, మహారథులను బలిచేశావో తెలుసా? క్షాత్ర పౌరుష ప్రదర్శనకు రెండు మూడు రోజులు చాలవా? ఇచ్ఛామరణం కలవాడివి అన్ని రోజులు యుద్ధం చేయడానికి నీమనస్సెల్లా అంగీకరించిందయ్యా" పౌరుషంతో విర్రవీగే భీష్ముని దెబ్బతీసింది.

"ఉప్పుతిన్నపుడు యజమాని రుణం తీర్చుకోవడం ప్రతి యోధుని ధర్మం"

"రాజ్యార్హత లేని గుడ్డివాడు నీకు యజమానెలా అయ్యాడు. దుర్యోధనుడు యువరాజు కావడానికి కనీసార్హతలు కూడా లేనివాడు. నీకు రాజెలా అయ్యాడు. వారందరు నీకన్నా చిన్నవాళ్ళు. నీవే రాజువయి వుంటే వారికే అధికారాలూ వుండేవికావు కదా."

"రాజ్యం చేయనని ప్రతిజ్ఞ చేసిన నేను రాజునెలా అవుతాను." సణిగాడు భీష్ముడు.

"వీరాధివీరుడు, ఒక్కడే అనేక పర్యాయములు కౌరవసైన్యాన్ని ఎదుర్కొన్నవాడు, కౌరవులను గంధర్వుల బారినుండి రక్షించినవాడు. నారాయణుని సారధిగా చేసుకున్న నరుడు. అంతటివాడు నీకు మనుమడు, నీకు సమవుజ్జి. అతనితో కలపడం నీవు గొప్పతనంగా భావించావు కాబోలు, వచ్చి అడిగితేకాని నీ మరణ రహస్యం చెప్పలేదు. నీవు రణభూమిలోవున్నంతవరకూ కర్ణుడు యుద్ధం చేయకూడదని నియమం ఎందుకు పెట్టావు? కర్ణుడంటే నీకు ఆరంభం నుండి ఈర్ష్యయే. నీ మనుమడ్ని ఎదుర్కొనగలవాడు ఒక్క కర్ణుడేయని నీకు తెలుసు. కర్ణునిచేతిలో అర్జునుని వోటమి నీవు భరించలేవు. నీ అంతటివాడయిన అర్జునునితో నీవే పోరాడాలి. అతనిని నీవు చంపడమో (పాపంశమించుగాక.) అతని చేతిలో నీవు మరణించడమో జరగాలి. కాని మరెవ్వరూ మధ్యలో రాకూడదు. అదీ నీ కోరిక. ఆ సమయం వచ్చే వరకు నరనారాయణులను రెచ్చగొడ్తూ యుద్ధం చేశావు. అస్త్రం పట్టనని ప్రతిన చేసిన శ్రీకృష్ణునితో చక్రం పట్టించానని మురిసిపోతున్నావుకదూ" యుద్ధ చక్రాన్ని ఒక్కసారి కళ్ళముందరకు తెచ్చింది వివేకశక్తి.

"కౌరవవంశానికే మకుటం లాంటి వాడిని. మకుటంలేని మహారాజును. అవతార మూర్తి పరశురాముని శిష్యుడ్ని. త్రిపథగామి గంగపుత్రుడిని. ఆజీవన బ్రహ్మచారిని. అందరిచేతా పితామహుడిగా కీర్తింపబడిన ధర్మమూర్తిని. ఏకచ్ఛత్రాధిపతిగా యావద్భూమండలాన్నేలగల సమర్థుడ్ని, శౌర్యం. వీర్యం. ధైర్యం, సాధన, బుద్ధి, యశస్సు, జ్ఞానం, అన్నీ కలిగివుండి రాజ్యాన్ని తృణంలా విసర్జించి విరాగిగా ఎందుకు జీవించివున్నానో తెలుసా! జీవితమే ఒక తపస్సుగా ఎందుకు గడిపానో తెలుసా? ఈ క్షణంకోసమే. నా తపస్సు సిద్ధించిన క్షణం కోసమే.

సీ॥ కుప్పించి యెగసినఁ గుండలంబులఁ గాంతి
గగనభాగ మెల్లఁ గప్పికొనఁగ
నుఱికిన నోర్వక యుదరంబులోనున్న
జగములవ్రేఁగున జగతిగదలఁ
జక్రంబుఁ జేపట్టి చనుదెంచురయమునఁ
బైనున్న పచ్చని పటముజాఱ
నమ్మితి నాలావు నగుఁబాటుసేయక
మన్నింపుమని క్రీడి మఱలఁదిగువఁ

తే॥ గరికి లంఘించు సింహంబు కరణి మెఱసి
నేఁడు భీష్మునిఁ జంపుదునిన్నుఁ గాతు
విడువుమర్జున! యనుచు మద్విశిఖవృష్టిఁ
దెరలి చనుదెంచు దేవుండు దిక్కునాకు॥

ఆ మనోహర మూర్తిని చూడటానికే, ఆ నీలమేఘశ్యాముని. ఆ లీలానాటక సూత్రధారిని పార్థసారథిగా చూడటానికే, ఆ గోపాలుడు ఆవుల మందలను కాయడమే కాక, చెర్నాకోల పట్టుకొని, పార్థసారధిగారు గుఱ్ఱాలనదిలిస్తూ కసాయివాడిలా మహావీరులను (అర్జునుని) బీభత్సునితో పూచకోత కోయిస్తూ

వుంటే చూడటానికే ఆ చక్రం మొన నా ప్రాణాలు కూడా తీస్తుందని మురిసిపోయాను. ఆ పద్మనేత్రాల నుండి వెలువడే నిప్పురవ్వలు నన్ను మసి చేస్తాయని ఆనందించాను. కాని నన్ను క్షతగాత్రుని చేస్తాయని ఊహించలేదు.

బాల్యంలో తండ్రి ప్రేమకు నోచుకోలేదు. కౌమారంలో తల్లి మమకారానికి దూరమయ్యాను. యవ్వనమంతా అడవికాచిన వెన్నెలయింది. నన్ను ప్రేమించే పిల్లలున్నా తండ్రి మమకారం పంచలేకపోయాను. మనుమలతో ఎప్పుడూ ముద్దు ముచ్చటలు చూడలేకపోయాను. వారి మధ్య రగిలే విద్వేషాలతో నా మనస్సు దహించుకుపోతూ వుండేది. నేను నిష్పక్షపాతినయినప్పటికీ పాండవ పక్షపాతిగా దూషింపబడ్డాను, కాని పాండవులతో పంచుకోలేకపోయాను. ఇన్ని అవమానాలు, అపనిందలు అసంతృప్తి భరించింది నా తుదిశ్వాస ఆ ప్రేమావతారమూర్తి పాదాలవద్ద వదలాలనే" అలసిపోయి ఆయాసంతో కళ్ళు మూసుకున్నాడు భీష్ముడు.

పకపక నవ్వుతూ కళ్ళు తెరిచింది విమర్శనాశక్తి "దుర్యోధనుడు, పాండవులకు ఐదూళ్ళేకాదు. సూదిమోపినంత స్థలం కూడా ఇవ్వనని నిండు పేరోలగంలో గట్టిగా చెప్పినపుడు నీ బాహుబలంచేత కౌరవులను, దుర్యోధనుడు వారి సమూహాన్ని ఓడించి అరణ్యాలకు పంపి పాండవులకు ధర్మపట్టంకట్టి, నల్లనయ్య పాదాలవద్ద నీ ప్రాణాలు వదలవలసింది" కర్తవ్యం అదీ.

"నీవు నన్ను దోషిగా నిలబెడ్తున్నావుగానీ "యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతి భారత" అని ఉద్ఘాటిస్తూ అవతారమెత్తిన ఆనందఘనుడు అలా చేయనిస్తాడా? నేను, అభిమన్యుడు జీవించివుంటే మమ్మల్ని ఎవ్వరూ ఎదిరించలేరని, తానే తిరిగి అవతరించాలని భావించిన ఈ జగన్నాటక సూత్రధారి, తాను అస్త్రం పట్టడు కనుక, అర్జునుడ్ని దూరంగా తీసుకొని పోయి అభిమన్యుడ్ని, అర్జునునిచేత నన్ను నిస్సహాయులను చేసి నవ్వుతున్నవాడిని, ఆ చిరునవ్వుతోనే లోకాలను నడిపించే ముగ్ధదరహాస మూర్తిని నేను భౌతికంగా చూస్తున్నాను. అహంకారం వదులకొని జ్ఞానం నేత్రంతో నీవు కూడా చూడు.

మానవ జన్మయే పాపపుణ్యాల మిశ్రమం. నేను ఎన్నో పాపాలు చేసి ఉండవచ్చు. ఒక్కసారి ఆ వాసుదేవుడు చక్రంపట్టి నన్ను చంపడానికి దూసుకు వస్తుంటే, ఆ పద ఘట్టనవేళ రేగిన ధూళిలో నా పాపాలన్నీ మాసిపోయాయి. గోధూళివేళ గోవులను ఇండ్లకు మళ్ళిస్తూ నిలుచున్న వ్యత్యస్థ పాదారవిందమూర్తి మురళీ నాదంలో నా పుణ్యాలు కూడా కరిగిపోయాయి. ఆ సర్వసాక్షికెదురుగా చేతులు జోడించాను సాక్షినై. ఆ యుద్ధానికి నేను సాక్షిని. నా జీవితానికే నేను సాక్షిని. నేను దైవమే వ్రతంగాగలవాడిని. నిజంగా దేవవ్రతుడ్ని. ఇదే నా ప్రతిజ్ఞ "అహంబ్రహ్మాస్మి".

వాసనాద్వాసుదేవస్య వాసితం భువనత్రయమ్  
సర్వభూత నివాసోసి శ్రీ వాసుదేవ నమోస్తుతే"

ఓం తత్సత్.

---

## PENN HILLS!

Bulusu Lakshman, Edison, NJ

Behold !  
The Penn hills on looking the sky  
Strike green in solitude.  
The temple – an all-in-white icon of divinity  
Reflects the green back onto the hills.  
One God, One Power, One Hand  
One Hill, One White amidst One Green  
To match the audacity of the Seven Hills! ✱

## The Powerful Wizard

By Vivek C. Angara

It was long after midnight and I was still doing my report on animals! I really did not even write a word! I lost the animal book my parents got me! I was getting a few facts back in my head when I saw a shining white light through my window. I looked outside and saw an old man with a beard so long, it touched the floor! Then the old man caught a rabbit, stabbed it with a stick, waved his hand over the dead rabbit, and changed it into a scorpion! Then the old man waved his hand over the scorpion and transformed it to a live rabbit again! Then he let the rabbit go and walked away. I followed him into the darkness and suddenly, he turned around and saw me! I wanted to run back to my room, but for some strange reason, I did not budge. The old man gave me a weird smile and said, "You are perfect! Do you want to be my apprentice?" I said, " Well, I would love to go with you if it's okay with my parents."

The old man said, "Parents smarents! You are going to go to a world of magic! I am the king of that world because I am the most powerful wizard there!" I was in a tough situation here. Should I go with him and get in trouble with my mom, or should I go with him and never come back to experience his magical world? I finally made a decision. I said, "Ok, I'll go with you!" The wizard said, "Great! Ready? Here we go!"

I was surrounded by colors and animals. Was this the magical world the wizard was talking about? Seemed like same old Earth to me. But it wasn't! Whenever I got hurt people came and tried to heal the spot where I got hurt! I even got to use special potions and spells! I said to myself, "This place rocks!" One day I made a potion that would make people invincible. The wizard ordered me to give him the potion. So I gave it to him. However, the moment he drank the potion, he tried to kill me! I asked him, "What are you doing?" The wizard said, " I never really liked you! I made you make all these spells and potions for me! Not you!" Then the other wizards told me, "Here, take this sword! If you point it at an object, it will send a blast and it will destroy the object!" So saying they gave me a sword. I pointed the sword at the wizard and the sword sent a blast. However, the wizard sent a blast and his blast destroyed my blast and his blast kept coming toward me! I ran behind a rock, but his blast destroyed the rock! I had to run somewhere else. The wizard followed me, but tripped over a rock. I ran toward him and sent a blast and my blast destroyed him! The other wizards gave me a flying carpet so I could go back home. When I reached the entrance of my house, I noticed a hole right at the entrance. It was small enough for me to jump over. So I got off the flying carpet, took a few steps back, ran, and tried to jump over the hole. However, when I was above the middle of the hole, the size of the hole increased and I fell in! Then I saw the evil wizard running toward me! I forgot he drank the potion of invincibility! Uh-oh! ✱

The Carnatic Music Association

of North America, Inc.

www.cmana.org

# CMANA celebrates its *SILVER JUBILEE*
# GALA THREE-DAY MUSIC FESTIVAL

**Admission is Free to all Concerts**

**May 26, 27 and 28, 2001 (Memorial Day Weekend)**
**<u>All-day</u> events will be held at:**

**Marlboro High School, Marlboro, NJ**

| | | |
|---|---|---|
| **Saturday May 26** | | |
| | 2.00 p.m. | Silver Jubilee - Inaugural Function |
| | 3:00 p.m. | Kadri Gopalnath – Saxophone |
| | 7:00 p.m. | T V Sankaranarayanan – Vocal |
| **Sunday May 27** | | |
| | 10:00 a.m. | N Ramani – Flute |
| | 1.30 p.m. | R Vedavalli - Lec-dem |
| | 3:00 p.m. | A Kanyakumari - Vadhya Vrindha |
| | 6:30 p.m. | Sudha Raghunathan – Vocal |
| **Monday May 28** | | |
| | 10:00 a.m. | M S Sheela - Vocal |
| | 1.30 p.m. | R Vedavalli - Lec-dem |
| | 3:00 p.m. | P Unnikrishnan – Vocal |
| | 6:00 p.m. | T N Seshagopalan - Vocal |

0401 PAID AD

**FOR INFORMATION CONTACT:**


T. V. Krishna
973-927-1662
S. Sowrirajan
732-972-4303
M. K. Anantharaman
732-821-7312
Prakash Rao
908-928-9719

Asha Janardhan
908-322-8750
G.S. Subbiah
845-638-4841
K. Thanabalasingam
732-821-5706
Sreenath Krishnamurthy
973-328-0544

Y. Chandramouli
732-432-9663
A. Chidambaram
609-275-5786
A. Sankar Narayanan
908-222-3474


**DIRECTIONS TO MARLBORO HIGH SCHOOL, MARLBORO, NJ:**

**NJ Turnpike:**

Take Exit 9 off NJ Turnpike (South or North ).
After the tolls, Take Rt. 18 south all the way upto exit for Rt 520.
At the end of the exit ramp proceed to stop sign and turn left onto Rt 520 East.
Follow Rt 520 until ( the fourth) traffic light where you will intersect Rt 79.
Turn right onto Rt 79 and the School is located on the right after a shopping center.

**Garden State Parkway North:**

Take exit 105 to Rt 18 North.
Then take exit for Rt 79 North. Marlboro High school is located on the left.

**Garden State Parkway South:**

Take exit 123 to Rt 9 South. Go 8.1 miles. Take exit for Rt. 18 South
follow directions posted from Rt.18 south. . .

**Limited selection of food / snacks available in the cafeteria throughout the day.**

**CMANA members will get preferential seating**

**Donations (tax-deductible) are highly appreciated to support the cause of music**

CMANA membership forms are available at www.cmana.org
Please make checks payable to: CMANA
Mailing Address:
CMANA
79 Rockwell Circle
Marlboro, NJ 07746

**For Hotel accommodation Contact:**

Days Inn
4089 Hwy 9
Freehold,NJ
(732) 462-3450

Hepburn House B&B
15 Monument St.
Freehold,NJ
(732) 462-7696

Colts Neck Inn
#6 Rt.537 West
Colts Neck,NJ
(732) 409-1200

0401 PAID AD

Kalanjali School of Dance

(An academy of Indian Classical Dance)

**Classes offered in Bharatanatyam, Kuchipudi Styles**

By

Smt. Sudha Devulapalli

Weekdays & Weekends

At Kendall Park & Edison

(732) 398-0849

Registration is now going on for beginners and advanced levels

శ్రీమతి దేవులపల్లి సుధ గారిచే

భరత నాట్యం, కూచిపూడి పద్దతులలో నృత్య శిక్షణ

కెండెల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీలలో





All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9

Englishtown, NJ 07726

(732) 431-2622



Lakshmi Nandiwada

M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9

Englishtown, NJ 07726

**(732) 431-0505**

Office hours by appointment

Most Insurances Accepted



Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine Gastroenterology

24 Plaza 9

Englishtown, NJ 07726

**(732) 625-0210**

267 Hobart Street

Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227

Old Bridge, NJ 08857

Participation in most local hospitals

Office hours by appointment

Most Insurances Accepted

# శ్యామశాస్త్రి కృతులు - భావరాగ తాళరీతులు

-- శ్రీమతి ద్వారం వి. జె. లక్ష్మి
తిరుపతి

'నాహం వసామి వైకుంఠే నయోగి హృదయే రవౌ
మద్భక్తా యత్ర గాయన్తి తత్ర తిష్ఠామి నారదా!'

-- 'వైకుంఠంలోనూ, మునుల హృదయాల్లోనూ, సూర్యుని యందుకాక నా భక్తులు ఎక్కడైతే, నా గురించి కీర్తనం చేస్తుంటారో అక్కడే నేను నివసించి ఉంటాను నారదా!' అన్న శ్రీమన్నారాయణుని వాక్కులు సంగీత ప్రశస్తిని సుస్పష్టంగా చెబుతున్నాయి.

భారతీయ సంగీతం ప్రపంచదేశాల సంగీత పద్ధతులన్నింటిలో తలమానికమైన రత్నం వంటిది. ఇటువంటి భారతీయ సంగీత ఔన్నత్యానికి కారణాలు ప్రధానంగా నాలుగు. మొదటి కారణం దైవదత్తమైన సంగీతమే మోక్షసాధనకు, భగవంతుణ్ణి చేరడానికి అతి దగ్గరైన మార్గమనే పవిత్రభావం. రెండవకారణం మన భారతీయ సంగీతంలో అత్యంత ప్రత్యేక స్థానం కలిగిన 'మనోధర్మ సంగీత శాఖ'. ఇది గొప్పగా అభివృద్ధిచెంది, కల్పనకు, మనో వికాసానికి, జ్ఞానదృష్టికీ ప్రాముఖ్యతనివ్వటం. ఇక మూడవకారణం పరమభక్తాగ్రేసరులూ, దైవాంశ సంభూతులూ ఐన వాగ్గేయ కారులెందరో వారి వారి రచనలనే నిధి నిక్షేపాలను సమకూర్చడం -- తద్వారా తరగని ఈ సంపదతో మన సంగీత ఖజానా నిండి యుండడం. చివరి కారణం మన సంగీత విద్య కళగానూ, శాస్త్రంగానూ కూడా (music both as an art and a science) శుద్ధమైన, ఆసక్తికరమైన విషయాలను కలిగి యుండడం.

వాచంగేయంచకురుతే యస్సవాగ్గేయకారకః ॥

ఉత్తమమైన సంగీత, సాహిత్యాలతో సంగీత రచనలు కావించి, ఆ చంద్రతారార్కం నిలిచిపోయిన వాగ్గేయకారులలో ప్రథమ స్థానం ముగ్గురికి లభించింది. వీరే శ్రీ త్యాగరాజస్వామి, శ్రీ ముత్తుస్వామి దీక్షితర్, శ్రీ శ్యామశాస్త్రి. 'సంగీత త్రిమూర్తులు' 'musical Trinity' గా సుప్రసిద్ధులయ్యారు. శ్రీరామ సాన్నిధ్యంలో త్యాగరాజస్వామి, శ్రీ దేవీ ఉపాసనలో ముత్తుస్వామి దీక్షితర్‌లు తరిస్తే, శ్రీ కామాక్షీ అమ్మవారిని కొలిచి శ్యామశాస్త్రి పునీతులైనారు.

శ్రీ కృష్ణదేవరాయలవారి విజయనగర సామ్రాజ్యకాలం కళలకు నిలయమై స్వర్ణయుగంగా పరిగణింపబడినా, ఆ తర్వాతి కాలంలో విదేశీ దండయాత్రలవల్ల విద్వాంసులు, కళాకారులు దేశ ప్రజలందరూ ఎన్నో కష్టాలను అనుభవించారు. ఈ సమయంలోనే ఆంధ్రదేశంలోని కర్నూలు జిల్లా కంబంలో నివసించిన, శ్యామశాస్త్రుల వారి పూర్వీకులు దక్షిణాదికి వలసపోయి, తమిళదేశంలో స్థిరపడ్డారు.

శంకరాచార్యులవారివల్ల ప్రసాదించబడిన బంగారు కామాక్షీదేవి విగ్రహంతోబాటు శ్యామశాస్త్రులవారి పూర్వీకులు చెంజి, ఉదయార్ పాళెయమ్, అన్నాకుడి ప్రదేశాలలో కొన్నాళ్ళపాటు నివసించారు.చివరకు తంజావూరును పాలించిన తులజాజీ మహారాజు శ్యామశాస్త్రుల తండ్రిగారైన విశ్వనాథశాస్త్రిని ఆదరించారు. ఈ విధంగా తులజాజీ మహారాజుచేత తంజావూరులో బంగారు కామాక్షీదేవి ఆలయాన్ని కట్టించిన పుణ్యం విశ్వనాథశాస్త్రిగారికే దక్కింది. బంగారు తల్లి కామాక్షమ్మకు అర్చకత్వం చేసుకునే అదృష్టం శ్యామాశాస్త్రుల వారికి సాంప్రదాయంగా, వంశపారంపర్యంగా లభించింది.

**జననం - బాల్యం - సంగీత ప్రవేశం - శిక్షణ**

దైవాంశ సంభూతుడైన శ్యామశాస్త్రి జననం, బాల్యం, సంగీత ప్రవేశం, శిక్షణ అన్నీ విశేషంగానే జరిగాయి.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి సమారాధన సమయంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడు మున్ముందుగా చెప్పినట్లే, విశ్వనాథశాస్త్రి పుణ్య దంపతులకు తమిళ చిత్రభాను సంవత్సరం చైత్రమాసం మేషరాశి కృత్తికానక్షత్రంలో శ్యామశాస్త్రి జన్మించారు. వెంకట సుబ్రహ్మణ్యం ఈయన ముందుపేరు. తల్లిదండ్రులు 'శ్యామకృష్ణ!' అని ముద్దుగా పిలిచేవారు. దైవాంశవల్ల ఈయనకు సంస్కృతాంధ్ర తమిళభాషల్లో ప్రావీణ్యం చిన్ననాటనే కలిగింది. జ్యోతిషశాస్త్రంలో కూడా జ్ఞానం కలిగినవారని కొన్ని సంఘటనలవల్ల తెలుస్తోంది. 'సంగీతస్వామి' అనే సంగీత శాస్త్రవేత్తఐన ఒక గొప్ప యోగీశ్వరుడు బాలుడైన శ్యామశాస్త్రిని చూసి, ఆయన జన్మరహస్యాన్ని, భవిష్యత్తులో గొప్ప విద్వాంసుడు కాగలడనే విషయాన్ని గ్రహించి, తన ప్రియ శిష్యునిగా చేసుకున్నాడు. ఈ విధంగా శ్యామాశాస్త్రి 3 సంవత్సరాలపాటు శిక్షణ పొంది, తన గురువు వద్దనుండి అనేక సంగీత విద్యాలక్షణ మర్మాలు, సంగీత గ్రంథాలను గ్రహించాడు. గురువుగారి ఆదేశంపై మహా సంగీత విద్వాంసులు పచ్చిమిరియం ఆది అప్పయ్యగారి సంగీతాన్ని బాగా విన్నారు. ఆది అప్పయ్యగారు శ్యామాశాస్త్రిని ఎంతో ప్రేమగా 'కామాక్షీ!' అని పిలిచేవారట.

**సామాన్య జీవన విధానం ఆధ్యాత్మిక చింతన**

శ్యామ శాస్త్రులవారి జీవన విధానం కూడా దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనలతో ఉన్నతమైన విలువలు కల్గి ఆర్భాటాలులేని ఉత్తమశైలిలో 'simple living high thinking' ఉండేది. కామాక్షీదేవిపై ఆయనకున్న భక్తి అపారం. శ్యామశాస్త్రి కామాక్షీ అమ్మవారితో మాట్లాడుతూ, పాడుతూ వుంటే, కుమారుడు తనతల్లితో కష్ట సుఖాలను చెప్పుకుంటున్నట్లే ఉండేదని వీరి వంశీయులు చెప్తారు. అమ్మవారు స్వయంగా ప్రత్యక్షమై, సంభాషించే వారనీ, ముఖ్యంగా శుక్రవారపు పూజా సమయాలలో భక్తి పారవశ్యం చెందిన శ్యామ శాస్త్రులవారి నుండి అద్భుతమైన రచనలు వెలువడుతుండేవని ప్రతీతి.

సంగీత త్రిమూర్తులలో శ్యామశాస్త్రి మిగిలిన ఇరువురి కంటే పెద్దవారు. ఈయనే ముత్తుస్వామిదీక్షితర్‌కు శ్రీవిద్యా ఉపదేశాన్ని, దేవీ భక్తిని (Cult of Devi Bhakti) ఇచ్చారని అంటారు. సంగీత సత్సాంగత్యాన్ని శ్యామశాస్త్రి ఎంతో ఇష్టపడేవారు. స్నేహరీత్యా త్యాగరాజస్వామి వారింటికి ఈయన తరచుగా వెళ్ళి సంగీత కాలక్షేపంతో ఆనందించేవారు, తన రచనలను త్యాగరాజస్వామి వారికి వినిపిస్తూండేవారు. లోతైన సంగీతవిద్య, ధార్మిక ప్రవృత్తి, సామాన్య జీవన విధానాలతో కూడిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన శ్యామాశాస్త్రి త్యాగరాజస్వామివారి యొక్క గౌరవాదరాభిమానాలను ఎంతగానో చూరగొన్నారు.

## ఏకైక క్షేత్రదర్శనం

శ్యామ శాస్త్రులవారు చేసుకొన్న ఏకైక క్షేత్రదర్శనం 'మధురై' (మధుర - దక్షిణభారతం) గా చెప్పుకొనవచ్చును. ఒక అపరిచితుడిచేత ఆలయంలో పూజాసమయంలో మధుర మీనాక్షీ అమ్మవారిని దర్శించుకొనవలసినదిగా చెప్పబడి అది ఆ మీనాక్షీదేవి ఆదేశంగా భావించి, శ్యామశాస్త్రి తన శిష్యుడైన అలసూరు కృష్ణయ్యతో కలిసి మధుర వెళ్లారు. అక్కడ మధుర మీనాక్షిని దర్శించి భక్తిపారవశ్యాలతో అంబపై తొమ్మిది కృతులను రచించారు. ఈ కృతులనే 'నవరత్న మాలిక' అంటారు. సార్థక నామధేయంతో ఇవి సంగీతపరంగా కూడా గొప్ప అమూల్యమైన మణిరత్నాలు.

'నవరత్న మాలిక'లో ఏడుకృతులే లభ్యమైనాయి. రెండు కృతులు ప్రచారంలోనికి రాలేదు. ఈ ఏడుకృతులూ --

1. సరోజదళనేత్రి -- శంకరాభరణం
2. దేవీ మీననేత్రి
3. మరి వేరేగతియెవ్వరమ్మా -- ఆనందభైరవి
4. నన్ను బ్రోవులలితా --- లలిత
5. మాయమ్మయనినే పిలిచితే -- ఆహిరి
6. దేవీ నీ పదసారసములే -- కాంభోజ
7. మీనలోచనా బ్రోవయోచనా -- ధన్యాసి

సాముదాయ కృతులను (Group Kritis) రచించిన వాగ్గేయకారులలో శ్యామాశాస్త్రి కూడా అగ్రగణ్యులైనారు.

ఈ కృతులలో అమ్మవారిని శ్యామశాస్త్రి పలురకాలైన సంబోధనలతో 'సరోజదళనేత్రి', 'హిమగిరిపుత్రీ', 'వరదాయని', 'పురాణి', 'శుకపాణి', 'మధుకరవేణి', 'సదాశివునికిరాణి', 'కృపాలవాల', 'ఇందుముఖి', 'దయావతి' 'సామగానవినోదిని', 'శుకశ్యామలాదేవి', 'గుణధామ', 'రతికామ్యద', 'దేవి', 'మీననేత్రి', 'చింతామణి', 'బాల', 'కాలాదికి రాణి' -- ఈ విధంగా స్తుతించారు.

## తంజావూరు ఆస్థాన గౌరవం

శ్యామశాస్త్రులవారు రాజుల ఆదరణకోసం, రాజాస్థానాలకు వెళ్ళి ఎన్నడూ తనంతతానుగా గానం చేయలేదు. నరస్తుతిగా గాని, రాజస్తుతిగాగాని రచనలేవీ చేయలేదు. అయితే, తంజావూరు రాజాస్థానానికి వచ్చిన సవాలు ఎదుర్కొని, సంస్థాన గౌరవాన్ని కాపాడడం కోసం, ఒకే ఒక్కసారి ఆస్థానానికి వెళ్ళారు. 'భూలోకచాపచుట్టి' బిరుదుగల బొబ్బిలి కేశవయ్య అనే విద్వాంసుని సవాలుకి నివ్వెరపోయిన తులజాజీ మహారాజు స్వయంగా శ్యామశాస్త్రులవారిని తమ ఆస్థాన గౌరవాన్ని కాపాడమని కోరగా, రాజు కోరికను మన్నించారు శ్యామశాస్త్రి.

సభలో పోటీకి వెళ్ళేముందు 'చింతామణి' రాగంలో 'దేవీ బ్రోవ సమయమిదే' కృతిలో దేవిని స్తుతించారు. సంగీతపరంగా కూడా చారిత్రాత్మకమైన ఘటన ఇది. కేశవయ్య పాడిన 'సింహనందన' తాళపల్లవికి ప్రతిగా 'శరభనందనం' అనే నూతన తాళంలో పల్లవి పాడి, కేశవయ్యను అప్రతిభుడిని చేసి, రాజగౌరవాన్ని నిలిపారట శ్యామశాస్త్రి. ఇదే విధంగా నాగపట్నంలో 'అప్పుకుట్టి' అనే విద్వాంసునికి గర్వభంగం చేసిన సంఘటనవలన గొప్ప వాగ్గేయకారుడిగానే కాక, విద్వత్ప్రదర్శన చేసి ఒప్పించగల మహాగాయకుడిగా కూడా శ్యామాశాస్త్రి చరిత్రకెక్కారు.

## అద్భుతమైన కర్ణాటక సంగీతసేవ - రచనా విశేషాలు

రచనాశైలినిబట్టి, సౌలభ్యం, రస సిద్ధాంతాలనుబట్టి త్యాగరాజస్వామివారి రచనలు ద్రాక్షాపాకంతో, ముత్తుస్వామి దీక్షితర్ రచనలు, నారికేళపాకంతో, శ్యామశాస్త్రులవారి రచనలు కదళీపాకంతో పోల్చబడ్డాయి. దీనినిబట్టి శ్యామశాస్త్రి రచనలు త్యాగరాజస్వామి రచనలంతటి సులభసాధ్యంగాగాని, దీక్షితర్ రచనలంతటి జటిలంగా గాని ఉండవని విజ్ఞుల అభిప్రాయం. శాస్త్రులవారి శైలి రాగతాళపరంగా ఉన్నతమైన స్థానం కలిగి, భావస్ఫోరకమై ఉంటుందని విద్వాంసులు భావిస్తారు.

రచనల్లోని కొన్ని అద్భుత విశేషాలను మనం గమనిద్దాం.

## 'స్వరజతి' సంగీత రచన సభాగాన అర్హత

మొట్టమొదటగా 'స్వరజతి', అనే సంగీతరచనకు సభాగాన యోగ్యత, అర్హత కలిగించిన గొప్ప వాగ్గేయకారుడు, శ్యామశాస్త్రి. వీరి కాలానికి ముందు ఈ సంగీత రచనకు పెద్దగా ఆదరణలేదు. శ్యామశాస్త్రి రచించిన భైరవిరాగంలో 'కామాక్షీ అనుదినము', తోడి రాగంలో 'రావే హిమగిరి కుమారీ', యెదుకుల కాంభోజిలోని 'కామాక్షీ నీ పదయుగమె స్థిరమని' - స్వరజతులు ఈనాటికీ కచ్చేరీలలో తరచుగా ప్రదర్శింపబడుతుండడమే దీనికి నిదర్శనం. గొప్ప రచనా ప్రతిభతో, స్వరజతి స్థాయిని పెంచి, సభలలో గానంచేసే స్థితిని తెచ్చింది శ్యామశాస్త్రులవారే. వీరు రచించిన స్వరజతులు మూడింటిని రత్నత్రయంగా భావిస్తారు సంగీతజ్ఞులు.

భైరవి రాగ స్వరజతిలోని చరణాలు మూర్ఛన ఆరోహణ క్రమంలో వరుసగా స,రి,గ,మ,ప,ద,ని,స స్వరాలలో ప్రారంభ మవుతాయి.

ఉదా : సారినిసరీ
కుందరదనా    అని 1వ చరణం 'స' తో
రీగరిగసా, నిగరిసరీ,
కంబుగళె నీరదచికురా    అని 2వ చరణం 'రి' తో
గామగరిసరి
కుంభకుచమద    అని 3వ చరణం 'గ' తో

ఈవిధంగా భైరవిరాగ స్వరజతి నడిస్తే, యెదుకుల కాంభోజి రాగ స్వరజతిలో ఆ రాగ మూర్ఛనాక్రమాన చరణాలన్నీ వరుసగా స,రి,మ,ప,ద,స -- స్వరాలలో రచింపబడ్డాయి. ఇది శ్యామశాస్త్రులవారి సంగీత లక్షణజ్ఞానాన్నీ, సునిశిత దృష్టినీ స్పష్టం చేస్తుంది.

## స్వరసాహిత్యం

కృతి రచనలో 'తనదీ' అంటూ ఒక ప్రత్యేకమైన శైలిని కలిగిన గొప్ప వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి. ఎన్నో నూతన ప్రక్రియలనను కనుగొని ప్రవేశపెట్టడమే కాక, దానికి శుద్ధతను, శాస్త్రీయతను, స్థిరత్వాన్ని కూడా కల్పించగలిగినట్టి సఫలుడు (Creative Genius) ఈయన.

'స్వరసాహిత్యం' అనే కృతి రచనలోని ఒక అలంకరణ ( )ను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత శ్యామశాస్త్రికే దక్కుతుంది.

ఉదా : 'మరివేరె గతి యెవ్వరమ్మా' (ఆనందభైరవి రాగం -- మిశ్రచాపు తాళం) కృతిలోని స్వరసాహిత్యం.

పా ద ప మ ॥ గ పమగ మగరి ॥ గామపగమద ॥
పా దయుగ ము మదిలో దలచి కోరితి వినుము
ప మ గ రి స గ మ ॥
మ ద గ జ గ మ న
ప మ గ మ గా రి ॥ గ రి ని స ని గ రి ॥ ని ని స స గ గ మ ॥
పరుల నుతింప కనె వరమొసగు సతతము నిను మ
మ ప మ గ గ మా ॥
రి మరువకనే
ప స ని ద ప ని ద ॥ ప మ ద ప ద మ ప ॥ గ రి ప మ గ రి ని ॥
మదన రిపు సతి నిను హృదయములో గతియని తలచి
స గ రి గ మ పా ॥
స్తుతి సలిపితే
ద ప స ని స గ రి ॥ మ గ గ రి ని స ని ॥ రీ, సా, ని ద దా ॥
ముదముతోఫలమొ సగుటకుధరలో నతా వన కు
పా, మగ రిగా మ ॥
తూ హల యీ వేళ

## అపూర్వరాగాలు అపూర్వ తాళాలు

అతి సులభంగా అపూర్వరాగాలను జీవింపచేయగల నేర్పు, అపూర్వ తాళాలను సునాయాసంగా నడిపించగల శక్తి శ్యామశాస్త్రికి దైవదత్తాలు. ఉదాహరణకు

'దేవీబ్రోవ సమయమిదే' -- చింతామణి రాగకృతి
బ్రోవవమ్మా తామసమేలే' -- మాంజి రాగకృతి
'పార్వతి నిను నెరనమ్మితి' -- కలగడ రాగకృతి
'త్రిలోకమాతా నన్ను బ్రోవుకరుణను' -- ఫరజురాగకృతి

'మాయమ్మయని నేపిలిచితే' -- ఆహిరి రాగకృతులు అరుదైన రాగాల్లోని రచనలు కొన్ని మచ్చు తునకలు కాగా, శరభనందన తాళ రచన, అట తాళంవంటి అరుదుగా వాడబడే తాళాల్లోని రచనలు శ్యామశాస్త్రి తాళశాస్త్రజ్ఞానానికి మంచి నిదర్శనాలు.

## భాష

తెలుగు, సంస్కృతం, తమిళభాషల్లో రచనలు చేశారు శ్యామశాస్త్రి. వీరి భాష మృదువుగా మాట్లాడుతున్నట్లు సంగీతానికి చక్కగా అమరేటట్టు ఉంటుంది.

ఐదేసి అక్షరాల పదాలను శ్యామశాస్త్రులవారు తన రచనలలో ఎక్కువగా ఉపయోగించారు. ఉదాహరణకు 'పదయుగము', 'అనుదినము', 'శరణమని', 'వరమొసగు', 'పొగడుటకు', 'దనుజ రిపు', 'జపములను', 'కమలయుగ', 'మహిమవిని', 'దురుసుగను', 'కమలభవ', 'కృపసలుప', వంటి పదాలు వీరి రచనలలో ఎక్కువగా కనిపిస్తాయి.

## ఎత్తుగడలోని వైవిధ్యం - రాగభావం

రచనను ప్రారంభించగానే రాగమూర్తిని సాక్షాత్కరింపజేసి, రాగస్వరూపం కళ్ళకు కట్టేలా రచించడం శ్యామశాస్త్రులవారి ప్రత్యేకత.

ఉదాహరణకు :

1. గ సా స రి రీ    కళ్యాణి రాగాకృతి    రూపకతాళం
హిమాద్రిసుతే
2. స ని సా: నీ: సా    మాధ్యమావతి రాగం    ఆదితాళం
పా లిం చు
3. సా, పా, దా, సా:    యదుకుల కాంభోజి    చాపుతాళం
కా, మా, క్షీ, నీ    రాగ స్వరజతి
4. దా, పా, పా, మ ప నీ పా, పా, ని ని పా మ    ఆనందభైరవి
మ రి నే ....... .... రే    రాగకృతి
చాపుతాళం

ఈ విధంగా ఏ రచనను తీసుకున్నా ఎత్తుగడలోనే రాగమూర్తి సాక్షాత్కరిస్తుందనేది అతిశయోక్తి కాదు.

అంతేకాక, ఎత్తుగడలలో సమ, అతీత, అనాగత రకాలు మూడింటినీ వివిధ కృతులలో రచించారు. వేర్వేరు అక్షరాల అనాగత ఎత్తుగడలను కూడా మనం గమనించవచ్చు.

ఉదా : సరోజదళనేత్రి -- శంకరాభరణం -- సమ హిమాద్రిసుతే -- కళ్యాణి -- అనాగత 'నిన్నే నమ్మినాను' కృతిలో
కామాక్షీ కంజదళాయతాక్షి -- తోడి -- అతీత

### స్వరాక్షర సౌందర్యం

శుద్ధ, సూచిత, మిశ్ర స్వరాక్షరాలను శ్యామశాస్త్రులవారు విరివిగా తన రచనల్లో జొప్పించారు.

| | | | |
|---|---|---|---|
| శుద్ధ స్వరాక్షరం | -- | మా | పనిద |
| | | మా | న వతి |
| సూచిత స్వరాక్షరం | -- | ద | పని దాపమ |
| | | దు | రిత హారిణి |
| మిశ్రస్వరాక్షరం | -- | మ | పదని |
| | | మ్మ | ...... |

### ముద్ర

తమ ఇంటి ఇలవేల్పు కామాక్షీదేవిని 'సహోదరి' (ఇంటి ఆడపడుచు) గా వర్ణిస్తూ శ్యామశాస్త్రి 'రామకృష్ణ సహోదరీ' అని, 'శ్యామ కృష్ణసోదరీ' అని కామాక్షమ్మను స్వనామముద్రతో ఆరాధించారు.

ఉదా : భైరవి రాగస్వరజతిలో 'శ్యామకృష్ణ సహోదరీ శివశంకరీ పరమేశ్వరి' అని, 'బిరానవరాలిచ్చి' అనే కళ్యాణి రాగకృతిలో 'శ్యామకృష్ణ సోదరీ గౌరీ పరమేశ్వరీ గిరిజా' అని రచించారు. 'నిన్నువినామంగలదా' అనే రీతిగౌళ/ అభేరి 'శ్యామకృష్ణనుతే' అని కూడా చూడవచ్చును.

ఇవిగాక, భైరవి రాగస్వరజతిలో 'అనుదినము మరువకనే నీ పాదములే దిక్కనుచు నమ్మితిని శ్రీ కంచి కామాక్షీ! అంబ!' అని 'కంచి' వంటి క్షేత్రముద్రను, 'నన్ను బ్రోవు లలితా' అనే లలితరాగ కృతిలో 'లలిత' వంటి రాగముద్ర కన్పిస్తాయి.

### ఆనందభైరవి

రాగాలను దేవీరూపాలుగా, ఉన్నతమైన స్త్రీ మూర్తులుగా శ్యామశాస్త్రులవారు కొలిచినట్లు కన్పిస్తుంది. ముఖ్యంగా వీరికి అత్యంతప్రియమైన రాగం ఆనందభైరవి. శ్యామశాస్త్రి కామాక్షమ్మ వారినే ఆనందభైరవిగా కొలిచేవారనిపిస్తుంది. 'ఓజగదంబ', 'పాహి శ్రీ గిరిరాజసుతే', 'మరివేరెగతి ఎవ్వరమ్మా', 'హిమాచల తనయబ్రోచుటకు' కృతులతో బాటు 'సామిని రమ్మనవే' అనే అటతాళవర్ణం -- ఈ రచనల్లో ఆనందభైరవి రాగ స్వరూపాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ఆనాటినుండీ ఆనందభైరవి రాగం శ్యామశాస్త్రులవారి సొత్తుగా భావించబడింది.

### విలోమ చాపు

శ్యామశాస్త్రులకు అత్యంత ప్రీతికరమైన సంగీతాంశాలు ఆనందభైరవి, స్వరసాహిత్యం చాపుతాళాలు. చాపుతాళమనే (3+4 (తకిట + తకధిమి) క్రియల కూర్పును ఈయన రచనలలో ఉపయోగించారు. ఉదాహరణకు 'మరివేరె' -- ఆనందభైరవి, బ్రోవవమ్మా -- మాంజి, నిన్నే నమ్మినాను -- తోడి, కామాక్షీ అనుదినము -- భైరవి స్వరజతి, కామాక్షీ పదయుగము -- యదుకుల కాంభోజి స్వరజతి -- ఈ రచనలను పేర్కొనవచ్చును. దీనితో బాటు 4 + 3 (తకిధిమి + తకిట) క్రియల కూర్పులో విలోమ పద్ధతిలో 'విలోమచాపు' అనే క్రొత్తతాళాన్ని తన కృతుల ద్వారా ప్రచారంలోనికి తెచ్చారు. 'నిన్ను వినాగమరి' -- పూర్వ కళ్యాణి 'త్రిలోకమాతా నన్ను' -- ఫరజు, 'తల్లీ నిన్ను నెరనమ్మినాను వినవే' -- కళ్యాణి రాగ కృతులు విలోమచాపుకు ఉదాహరణలు.

### రెండు రకాల పాఠాంతరాలు

'నిన్నువినా మరిగలదా' అనే కృతి అభేరి, రీతిగౌళ రెండు రాగాల్లోనూ ప్రచారంలో ఉంది. ఇదే విధంగా 'దేవీ బ్రోవ సమయమిదే' ఒకటి షణ్ముఖప్రియ జన్యంగా, రెండవది హేమవతి జన్యంగా ప్రచారంలో ఉన్నది. ఇక 'తరుణం ఈదమ్మా ఎన్నై రక్షిక్క' అనే గౌళీపంతురాగ తమిళకృతికూడా ప్రతిమధ్యమంతో ఒక పాఠాంతరంగా, శుద్ధమధ్యమంతో వేరొక సంప్రదాయంగా విన్పిస్తుంది. ఇవన్నీ విద్యాపరంగా Academic point of view లో చాలా ఆసక్తికరమైన విషయాలు.

### ఒకే స్వరమెట్టు కలిగిన రెండు కృతులు

'బిరానవరాలిచ్చి', 'హిమాద్రిసుతే' అనే కళ్యాణి భాగంలోని ఈ రెండూ ఒకే స్వరమెట్టు కలిగిన కృతులు. మొదటి కృతి తెలుగులోను, రెండవకృతి సంస్కృతంలోనూ చేయబడ్డాయి.

### స్థాపిత - సూచిత తాళాలు

'శంకరిశంకురు' అనే సావేరిరాగకృతిని రూపక, ఆది (తిశ్రగతి) తాళాల్లో పాడే పద్ధతి కూడా ఉన్నది. ఈ విధంగా కృతి రచింపబడిన తాళాన్ని Inherent rhythm స్థాపితతాళమనీ, సూచింపబడే తాళాన్ని Suggestive rhythm సూచిత తాళమనీ పిలుస్తారు. ఈ కృతి వలెనే 'బిరాన వరాలిచ్చి బ్రోవుము' అనే కళ్యాణిరాగకృతి కూడా. స్థాపిత, సూచిత తాళాల్లో పాడబడే ప్రచారంలో ఉంది.

### తాళప్రస్తారక్రమాలు

తాళదశ ప్రాణాలలోని ప్రస్తారక పద్ధతులన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన శ్యామశాస్త్రి కొన్నింటిని అమూల్యంగా మనకు భద్రపరిచారు గ్రంథరూపంలో తాళపత్రాలపై.

### ప్రసిద్ధ రాగాలు

సుమారు మూడువందలదాకా ఉన్న వీరి రచనల్లో స్వరజతులు, వర్ణాలు, కృతులూ ఉన్నాయి. ఈ రచనలను తోడి, భైరవి, శంకరాభరణం, కాంభోజి, ఆనందభైరవి, ధన్యాసి, కళ్యాణి, సావేరిలవంటి ప్రసిద్ధ రాగాల్లో ఎక్కువగా రచించారు.

మిగతా 39వ పేజీలో ....

# చేదు పచ్చడి

మళ్ళీ వచ్చింది మరో ఉగాది
అడ్డమైన కవితలకు నాందీ
(అందులో ఒకటి నాది)
ఏమిటో మన భ్రాంతి-
ప్రభవాది షష్ఠి చక్ర నిర్విరామ పరిభ్రమణంలో
మన్వంతరాలే మాయమైన అనంత కాలమానంలో
మహా అయితే మరో క్షణం!
ఆ క్షణం కోసం ఏటేటా నిరీక్షణం, నిమంత్రణం!
ఆ పుణరావృత్త క్షణం లోనే
ఆమనీ, ఆమ్రకిసలయాలూ,
కలకంఠాలాపమూ, కవిత్వప్రకోపమూ,
పచ్చళ్ళూ, పంచంగశ్రవణమూ-

వర్షాధిపతి వరుణదేవుడైనా
క్షామాలూ దుర్భిక్షాలూ తప్పవు;
కుంచం కొలిచేది ఎవరైనా
కంచంలో పడేది కొంచెమే.
గోరక్షకుడు గోపాలకృష్ణుడైనా
హేంబర్గర్ల గిరాకీ ఎప్పుడూ హెచ్చే.
రాజు కుజుడైనా, గురుడైనా
శాంతి భద్రతల గ్రహచారం మారదు.
కొరియాలోనో, కొసావోలోనో
కొలంబియాలోనో, కొలంబోలోనో
రువాండాలోనో, ఐర్లాండులోనో
కొట్టుకు చస్తూనే ఉంటారు.

అబద్ధాల ఆదాయ వ్యయాలూ
అర్థంలేని రాజపూజ్యావమానాలూ
అర్థమవని కందాయఫలాలు?
ఎందుకూ పొందని ఆనందాదియోగాలూ-
ఎందుకొచ్చిన సంవత్సరఫలాలు?
అసంబద్ధప్రలాపాలు; ఆకాశ లిఖితాక్షరాలు.
ఏం చేస్తాం మరి? ఆశలు నిత్యనూతనాలు
ఎప్పటికప్పుడు మొలిచే దశకంఠశిరస్సులు
జీవయాత్ర కెమిస్ట్రీకి ఖిలం కాని కేటలిస్ట్లు
అల్పుల తిక్త జీవితాల్లో అనల్పమైన తేనెబొట్లు.
అందుకనే గతమెంత బాధాగాధామయమైనా
భవిశ్యమెంత భయోత్పాదకమైనా
వర్తమాన నిత్యనూత్న మానసికోద్వేగం
అద్యతన నవవార్షిక ఆరంభపు సంభరం.
ప్రతి ఉగాదిని పునర్నవోత్సాహపు ప్రాకులాట
పాచిపళ్ళ దాసర్ల విసుగులేని పాతపాట!

కాని వర్తమానకాలమొక విచిత్ర ప్రకృతి
నిర్గుణబ్రహ్మం లాంటి "నేతి నేతి" పరిస్థితి
నిజమనిపించే మాయ, మంత్రం
కలా అనిపించే నిత్యానుభవం
కనబోతే కృకలాసం; పట్టబోతే పాదరసం.
అస్థిమితమైనా, ఇదే మన ఒకే ఒక ఆస్తి
ఇందులోనే ఉంది అన్ని అనుమానాలకూ స్వస్తి
అందుకనే అస్మదాది ఉన్మాదుల ఉగాది ప్రశస్తి.
కాబట్టి నిన్నటి ప్రమాదికి వగపేటికి?
రేపటి విషుకే జడుపేటికి?
వృష పథమ ఘడియలకిదే ప్రత్యుత్థానం.

అంతా రండర్రా, రారండి!
ఆగామి సహస్రాబ్ది ఆరబ్ది ఇదేనండి!!
మనస్ఫూర్తిగా కాకపోయినా
మాటవరసకైనా ఆహ్వానిద్దాం మరో ఉగాదిని
ఆశల హరివిల్లు విరిసెనిదే హృద్వీధిని.
బాహ్యాభ్యంతరాల్లో బూజులు దులపండి
ఆహ్లాదపు అభ్యంజనం చేసి
కోరికల అంజనం కంటికి రాసి
కలల కలనేతవస్త్రాలు ధరించండి
ఉల్లాసపు ఉగాది పచ్చడి ఊరంతా పంచండి
ఏదీ, నాక్కూడా కొంచెం- అబ్బ! ఏమిటీ చేదు!
అవును, తిక్త జీవితంలో తీపి అన్నది లేదు.

- జి.వి.ఆర్.కె.శర్మ,బోస్టన్, మాసచుసెట్స్

---

38వ పేజీ తరువాయి ....

## సంగీత సంతతి

తన సుపుత్రుడైన సుబ్బరాయశాస్త్రిని కూడా ఉత్తమమైన సంగీత విద్వాంసునిగా, వాగ్గేయకారునిగా తీర్చిదిద్దిన శ్యామశాస్త్రి, తానెంతో గౌరవించే త్యాగరాజస్వామివారి వద్దకు తన కుమారుణ్ణి పంపి, శిష్యరికం చేయించారు. ఇది వ్యక్తిగా కూడా ఆయన ఔన్నత్యాన్ని తెలియజేస్తోంది.

ఈ విధంగా పరిశీలించినకొద్దీ ఎన్నో ఆసక్తికరమైన గొప్ప విషయాలు ఈయన రచనలలో కన్పిస్తాయి. 65 సంవత్సరాల కాలంలో భక్తి, సంగీతసేవలతో ధన్యజీవితాన్ని గడిపిన శ్రీ శ్యామశాస్త్రి క్రీ.శ. 1827వ సం॥ ఫిబ్రవరి 6వ తేదీన శుక్లదశమినాడు భగవదైక్యం చెందారు.

కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరిగా భక్త్యావేశాలతో అపూర్వమైన సంగీత రచనలు చేసిన శ్యామశాస్త్రి సంగీతలోకానికి సదా పూజ్యనీయుడు, చిరస్మరణీయుడు, సంగీత పాండితీ ప్రకర్షగల ఆయన రచనలు కర్ణాటక సంగీత చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. *

# ఎల్లర హృదయము

ఎల్లర హృదయములెరిగిన నీకు
ఎదలోని సొద చెప్పనేలా ...... నా.......
మది నెరుగవని ఒప్పజాల........ ॥ఎల్లర॥

సర్వసాక్షివి నీవు సహస్రాక్షుడవు నీవు
నను చూడవని ఎట్లు అనుకొందురా
నా స్థితి చూడమని ఎట్లందురా ॥ఎల్లర॥

అంతటనుందువు అన్నింటనుందువు
నా చెంత లేవని అనుకొందునా........ నా.....
చెంతకు రమ్మని ఎట్లందురా ॥ఎల్లర॥

రక్షకుడవు నీవె శిక్షించనెంచిన
రక్షింపమని ఎట్లు వేడనురా....... నను
శిక్షించినను నిన్ను వీడనురా....... ॥ఎల్లర॥

అంతా నీ ఇచ్ఛ అంతా నీ ఆజ్ఞ
అంతా నీ లీల మెహెరు ప్రభూ ॥ఎల్లర॥

-- మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, N. J.

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**





***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**Matrimonials.................................** **Apr '01/May '01**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01021302:** Telugu Brahmin parents invite correspondence for their pretty daughter, 24 yrs. old, Masters degree, from US-raised professionals. Please send biodata and photo to lkvr@hotmail.com.

**F01041311:** Parents invite alliance for their daughter 24, 5'2", pretty, slim, US citizen, 4th yr MD student, from Telugu Brahmin Vegetarian, Non-smoking, US-raised medical or other profrессionals, 24 - 29. Reply with biodata and photo the above address.

**F01041321:** Telugu brahmin parents invite correspondence from either Canadian or US-raised professiona men ( 28 - 31 yrs, at least 5'10" tall) for their beautiful daugher, 26 yrs, 5'4", 110 lbs, working as a Montessori Directress. Canadian Citizen. Innocent divorcee due to 6 weeks of fraudulent marriage; no issues. E-Mail: araj@yesic.com or please call Dr. Raj (416) 497-2797.

**M00111033**: Enquiries are invited from American raised working brides for American raised/educated MBA groom, 33 yrs., 5'3" tall. Brides should be from the east coast in the US and need not speak any Indian language. Parents are Telugu/Kannada speaking. Call evenings at (508) 881-3968 EST to reach groom's parents

**M01021042:** Seeking alliance from fair and good-looking Arya Vysya bride for a 26 yrs. old, 5'8", fair Telugu speaking Arya Vysya software professional. did his engineering in information systems in India and working on H1B Visa for a reputed telecom company in New Jersey. Please contact: (732) 979-3825 or (732) 516-9162 or ssunku@hotmail.com

**M01021052:** Requests proposals from good looking vysya girl for a 25 yrs, 5'10", B.E. in Electronics, working as a programmer analyst in the United States. Please all (732) 967-0578 or gajulapalle@yahoo.com.


**Boston based Telugu Vegetarian Family is looking for a live-in/live-out nanny for taking care of 8 months' old infant. Prefer English/Hindi/Telugu/ Spanish speakers only.**

**If interested, please call:**
**(617) 851-6430 (Cell),**
**(781) 209-1704 or**
**(732) 821-4310**


**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________ To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Maiden Last Name ____________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

____________ ____________

____________ ____________

ADDRESS: ____________ Number Street Apartment No.

____________ City State/Zipcode

PHONE: ____________ Home (Member) ____________ Office (Member)

____________ E-Mail ____________ Office Phone (Spouse)

OCCUPATION: ____________ Member ____________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ____________ DATE: ____________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:____________

Name:____________

New Adress: Street:____________

City, State, Zip:____________

Phone & E -Mail:____________

Old Address: Street:____________

City, State, Zip:____________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

---

## DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during officce hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENY GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. SUJATHA SHANKER, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans Two Fully Modernized offices with State Of Art Diagonostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

2 D Auer Court
Williamsburg Commons
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Separate waiting Room for sick and well care.*
*Best of all we communicate in Indian languages.*

# మెఱపులు : ఉపమలో ఔచిత్యం

- వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ.

"ఉపమ" తెనుగు వారి నాల్కకెంత రుచికరమైన పదార్థమో, కవిత్వములో దానికంత రుచి ఉంది. ఇదొక "అర్థాలంకార విశేషము." సూర్యరాయాంధ్ర నిఘంటువులో దీని విపులార్థం ఇలా ఉంది: "భిన్నములగు రెండు పదార్థములను సమాన ధర్మమును బట్టి కంఠోక్తముగా ప్రతిపాదింపబడు సాదృశ్యము." ఈ అలంకారం అతి సాధారణమైన, దరిదాపు ప్రాథమిక- అలంకారప్రక్రియ. ఒకటి చెప్పి, "దీనివలె" అని యింకొకటిచెవితే, సూచించిన అర్థం స్పష్టంగానే కాక, సులభంగా అర్థం అయేలాగా, సరళంగా, గోచరమవుతుంది. ఉపమానం బాగా విదితమైన వస్తువు అయితే, దాని సార్థక్యం, ప్రయోజనం ఇంకా ఎక్కువ అవుతుంది. అసలు సూచనను అర్థం చేసికొనటంలో ఎంతో దోహదమవుతుంది.

దీనిని సారస్వతవేత్తలు "ఉపమాలంకారం" అన్నారు. "అలంకారం కవితలో ఉపయోగించటం" అనగానే పూర్వకావ్య, లేక పద్య, ప్రక్రియపైన అనాదరాభిప్రాయం ఉన్న వారెవ్వరు నిరసన దృష్టిని బఱపనక్కఱలేదు. ఎందుకంటే, వచనకవిత్వంలో ఉన్నన్ని అలంకారాలు వెనుకటి కవిత్వంలో లేవు. పైగా అర్థసౌలభ్యంలో దానికి ఎక్కువ సమస్యాత్యం కూడ ఉంది.

ఇది ఉపమాలంకారం అని గట్టిగా గుర్తించకుండానే మనకు చిరపరిచితమైన ఎన్నో పద్యాలలో అది రూఢిగా ప్రకాశిస్తూ ఉంది. సుమతీశతకం తెలియని వారు - కనీసం మధ్యవయసు మించినవారైనా- ఉన్నారు గదా. చూడండి:

క. "ఎప్పుడు తప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడ దదియెట్లన్నన్
సప్పంబు పడగనీడను
గప్ప వసించిన విధంబుగదరా సుమతీ."

అలాగే క. "ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడె బంధువులు వత్తురది యెట్లన్నన్
దెప్పలుగ జెరువు నిండిన
గప్పలు పదివేలు జేరుగదరా సుమతీ."

విషయం హృదయంగమం కావటమే కాక, ఆ చెప్పిన తీరు వలన ఒక విధమైన ఆనందం కల్గుతుంది. ఆ "తీరు" ఈ "ఆనందం" అనిర్వచనీయాలు, నిక్కంగా. ఆలంకారికులు ఎంత శ్రమపడి సూత్రీకరించినా, చివరి మెట్టు అనిర్వచనీయమైన "అనుభూతి" యే. అది కలిగించేదే కవిత్వం. దాని ప్రాతిపదికలలో అలంకారాలు ప్రధానం; అందులో "ఉపమ" ఒకటి, బహుశా ప్రాథమికమైనది, బహుజన గ్రాహ్యమైనది.

మఱొక ప్రఖ్యాతగ్రంథం పేర్కొంటాను, ఈ అంశం బలపఱచటానికి: వేమన శతకం - వెనుకటి రోజులలో అందఱం బట్టీ పట్టేవారం. "కోతికొనర దెచ్చి క్రొత్త పట్టము గట్టిన", "ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండు," మొదలయిన ఆటవెలదులు ఎంత సున్నితంగా సూచితాంశం హృదయానికి కెక్కిస్తాయో, చూడండి.

ఇక ఈ అలంకారంలోని ఔచిత్యగుణం గూర్చి చర్చించుదాము. దీని కనీసమైన అవసరమేమంటే, ఉపమానము, ఉపమేయము త్రాసులో తూచినట్లు సరిసమానంగా ఉండాలి. అపుడే ఉపమ నెఱింగిన వాడు సూచితాంశం వెంటనే అవగాహన చేసికొనటమే కాక, దీనిలోని వివరాలకు దానిలోని వివరాలకు గల సాదృశ్యం తెలిసికొంటాడు. నా "స్వాతంత్ర్యసిద్ధి" లో నేను వాడిన ఉపమలను- ఎన్నో ఉన్నాయి-ఎత్తి చూపుతూ "ఉపమాపుష్పలత" అన్న వ్యాసం శ్రీ వి.యస్.ఆర్. శర్మ వ్రాశారు. ఆ వ్యాసంలో ఒక పది ఉటంకించి, "ఇట్లా ఉదహరించుకుంటూ పోతే అదే ఒక పెద్ద గ్రంథమయ్యేట్లుంది" అన్నారు. జలియన్‌వాలాబాగ్‌లో చిక్కుకున్న జనాన్ని "బోనులో పడ్డ ఎలుకల ప్రోవు వోలె, బందెలో చిక్కు పశువుల మందవోలె, గాలమున పడ్డ చేపల కరణి వారు, తప్పుకొనుటకు మార్గము దక్కదయ్యె" అన్న ఉపమానాలు సార్థకంగా ఉన్నాయని ఆయన సూచించారు.

ఇవి "ఉచితంగా" కూడ ఉండాలి. ఇక్కడే ఒకటి రెండు చిక్కులు వస్తాయి. ఏదో ఉపమ సాధించాను గదా అని కవి తొందరపడి, దానికి గల అనేక కోణాలను సరిగా గౌరవించకపోతే, అది పేలవమైన అలంకారంగా ఉంటుంది-"కాస్ట్యూమ్ జూయెలరీ" వలె, క్షమించండి.

ఈ "ఔచిత్య" గుణానికి ముఖ్యమయినది: మొదటిదానికి రెండవదానికి -అనగా "భిన్నమైన" యీ రెండిటికి- సామాన్య గుణం నిశ్చయంగా ఉండాలి. పై ఉపమానాలలో అది తేటతెల్లమవుతుంది. ఇక్కడ ఒక సూక్ష్మదర్శనీయమైన ప్రశ్న రేకెత్తుతుంది. సుప్రసిద్ధుడైన అల్లసాని పెద్దన్న యొక్క ప్రశస్తియోగ్యమైన "మనుచరిత్ర" నుండి ఒక ఉదాహరణ యిస్తాను, ఈ విషయం విశదీకరించడంలో ("తెలుగుజ్యోతి", జూలై 1999 చూడండి "పెద్దన ఎత్తుగడ.") ప్రవరుడు సౌందర్యం కలవాడే కాని, అది "వారకామినుల" కు అందలేదు, ఎలాగంటే "సంపెంగ పొలుపు" మధుకరాంగనలకు "బోలె," అంటాడు. చూపులకిది చక్కగా ఉంది, కాని - "పెద్దన" గారన్న మాటను మఱచిపోయిచూస్తే-ఒక అసంగతవిషయం కనపడుతుంది. సంపెంగను ప్రవరునికి, మధుకరాంగనలను వారకామినులకు పోలుస్తాడు. మనకు అనాదిగా వస్తున్న కవి సమయం బట్టి పుష్పాధరాలమీదకు భృంగ పురుషుడు వాలుతాడు. ఇక్కడ అది తిరగవేయబడింది, "ఆ, ఫరవాలేదు" అనకండి, ఆ పెద్దనగారే తరువాత "మగువ పొలుపు తెలుపునొక్క మారుతమొదలెన్" అంటాడు. ఈ "పొలుపు" శబ్దం యొక్క ఉపయోగం చూడండి. అదే పై పద్యంలో కూడ ఉంది; కాని మగువ సందర్భంలో అది సముచితతరం.

నా యిటీవలి రచన ఒకదానిలో : రావణుడు సీతను అశోకవనంలో ఉంచాడు, కేవలం రాముని ఏడిపించటానికో లేక ఆమెను పొందటానికో - కారణాలలో ఎంపిక మీ యిష్టం. రావణుడు అంటాడు:

"ముట్టితినా అశోకమున ముత్తెముగా పడియున్న జానకిన్,
పుట్టకు ప్రక్క కప్పగని మూతిని సాచెడు పాము కైవడిన్."

ఇది నా తొలి పాఠం. ఒక పండితునితో చర్చిస్తూ ఉండగా ఆయన అన్నారు, ఇది "తప్పు" అని. అంత నిశితంగా, నిశ్చయంగా ఆయన అన్నారు అని తిరిగి ఆలోచించాను. అర్థమయింది, కప్పను పాము "చంపుతుంది", కాని రావణుడి చూపు సీతను "అనుభవించటం" లేక "ఏడిపించటం" ఇది ప్రధానమైన భేదం, నా కప్ప-పాము ఉపమకు, అసలు ఔప్యమునకు. అది గ్రహించి ఆ ఉపమాలంకారం మార్చాను: "చుట్టి ప్రసూనమున్ మధువు జూరగ జూచెడు తేటికైవడిన్" ఇప్పుడు ఉపమాన సారస్యం అచ్చంగా ఉండటమే కాక సీత "కప్ప" కన్న "ప్రసూనం" గా మారింది. ఇది నా రచనకు ప్రాచుర్యం కోసం కాదు నేను చెప్పేది. ఉపమాలంకారప్రయోగంలో తీసికొనవలసిన జాగ్రత ఎలాంటిదో సూచించటానికి నాదే ఒక ఉదాహరణ యిచ్చాను.

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff

(hindi, tamil, telugu and spanish)

అయితే, ఈ ఉపమాలంకారంలో ఒక సూక్ష్మాంశం ఉంది. ఉపమానానికి ఔపమ్యానికి ఎంతవఱకు సారూప్యం ఉండాలి? ఇక్కడ నాదే మఱొక ఉదాహరణ యిచ్చి చర్చిస్తాను. అల్లూరి సీతారామరాజు డస్సి కొలనులో శమనార్థము దిగియున్న వేళ

"కొలనులో దాగిన కురుపతిన్ నాడు
వెలివడ కవ్వించు భీమాదులట్లు
తెల్ల దొరల సేన తివిరి గర్జించి
అల్లూరి చుట్టు ప్రోవైరి యీ నాడు."

కురుపతిని అల్లూరి సీతారామరాజుతో పోల్చవచ్చుగాని, వానిని పైకి రమ్మని కవ్వించిన ఆ ఆంగ్లదొరల సేనను వెనుకటి దుర్యోధనుని కవ్వించిన "భీమాదుల" తో పోల్చి వ్రాయటం ఉచితమా, అన్న సందియం ఒకరు వెలిబుచ్చారు, చాల పాండితీప్రకర్షగల ప్రశ్న. అయితే, యిక్కడ ఇంగ్లిషు భాషలో ఉన్న "ఎపిక్ సిమిలీ" ని పేర్కొనాలి. ఇందులో ఆనునాయితీ యేమంటే ఉపమాన సారూప్యం కొంతవఱకు మాత్రమే -ఆపైన ఉండనక్కఱలేదు అని. ఇంగ్లీషు ఏ కొంతగానో జీర్ణించిన నాకీ చమత్కారం కూడ ఒంటపట్టి యిలా చేశాను. అల్లూరి కొలనులో ఉండటం, శ్రమపడి ఉండటం, "కొందఱు" అనుకొననట్లుగా వచ్చి "వెలివడ కవ్వించటం" వఱకు ఉపమ చెల్లుతుంది. ఆ కవ్వించేవారు-వెనుకటి వారు, వీరు- సమానులా అన్నది ఎపిక్ సిమిలీలో లాగా అముఖ్యం. అయితే యీ "ప్రక్కదారి" చాల జాగ్రత్తగా తఱచుగా కాకుండా మనం, "తెలుగు" రచనలలో వాడటం మంచిది.

మఱొక "ఉపమ" ఉదాహరణ యిచ్చి యీ వ్యాసం ముగిస్తాను- ఒక సున్నితమైన అంశం బయలు పఱచటానికి. రాముని గూఢచారులు రజకుని దుడుకు మాట విన్నారు,

గీ. "విన్నదేదైన నున్నది యున్నయట్లు
ప్రభునికెఱిగించుటయె మన బాధ్యత గద,
గింజయో తాలో యనునట్టి కించ లేక
కోత సాగించనుంకించు రైతులవలె."

ఇక్కడ ఒక చర్చ జరిగింది నాకు, ఒక సమీక్షకునికి. మొదటిది-ఔప్యము- "విధి"; రెండవది-ఉపమానము-"ఎంపిక". ఔనా, కాదా? నా సమర్థన: గింజయో తాలో "సరిగా" - లేక అసలు-తెలియని రైతులు ముందు "కోయక" తప్పదుగదా అని. "తాలు" అయితే అసలు వదలివేస్తాడు, అవి కొంతవఱకు మాత్రమే సమర్థనీయమైన ఎదురుమాట చెప్పవచ్చుగాని. అది సరిగా తెలియని రైతులు-చాల పరిస్థితులలో-ఎందఱో ఉంటారు. "తాలు" అయినా, ఏదో విధంగా క్షేత్రంనుండి విగగొట్టలసిందే-"కోత" అంత జాగ్రత్తగా కాకపోయినా.

ఇలాటి నిగూఢాంశాలు చక్కగా పరిశీలిస్తేనే ఉపమాలంకారం సర్వవిధాల శిష్టము, సఫలము అవుతుంది. ఈ "పరిశీలన" అన్నది యీ ఒక్క అలంకారానికే కాదు, అన్నిటికి అవసరమే. నేను, ఇక్కడ, ఉపమాలంకారం గుఱించి వ్రాస్తున్నాను కనుక ఇలా ప్రత్యేకించి చెప్పాను.

అలంకారాలు అంటే ఎవరికీ తలకాయ నొప్పి వద్దు అని నా ముగింపు ప్రార్థన. పద్యాలలోనే కాదు, గేయాలలోనే కాదు, మనవచన కవిత్వంలోనే కాదు, మన దినపత్రికల సంపాదకీయాలలో కూడ ఇవి పుష్కలంగా ఉన్నాయి. నేను ఇండియా వెళ్ళినప్పుడు ఈ దినపత్రికల భాషను ప్రత్యేకంగా పరిశీలించి, "ఆహా" కవిత్వంమీద వాటికి ఏవిధమైన భావం ఉన్నా, "అలంకారాల" మీద ఎంతో ఆప్యాయత ఉందే అని, సంతోషిస్తూ ఉంటాను...........

# శాంబశివానంద దివ్యకీర్తనలు

**అఠాణా రాగము-ఆది తాళము**

ప. పరి పరి ప్రార్థించనా పలుకవేమి శ్రీ కృష్ణా
అ.ప. పన్నగ శయనా పరమ పావనా
పాలిత సురనర భవతరణా
చ. నందనందనా భక్త చందనా
వందనమో శివానంద గురుం
కమల వదన కౌస్తుభ వక్షస్థల
కామిత ఫలదాయక శ్రీ కృష్ణా.

**శహన - ఆది**

ప. వందనమమ్మా వందనము
భవబంధ విమోచని పావని అంబ
అ.ప. బృందారక వందిత పదకమలే
పురందరాది సుర వందిత వదనే
చ. ఏమని పొగడుదు ఎంతనివేడుదు
ఎటుల నీ దయ కలుగును ఈశ్వరి నాపై
శ్యాముని సోదరి కామజనని
శివభామిని శంకరి శ్రీభ్రమరాంబికే.

- అంబ రావు రాణి
**Hyderabad, India.**

(శ్రీమతి అంబారావుగారు రచించిన కీర్తనలను మహామహోపాధ్యాయ శ్రీ నూకల చిన్న సత్యనారాయణగారు స్వరపరచి పాడి విడుదల చేసిన క్యాసెట్‌లోనివి పై పాటలు.)

**సంతాపం**

మన సంఘ యావజ్జీవసభ్యులైన శ్రీ రాణి వీరభద్రరావుగారు గత నెలలో అస్వస్థత మూలంగా హైదరాబాదులో పరమపదించారని తెలుపుటకు విచారిస్తున్నాం. అయన, ఆయన సతీమణి శ్రీమతి అంబారావుగారు మన సమితి మొదలుపెట్టినప్పటినుండి సభ్యులై ఇతోధికంగా సేవచేసి హైదరాబాదులో నివాసం ఏర్పరచుకున్నారు.. ఆయన వాక్చతురులు. నిరాడంబరులు. శ్రీమతి అంబారావుగారు వీణావాద్యకారులు. మన చిన్నారులకెందరకో అవిడ వీణ నేర్పి పెక్కు కార్యక్రమములలో పాల్గొన్నారు. తెలుగుజ్యోతిలో ఆవిడ రచనలను ప్రచురించాము.శ్రీ రావుగారి అత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తె.క.స., తెలుగుజ్యోతులు సంతాపము తెలుపుతున్నది.

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:

  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for
  **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits
  **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning

2. Asset Management

3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, Street No. 5, 2nd Floor
Himayatnagar, Hyderabad - 500 029, India
P: (040) 658-9002, F: 9112, email: ustt1@aol.com
Shashidhar Sirkonda, Managing Director

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative